
నల్లగొండ ప్రభాతవార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
గురువారం 22, జనవరి 2026 16 పేజీలు



## డిప్యూటీ కలెక్టర్ వెంకట్‌రెడ్డి బంధువుల ఇండ్లలో ఏసీబీ అధికారుల సోదాలు



2లో...

మిర్యాలగూడ, జనవరి 21 ప్రభాతవార్త
హనుమకొండ అడిషనల్ కలెక్టర్, ఇన్చార్జి డీఈవోగా పని చేస్తూ ఓ పాఠశాల అనుమతుల రెన్యూవల్ కోసం లక్ష లంచం తీసుకుంటూ పట్టుబడిన యరమాద వెంకట్ రెడ్డి బంధువుల ఇండ్లలో బుధవారం





# నత్తనడకన నీటి వనరుల.. గణన

## గడువులోగా గణన పూర్తికి కసరత్తు

### ఎన్యూమరేటర్లకు తప్పని అవస్థలు

### యాప్‌లో వివరాల నమోదు

ఈ క్రమంలో సూర్యాపేట జిల్లాలో చిన్న నీటి వనరుల గణన కొనసాగుతుంది. 2025 నవంబర్ 14న జిల్లాలో చిన్న నీటి వనరుల గణనను ప్రారంభించారు. ఈపాటికి గణన పూర్తి కావాల్సి ఉండగా నత్త నడకన సాగుతుంది. ఈ నెలాఖరు నాటికి గణన పూర్తి చేస్తామని అధికారులు అంటున్నప్పటికీ అమలులో కార్యరూపం దాల్చే పరిస్థితి కనిపించడం లేదు. ఇప్పటివరకు జిల్లాలో 15 నుంచి 20 శాతం వరకు గణన పూర్తి చేసినట్లు సమాచారం. గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో గణన పూర్తి చేయడంలో ఆలస్యమైంది. జిల్లాలో 486 గ్రామపంచాయతీలు 23 మండలాలు ఉన్నాయి. అన్ని గ్రామాల్లో గణన

2లో..

**ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) :** నీటి వనరుల ఆధారంగానే పంటలు పండిస్తారు. గ్రామీణ ప్రాంతాల్లో ఎక్కువ శాతం వ్యవసాయంపై ఆధారపడి జీవిస్తున్నారు. సన్న చిన్న కారు రైతులు ఎక్కువ శాతం చిన్న నీటి వనరులపై ఆధారపడి పంటలు సాగు చేస్తున్న సంగతి తెలిసిందే. కొందరు రైతులు సాగర్ ఎడమ కాలువ కింద, మరికొందరు చెరువులు, బోర్లు, బావుల కింద సాగు చేస్తున్నారు. ఎక్కువ శాతం చిన్న నీటి వనరులను ఆధారంగా చేసుకుని పంటల సాగు చేస్తున్నారు.

నిరాశ మిగిల్చిన క్యాబినెట్ సమావేశం

2024, 25 వానకాలం రైతు భరోసా ఏగనామమే

202425 యాసంగిలో మొక్కుబడిగా నిధులు జమ

అదును దాటుతున్నా... సీజన్ గడుస్తున్నా రైతు భరోసా నిధుల కోసం అన్నదాతల ఎదురుచూపులు



2లో..

# రైతు భరోసా లేనట్టేనా..?

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:** రాష్ట్ర రైతాంగానికి ఊరటనిస్తుందని భావించిన తాజా క్యాబినెట్ సమావేశం.. చివరకు నిరాశనే మిగిల్చింది. 2024-25 వానకాలానికి సంబంధించిన రైతు భరోసా నిధులను ఇక నామం పెట్టినట్లే పరిస్థితి కనిపిస్తుంది. స్పష్టత లేకపోవడం, అన్నదాతల్లో తీవ్ర ఆందోళనకు దారితీస్తోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలుకావడంలో జాప్యం జరుగుతుండటంతోరైతు భరోసా లేనట్టేనా..?" అనే ప్రశ్న గ్రామాల గడపలు దాటుతోంది.వానకాలం సాగు ముగిసి పంట చేన్లు చిరు పొట్ట దశకు చేరుతున్నాయి, రైతు భరోసా నిధులపై ప్రభుత్వం నుంచి ఇప్పటికీ స్పష్టమైన ప్రకటన లేదు.



# నేరాల అదుపునకు ప్రత్యేక దృష్టి సాధించాలి

పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలి

ప్రత్యేక కేసుల్లో ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు

జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవర్

జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం



2లో..

నల్గొండ, ప్రభాతవార్త ప్రతినిధి, జనవరి 21
జిల్లాలో నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి,

# నత్త నడకన నీటి వనరుల గణన

**(మొదటి పేజీ తరువాయి..)**

కొనసాగుతుంది. కానీ నత్త నడకన సాగుతుంది. నీటిపారుదల రంగంలో ప్రణాళిక విధాన రూపకల్పన సమగ్ర సమాచారం కోసం జలశక్తి కార్యక్రమంలో భాగంగా కేంద్రం ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి చిన్న నీటి వనరుల గణన చేపడుతుంది. చిన్న నీటి వనరులు ఎన్ని ఉన్నాయి అనేది ఈ గణన ద్వారా నిర్ధారిస్తారు. నీటి లభ్యతను కూడా అంచనా వేస్తారు. ఈ గణన ప్రకారమే కేంద్ర ప్రభుత్వం అవసరమైన నిధులు కూడా విడుదల చేస్తుంది. 201718 లో చివరిసారిగా చిన్న నీటి వనరుల గణన చేపట్టారు. ఇందులో భాగంగా చెరువులు, కుంటలు, గొట్టపు బావులు, ఓపెన్ బావులు లెక్కిస్తారు. అంతేకాకుండా 2 వేల హెక్టార్ల లోపు సాగునీరు అందించే మినీ ప్రాజెక్టులను కూడా పరిగణలోకి తీసుకుంటారు. గణన చేసేందుకు ఎన్యుమ రేటర్లను నియమించారు. వారికి ఘనంగా ఎలా చేయాలో శిక్షణ కూడా ఇచ్చారు. గ్రామ పాలన అధికారులు, ఉపాధి హామీ టెక్నికల్, ఫీల్డ్ అసిస్టెంట్లకు బాధ్యతలు అప్పగించారు. గణన చేయడంలో వారు అంతగా ఆసక్తి చూపలేదు. ఈలోపు గ్రామపంచాయతీ ఎన్నికలు రావడంతో అంత వివిధ పనుల్లో నిమగ్నమయ్యారు. దీంతో గణన వెనక పట్టు పట్టింది. ఉన్నత అధికారుల నుంచి ఒత్తిడి రావడంతో తిరిగి గణన ముమ్మరం చేసే పనిలో ఎన్యుమరేటర్లు ఉన్నారు. ఇంతకుముందు మాన్యువల్ గా చిన్న నీటి వనరులను గణన చేశారు. గ్రామాల వారీగా రిజిస్టర్లలో వివరాలను నమోదు చేసేవారు. ఈసారి సర్వేలో పలు మార్పులు చేశారు. గణన మొత్తం ప్రత్యేకంగా రూపొందించిన మొబైల్ యాప్ ద్వారా చేస్తున్నారు. గ్రామాల వారీగా చిన్న నీటి వనరులను గుర్తించి జియో ట్యాగింగ్ చేయడంతో పాటు ఫోటోలు తీసి యాప్ లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. అధికారుల ఆదేశాల మేరకు 34 అంశాలపై గణన చేస్తున్నారు. పలు సాంకేతిక సమస్యల కారణంగా యాప్ లో వివరాలు నమోదు కావడం ఇబ్బందిగా మారింది. దీంతో ఎన్యుమరేటర్లకు తలనొప్పిగా మారింది. రానున్న పది రోజుల్లో గణన పూర్తి చేసే దిశగా చర్యలు తీసుకుంటున్నారు. అధికారులు కూడా నిర్దేశించిన గడువులోగా పూర్తి చేస్తామని హామీ ఇస్తున్నారు. ఎంత మేరకు అమలు జరుగుతుందో వేచి చూడాల్సిందే. గణన పూర్తి కాగానే పూర్తిస్థాయి వివరాల నివేదికను ప్రభుత్వానికి పంపనున్నట్లు అధికారులు పేర్కొన్నారు. మున్సిపల్ ఎన్నికలు జరిగిన గ్రామాల్లో చిన్న నీటి వనరుల గణనకు ఇబ్బంది కలగదు. ఎన్నికలు పట్టణాల్లో ఉన్నందున గ్రామాల్లో సర్వే చేసుకోవచ్చు. ఈ నేపథ్యంలోనే అధికారులు నిర్దేశించిన గడువులోగా గణన పూర్తి చేస్తామని అంటున్నారు.



# డిప్యూటీ కలెక్టర్ వెంకట్‌రెడ్డి బంధువుల ఇండ్లలో ఏసీబీ అధికారుల సోదాలు

**(మొదటి పేజీ తరువాయి..)**

ఏసీబీ అధికారులు సోదాలు చేశారు. గతేడాది డిసెంబర్ 4న ఏసీబీ అధికారులకు పట్టు బడ్డ వెంకట్ రెడ్డి ఆదాయానికి మించి ఆస్తులున్నట్లు గుర్తించి సోదాలు ముమ్మరం చేశారు. అందులో భాగంగా బుధవారం ఏసీబీ సీఐ వెంకట్ బృందం పట్టణంలోని సాయి రెసిడెన్సీలో నివాసం ఉంటున్న మధుసూదన్ రెడ్డి ఇంటితో పాటు దొండవారిగూడెం గ్రామంలోని సమీపబంధువు ఇండ్లలో సోదాలు చేశారు. గుర్రంపోడు మండలంలోని మార్కపూర్ కి చెందిన వెంకట్ రెడ్డి గతంలో దామరచర్ల మండల తహసీల్దార్ గా పని చేస్తున్న క్రమంలో అవినీతి అక్రమాలపై సస్పెండ్ అయిన విషయం విధితమే.

# రైతు భరోసా లేనట్టేనా..?

**(మొదటి పేజీ తరువాయి..)**

**2024, 25 వానకాలం రైతు భరోసా ఎగనామమే:**

రైతు సంక్షేమానికి గత ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న రైతు భరోసా 2024 25 వానాకాలం సీజన్ సంబంధించిన నిధులను ఎగనామం పెట్టినట్లే కనిపిస్తుంది . నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన రైతు భరోసా నిధులను పెంచకుండా 2024 యాసంగి సీజన్ లో ఆలస్యంగా నిధులను జమ చేసిన అసంపూర్తిగానే రైతుల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేసింది. అదే 2025 వానాకాలం సీజన్ లోమాత్రం సకాలంలో రైతుల ఖాతాల్లో నిధులను ప్రభుత్వం జమ చేసింది. వాస్తవంగా పంటచేన్ల సేద్యానికి ముందే రైతుల ఖాతాలో రైతు భరోసా నిధులను జమ చేస్తామని ఎన్నికల్లో ఇచ్చిన హామీ నెరవేరకుండా దాటవేసే ధోరణి కనిపిస్తుంది. ఫలితంగా యాసంగి సీజన్ సంబంధించిన నిధులు జమకు నోచుకోకుండా పోవడంతో రైతు కుటుంబాలు ఊసురమంటు న్నాయి.

**ఆలస్యంగా యాసంగి 2024 సీజన్ నిధులు విడుదల...**

యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 2,33,418 మంది రైతులు ఉంటే అందుకుగాను రూ. 306.47 కోట్ల నిధులను రైతుల ఖాతాలో జమ చేయాల్సి ఉండగా యాసంగి 2024లో కేవలం 1,88,526 మంది రైతులకు సుమారుగా 174.11 కోట్ల నిధులను మాత్రమే రైతుల ఖాతాలో జమ చేశారు. 2024 25 వానాకాలం సీజన్ సంబంధించిన రైతు భరోసా నిధులు ఏ ఒక్క రైతు ఖాతాలో జమకు నోచుకున్న పాపాన పోలేదు. అదే వానకాలం 2025 సీజన్ కు సంబంధించి రైతు భరోసా నిధులు జిల్లాలో 2,33,418 మంది రైతుల ఖాతాలో సుమారుగా 306.47 కోట్ల నిధులను ప్రభుత్వం జమ చేసింది.ఇది ఇలా ఉండగా ప్రస్తుత యాసంగి సీజన్ కు సంబంధించిన రైతు భరోసా నిధులను జమ చేయడంలో తీవ్ర జాప్యం నెలకొంటుండడంతో అన్నదాతలు నిత్యం బ్యాంకుల చుట్టూ చెప్పులు అరిగేల తిరగాల్సిన దుస్థితి నెలకొన్నది. దింతో ఎరువులు, విత్తనాలు, కూలీ ఖర్చులు పెరిగిన నేపథ్యంలో ఈ సాయం సకాలంలో అందకుండా పోతుండడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. రైతు భరోసా నిధుల జమపై ప్రభుత్వం నుంచి స్పష్టత కరువైంది. ఇటీవల జరిగిక్యాబినెట్ సమావేశం అనంతరం ఇతర సంక్షేమ పథకాలపై ప్రకటనలు వచ్చినప్పటికీ, రైతు భరోసా విషయంలో మాత్రం మౌనం కొనసాగుతోంది. దీంతో యాసంగి రైతు భరోసా పూర్తిగా రద్దయ్యిందా? లేక దశలవారీగా ఇస్తారా? అనే సందేహాలు తలెత్తుతున్నాయి.

**రైతుల ఎదురుచూపులు...**

ఎన్నికల హామీలు మాటలకే పరిమితమా?" అని రైతులు ప్రశ్నిస్తున్నారు. యాసంగి రైతు భరోసా నిధులు వెంటనే విడుదల చేయాలని, స్పష్టమైన షెడ్యూల్ ప్రకటించాలని అన్నదాతలు డిమాండ్ చేస్తున్నారు. లేనిపక్షంలో రైతు సంఘాలు ఉద్యమాలకు సిద్ధమవుతున్నాయన్న సంకేతాలు కూడా కనిపిస్తున్నాయి.మొత్తంగా, రైతు భరోసా పథకం అమలులో జాప్యం రాష్ట్ర రైతాంగానికి తీవ్ర నిరాశను మిగిల్చుతోంది. ప్రభుత్వ నిర్ణయాల కోసం అన్నదాతలు ఇప్పటికీ ఆశతో ఎదురుచూస్తూనే ఉన్నారు.

# మిర పంటకు రికార్డు స్థాయిలో ధర

## ఖమ్మం మార్కెట్లో రూ 20,000 పైనే

## ధరల పెరుగుదలపై రైతాంగం హర్షం

**ఖమ్మం గాంధీ చౌక్ ప్రభాతవార్త**



జనవరి 21 బుధవారం నాడు ఖమ్మం వ్యవసాయ మార్కెట్లో సన్న రకం మిరప పంటకు రూ 20,000 పైన ధర పలికింది. బుధవారం ఒక్కరోజే మార్కెట్ కి 13000 బస్తాల వరకు సరకు రాగా మిర్చి ధరలు పరుగులు పెడుతున్నాయి. గత రెండు సంవత్సరములు నుండి మిరపకు సరైన ధర లేకపోవడం వలన మిరప రైతులు ఆర్థికంగా చాలా నష్టపోయారు. ఒకవైపు రేటు లేకపోవడం, మరొకవైపు ప్రకృతి వైపరీత్యాలు వల్ల బీడ, పీడల వల్ల దిగుబడులు తగ్గటం మిరప రైతాంగం నష్టాల ఊబిలో కూరుకుపోయినట్లు అయింది. మిరప పంటకు గత వారం రోజులుగా 16,300 నుంచి 20 వేల వరకు ప్రతి రోజు మిరప ధరలు పెరుగుదల కనిపిస్తూ వస్తుంది. మన సమీప వరంగల్ మార్కెట్ లో కూడా ఇదే తంతు కొనసాగుతుంది.

# నేరాల అదుపునకు ప్రత్యేక దృష్టి సాధించాలి

**(మొదటి పేజీ తరువాయి..)**

వాటిని సమర్థవంతంగా నియంత్రించేందుకు మరింత కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు. నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులు, సిబ్బందితో నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లాలో నేర నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, పెండింగ్‌లో ఉన్న కేసుల స్థితి, కేసుల విచారణలో అధికారుల చొరవ, నేరస్తులకు కోర్టుల ద్వారా శిక్షలు పడేలా చేపడుతున్న ముందస్తు చర్యలపై జిల్లా ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా పోలీస్ శాఖ పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలందిస్తూ ప్రజల విశ్వాసం పొందేలా పనిచేయాలని సూచించారు. పెరుగుతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వాటి నియంత్రణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. నిఘా వ్యవస్థలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో, కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటును మరింత ప్రోత్సహించాలని




అక్రమ గంజాయి, జూదం, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, అక్రమ ఇసుక రవాణా వంటి అసాంఘిక కార్య కలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. నేరం చేసినవారికి శిక్ష, నేరం చేయని వారికి రక్షణ అన్న లక్ష్యంతో పోలీస్ శాఖ పని చేయాలని, మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ నాణ్యమైన, సత్వర సేవలు అందించాలని అన్నారు. పోక్సో, గ్రేవ్, నాన్‌గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో విచారణను వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన రోడ్డు భద్రత ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలు, ప్రజలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు. జిల్లాలో దొంగతనాల నివారణకు పగలు, రాత్రి పెట్రోలింగ్‌ను అప్రమత్తంగా నిర్వహించాలని, రౌడీ షీటర్లు, అనుమానితులు, పాత నేరస్థులపై కఠిన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, లోన్ యాప్ మోసాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే ఆదేశించారు. అలాగే బాధితుల గౌరవం, హక్కులను కాపాడుతూ వృత్తిపరమైన సేవలు అందించడమే లక్ష్యంగా ఏదైనా నేరం జరిగిన వెంటనే బాధితులు ఫోన్ ద్వారా లేదా మౌఖికంగా సమాచారం అందిస్తే, మహిళలు, చిన్నారులు తదితర బాధితులు ఇకపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే వారి ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు చేసే విధానాన్ని పోలీస్ శాఖ అమల్లోకి తీసుకొచ్చిందని జిల్లా ఎస్పీ తెలిపారు. మహిళలు, పిల్లలపై జరిగే నేరాలు, శారీరక దాడులు, ఆస్తి వివాదాలు, పోక్సో చట్టం, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహాల నిషేధ చట్టం, దొంగతనం, ర్యాగింగ్ నిరోధక చట్టం కింద నమోదయ్యే కేసుల్లో ఈ విధానం అమలులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్. బి డీఎస్పీ మల్లారెడ్డి, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, దేవరకొండ డీఎస్పీ శ్రీనివాసరావు, డీసీఆర్బీ డీఎస్పీ రవి, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాలకు పునరంకితం : డి. రాజా

## బెలూన్లు ఎగురవేసిన సిపిఐ నేతలు

**ఖమ్మం టౌన్, ప్రభాతవార్త**

ప్రజా ఉద్యమాలకు పునరంకితమవుతున్నామని భవిష్యత్తులో విస్తృత ప్రాతిపదికన ప్రజా ఉద్యమాలను నిర్వహించనున్నామని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి. రాజా తెలిపారు. సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ఖమ్మంలో జరిగిన జాతీయ స్థాయి సమావేశాలు ముగిసిన సందర్భంగా బుధవారం సాయంత్రం సిపిఐ నాయకులు బెలూన్లు ఎగురవేశారు. సమావేశ స్థలం వద్ద ఎర్రటి బెలూన్లకు సిపిఐ జెండాలు కట్టి గాలిలోకి ఎగురవేశారు. పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా రాజా మాట్లాడుతూ ప్రజాస్వామ్య పరిరక్షణ లక్ష్యంగా కార్యాచరణ చేపడతామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ నాయకులు పల్లా వెంకటరెడ్డి, కె. రామకృష్ణ, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, ఎమ్మెల్సీ సాబీర్పాషా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్యదర్శి ముప్పాల నాగేశ్వరరావు, సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్, పలువురు రాష్ట్ర సమితి సభ్యులు, జిల్లా కార్యవర్గ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రామీణాభివృద్ధి కార్యక్రమాల ద్వారా మహిళలు మరింత ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు డిపిఎంలు, ఏపీఎంలు ముఖ్యపాత్ర పోషించాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి జనవరి 21** మంగళవారం కలెక్టర్ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా చేపట్టే కార్యక్రమాలపై ఆయన సమీక్ష నిర్వహించారు.స్వయం సహాయక సంఘాల మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు సాధ్యమైనంత మందిని సంఘాలలో సభ్యులుగా చేర్పించాలని, కొత్త సంఘాలు ఏర్పాటు చేయాలని , గ్రామైక్య సంఘాల సమావేశాలు క్రమం తప్పకుండా నిర్వహించాలని, బుక్కుల నిర్వహణ, రుణాలు పొందడం, తిరిగి చెల్లించడం, రికార్డుల నిర్వహణపై శిక్షణ ఇవ్వాలని, జిల్లాలో స్వయం సహాయక మహిళా సంఘాల సభ్యులందరు ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఉల్లాస్ అక్షరమాల కార్యక్రమంలో చదువుకునేలా చర్యలు తీసుకోవాలని ,ఇప్పటివరకు ఈ కార్యక్రమాలకు హాజరు కాని వారిని గుర్తించి హాజరయ్యేలా చర్యలు చేపట్టాలని ,మొదటి బ్యాచ్ లో గుర్తించిన వారందరూ నూటికి నూరు శాతం చదువుకొని ఈ కార్యక్రమం విజయవంతం అయ్యేలా చూడాలని ఆదేశించారు .ఉల్లాస్ అమ్మ అక్షరమాల పై ప్రతి గ్రామ సంఘంలో తప్పనిసరిగా చర్చించాలి జిల్లాలో ఇక్రిశాట్ సహకారంతో మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ల ఏర్పాటుకు సంబంధించి చిరుధాన్యాలు, వేరుశనగ,ఇతర పంటలు పండించే ప్రాంతాలను గుర్తించి ప్రాసెసింగ్ యూనిట్ ల ఏర్పాటుకు అయ్యే ఖర్చు, ఇతర వివరాలతో ప్రతిపాదనలు సమర్పించాలని కలెక్టర్ ఆదేశించారు. దివ్యాంగుల ధ్రువ పత్రాల జారీలో భాగంగా ఇంకా 914 మందికి ఇవ్వాల్సి ఉందని, ఎప్పటికప్పుడు ధ్రువపత్రాలు జారీ చేస్తూనే, సదరం శిబిరాల నిర్వహణలో కొత్తగా వచ్చిన వాటిని కూడా అదే సమయంలో ప్రాసెస్ చేయాలని చెప్పారు. జిల్లాలో గ్రామైక్య సంఘాల భవనాలు, మండల మహిళా సమాఖ్యల భవనాలు, వ్యవసాయ మార్కెట్ గోదాముల నిర్మాణం ,ఫుడ్ ప్రాసెసింగ్ యూనిట్ల భవనాల నిర్మాణానికి ఇంజనీరింగ్ అధికారులతో సంప్రదించి ప్రతిపాదనలు పంపించాలని చెప్పారు.ఉపాధి హామీ పథకం కింద చేపట్టే పాఠశాల టాయిలెట్లు, ప్రహరీల నిర్మాణం, గ్రామ పంచాయతీలు, అంగన్వాడీ బిల్డింగ్ ల నిర్మాణాల ప్రస్తుత పరిస్థితిపై నివేదిక సమర్పించాలని పంచాయతీ రాజ్ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు ఎప్పటికప్పుడు ఏపీఎంలతో అన్ని అంశాలపై నిరంతరం సమీక్షించాలని ,మహిళలను ఆర్థికంగా ముందుకు తీసుకు వెళ్లే అంశాలలో ఏపీఎంలు నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రభుత్వం అమలు చేసే ప్రతి కార్యక్రమం మహిళలకు చేరే విధంగా పనిచేయాలన్నారు. ఈ సమావేశంలో పాఠశాల విద్యార్థుల యూనిఫామ్స్, బ్యాంకుల ద్వారా మహిళలు తీసుకున్న రుణాల తో ఇప్పటివరకు పొందిన లబ్ది పై లబ్ధిదారుల అభిప్రాయాలను అన్నింటిని వీడియో చిత్రీకరణ చేయించాలని, సూక్ష్మ, మధ్యతరహా యూనిట్ల ఏర్పాటు ద్వారా మహిళలు మరింత లబ్ధి పొందేలా ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ ,నల్గొండ ఆర్డిఒ వై. అశోక్ రెడ్డి, డిఆర్డిఒ శేఖర్ రెడ్డి, నల్గొండ ప్రభుత్వ ప్రధాన ఆస్పత్రి సూపరింటీండెంట్ నేత నరసింహారావు, జిల్లా ప్రాజెక్టు మేనేజర్లు ,ఏపీఎంలు ఈ హాజరయ్యారు.

# ఎస్ మార్ట్ ఆధ్వర్యంలో లక్కీడ్రా విజేతకు బహుమతులు

### పెద్ద అడిశర్లపల్లి, 21 జనవరి ప్రభాత వార్త:



పీఏ పల్లి మండల కేంద్రంలోని ఎస్మార్ట్ కిరాణం షాప్ లో 3000 రూపాయల విలువ గల కిరాణం సామాన్లు తీసుకున్న వారికి ఈరోజు పీఏ పల్లి సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ కట్టే బోయిన వెంకటయ్య, చేతుల మీదుగా లక్కీ డ్రా లో గెలుపొందిన సరికొండ శివరామరాజు శ్రీలత కుటుంబాలకు గ్రైండర్ మిక్సీని షాప్ యాజమాన్యాని గొర్ల రాంబాబుపావనిలు వారి చేతుల మీదుగా గెలుపొందిన వారికి బహుకరించారు. ఈ కార్యక్రమంలో లోకసాని రాంరెడ్డి, కృష్ణ, నగేష్, కుంచకూరి శేఖర్, కోటి, అనిల్ తదితరులు పాల్గొన్నారు

# ఎగ్జామ్ ఫీజు గడువును పొడగించాలని వినతి పత్రం

**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 21** మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయంలో పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షల ఎగ్జామ్ ఫీజు గడువును పొడగించాలంటూ ఎం జి యు బి ఆర్ ఎస్ వి అధ్యక్షుడు వాడపల్లి నవీన్ యూనివర్సిటీ కంట్రోలర్ ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఉపేందర్ కు 200 మంది విద్యార్థుల సంతకాలతో కూడిన వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ,అకాడమిక్ అల్మనాక్ ప్రకారం ఫిబ్రవరి 02 వరకు చివరి వర్కింగ్ డే ఉన్నప్పటికీ ముందుగానే పరీక్ష ఫీజులు వసూలు చేయడం వల్ల చాలా మంది విద్యార్థులకు హాజరు శాతం తక్కువగా ఉండటం, అలాగే కండోనేషన్ ఫీజు విద్యార్థులపై ఆర్థిక భారంగా మారిందని తెలిపారు. అందుకే విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఫిబ్రవరి 02 వరకు పరీక్ష ఫీజు గడువును పొడిగించాలని కోరారు. కార్యక్రమంలో యూనివర్సిటీ విద్యార్థి నాయకులు కొమ్ము గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# వార్త క్యాలెండర్‌ను ఆవిష్కరించిన సర్పంచి రవి

### డిండి, జనవరి 21, ప్రభాతవార్త,



ప్రజా సమస్యలను వెలికితీస్తూ, నిత్యం ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తున్న వార్త దినపత్రిక యాజమాన్యం కృషి అభినంద నీయమని డిండి సర్పంచి నల్లగంతుల రవి పేర్కొన్నారు. బుధవారం డిండి మండల కేంద్రంలో వార్త దినపత్రిక ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను ఆయన స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ కౌసర్ రషీద్, వార్డ్ మెంబర్లు, వార్త దినపత్రిక రిపోర్టర్ కటికర్ల లింగమయ్య పాల్గొన్నారు.

# దాతల సహకారం ఎంతో అభినందనీయం

### మండల విద్యాధికారి అంబటి అంజయ్య



**కట్టంగూర్, జనవరి 21, ప్రభాతవార్త,** ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి దాతలు అందిస్తున్న సహకారం అంభినంద నీయమని మండల విద్యాధికారి అంబటి అంజయ్య అన్నారు. కట్టంగూర్ ఉన్నత పాఠశాలకు ప్రథం ఎడ్యు కేషన్ సంస్థ ప్రతినిధులు బుధవారం డిజిటల్ కంప్యూటర్ ను బహు కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థుల్లో సృజనాత్మ కతను వెలికితీసి వారిని ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దడంతో డిజిటల్ విద్య ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు. కంప్యూటర్ ద్వారా విద్యార్థులు పర్యావరణ శాస్త్రం, పరిసరాల విజ్ఞానం, పెయింటింగ్ వంటి అంశాలను నేర్చు కోవచ్చున్నారు. ఇప్పటికే పాఠశాలలో ఉన్న కంప్యూటర్ల ద్వారా విద్యార్థులకు డిజిటల్ విద్యను బోధస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో క్రియేటివ్ క్లబ్ కో ఆర్డినేటర్ తాటి మల్లయ్య, జిల్లా కోఆర్డినేటర్ వంటిపాక సంధ్య, ఉపాధ్యాయులు కొంక ఆంథోని, మహమ్మద్ గఫూర్, చిన్న శ్రీనివాస్, రాణి, నీరజ, కనకదుర్గ, శ్రీదేవి, షాహేదా, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.




# గంజాయి పట్టివేత....

### ఐదుగురు అరెస్ట్.....

### 20 వేల విలువ గల గంజాయి,

### 5 సెల్ ఫోన్ లు,2 మోటార్ సైకిళ్ళు స్వాధీనం

**నేరేడుచర్ల జనవరి 21 ప్రభాతవార్త** నేరేడుచర్ల పట్టణానికి చెందిన ఐదుగురు వ్యక్తుల వద్ద నిషేధిత గంజాయి స్వాధీనం చేసుకున్నట్లు నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ బుదవారం సాయంత్రం తెలిపారు. ఎస్ ఐ వివరాల ప్రకారం హుజూర్ నగర్ రోడ్డులో గల పాత అట్టాల ఫ్యాక్టరీ సమీపంలో నేరేడుచర్ల పట్టణానికి చెందిన ఇంజమూరి యశ్వంత్ (23) ఇంజమూరి సాయి వర్మ (25),మచ్చ పవన్ (28)కొల్లోజు రోహిత్ (26) ఒగ్గు నాగరాజు(24) లు ఈనెల 18 న 2 కేజీ ల సుమారు 20000 విలువగల గంజాయిని బీహార్ రాష్ట్రానికి చెందిన హుస్సైన్ వద్ద కొనుగోలు చేసి బుధవారం పంచుకుంటుండగా దాడి చేసి పట్టుకున్నట్లు తెలిపారు. వీరంతా చాలా కాలంగా గంజాయి తాగే అలవాటు ఉన్నది, వారు అప్పుడప్పుడు కలసి గంజాయి తాగుతుంటారని వివరించారు. వీరి వద్ద 5 సెల్ ఫోన్లు,2 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకొని 5గురు వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

# 15వ వార్డ్ కాంగ్రెస్ తాజా మాజీ కౌన్సిలర్ బిఆర్ఎస్ పార్టీలో చేరిక

### నల్గొండ టౌన్ జనవరి 21, ప్రభాతవార్త:



నల్గొండ పట్టణంలోని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి సమక్షంలో 15వ వార్డ్ కాంగ్రెస్ పార్టీ తాజా మాజీ కౌన్సిలర్ ఏర్పుల తర్షణ రవి కుమార్ బిఆర్ఎస్ లో చేరారు.మాజీ కౌన్సిలర్ ఏర్పుల తర్షణ రవి కుమార్ ఆధ్వర్యంలో దాదాపు 150 మంది కాంగ్రెస్ కార్యకర్తలు మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి, మాజీ మున్సిపల్ ఛైర్మెన్ మందడి సైదిరెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరగా వారికి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.బిఆర్ఎస్ పార్టీలో చేరిన వారిలో రమేష్, నాగరాజు, శ్రీను, కోటయ్య, క్రాంతి, వెంకన్న, అశోక్, ఆంజనేయులు తదితర ముఖ్య కార్యకర్తలు ఉన్నారు.

# ఈనెల 23న మట్టపల్లికి గవర్నర్ రాక

### మఠంపల్లి. జనవరి 21 ప్రభాతవార్త.

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రానున్నారు మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించనున్న సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందాలాల్ పవర్ మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి దేవాలయానికి చేరుకొని గవర్నర్ రాక సందర్భంగా ఏర్పాట్లను పరిశీలించారు అన్ని శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. గవర్నర్ పూజ కార్యక్రమాలకు సంబంధించి తగిన ఏర్పాటు చేయాలని దేవాదాయ శాఖ అధికారులను ధర్మకర్తలకు సూచించారు. గవర్నర్ బస చేయనున్న ఎన్సీఎల్ గెస్ట్ హౌస్ దేవాలయ పరిసర ప్రాంతాలను ఆయన పరిశీలించారు. ఆయన వెంట అదనపు కలెక్టర్ సీతారామరావు ఆర్డీవోలు వేణుమాధవ్ శ్రీనివాసులు సూర్యనారాయణ డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లి రావ్ విజయ్ కుమార్ ఈవో జ్యోతి జిల్లా అధికారులు ఉన్నారు.



## డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను లబ్ధిదారులకు అందజేయాలి.
## మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్.

కోదాడ, జనవరి 21, ప్రభాతవార్త :



గత రెండు దశాబ్దాలుగా ఎక్కడి నుంచి వచ్చారో తెలియదు కానీ అప్పటినుంచి ఇప్పటివరకు కోదాడ పట్టణంలో ఖాళీ జాగాలో పాత గుడ్డలను డేరాలుగా మార్చుకొని బతుకు లీడిస్తున్నారు. చిరునామాలేని కోతుల వాళ్ళు చిత్తు కాగితాలు ఏరుకోవటం, కోతులను ఆడించటం, పిల్లలతో సర్కస్ చేయించటం, చిన్న చితక పనులు చేసుకోవడం తదితర పనులు చేసుకుంటూ ఇక్కడే స్థిర నివాసం ఏర్పరచుకొని జీవన సాగిస్తున్నారు. దుర్భర జీవితాలను అనుభవిస్తూ జీవచ్ఛవాలలా కాలం గడుపుతున్నారు. ఈ క్రమం లో ఆ ప్రాంతానికి చెందిన సామాజిక కార్యకర్త ప్రమీల వారి బాధలు గమనించి పలుమార్లుఎమ్మార్వో, ఆర్డీవో కార్యాలయాలకు తిప్పి రేషన్ కార్డులు మంజూరు చేయించడం విశేషం. ఇక 2023లో నాటి ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ బాలాజీ నగర్ లో 560 డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంజూరు చేయించిన విషయం తెలిసిందే, కలెక్టర్ పర్యవేక్షణలో ఆర్డీవో సమక్షంలో సీసీ కెమెరాలు మధ్య నిష్పక్షపాతంగా లబ్ధిదారులను ఎంపిక చేసిన క్రమంలో 12మంది కోతుల వారికి కూడా ఇండ్లు మంజూరు అయ్యాయి. ఇక మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులను గృహప్రవేశాలు చేయించే పరిస్థితిలో అసెంబ్లీ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చింది. అయినప్పటికీ మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు ఇళ్లను అప్పగించాల్సిన అధికారులు తమ బాధ్యతను మరవటంతో ఇప్పటికీ గృహప్రవేశాలు జరగని పరిస్థితి. దీంతోపాటు అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో సదరు డబల్ బెడ్ రూమ్ ఇళ్ళు శిథిలావస్థకు చేరే పరిస్థితి ఏర్పడిందనే విమర్శలు వెలువెత్తుతున్నాయి. మౌలిక వసతులు కల్పించి లబ్ధిదారులకు ఇల్లు అప్పగించాలని బి ఆర్ ఎస్ ఆధ్వర్యంలో పలుమార్లు ఆందోళన చేపట్టింది. వసతులు పూర్తిచేసి లబ్ధిదారులకు ఇండ్లు అప్పగించకపోతే ప్రత్యక్ష ఆందోళనకు దిగుతామని మాజీ ఎమ్మెల్యే ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ టిఆర్ఎస్ నాయకులతో కలిసి బాధితులను పరామర్శించారు. లబ్ధిదారులుమాజీ ఎమ్మెల్యే ఎదుట తమ తమ గోడును వెళ్లబోసుకున్నారు. తమరు తప్ప ఇప్పటివరకు ఎవరు మమ్మల్ని పట్టించుకున్న వారెవరూ లేరని ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ప్రభుత్వంతో అధికారులతో కొట్లాడైనా సరే ఇండ్లు అప్పగిస్తామని మాజీ ఎమ్మెల్యే బొల్లం భరోసా ఇచ్చారు. సమస్య పరిష్కారం అయ్యేదాకా వదిలిపెట్టేది లేదన్నారు. త్వరలో టిఆర్ఎస్ ప్రభుత్వం వస్తుందని మంచి రోజులు వస్తాయని గుండె ధైర్యం చెప్పారు.

## లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలి



నడిగూడెం, జనవరి 21, ప్రభాతవార్త:

మొక్కల పెంపకంపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవాలని కరివిరాల గ్రామ సర్పంచ్ మారోజు పర్వతమ్మ నిర్వాహకులను కోరారు.మంగళవారం నడిగూడెం మండల కరివిరాల నర్సరీలో మొక్కల పెంపకంకు సంబంధించిన పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ మొక్కలు పెంపకంలో జాగ్రత్తలు పాటించి, అనుకున్న లక్ష్యం మేరకు మొక్కలు పెంచాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, బిఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గార్లపాటి సురేందర్ రెడ్డి, షేక్ జానీ పాషా, గద్దల పుల్లయ్య, కమల్ రెడ్డి, రాంరెడ్డి పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలి

నడిగూడెం, జనవరి 21, ప్రభాతవార్త :



రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి అన్నారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం జరిగిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రతి ఒక్కరూ డిఫెన్స్ డ్రైవింగ్ చేయాలని కోరారు. ప్రమాదాల వల్ల జరిగే నష్టాన్ని తెలియజేశారు. ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలన్నారు. గ్రామాల్లో సైతం రోడ్డు ప్రమాదాలు, ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట, కోదాడ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు, స్థానిక ఎంపీడీవో మల్సూర్ నాయక్, తాసిల్దార్ రామకృష్ణారెడ్డి, పంచాయతీ కార్యదర్శులు, రవాణా, విద్య శాఖ అధికారులు పాల్గొన్నారు.

## దరఖాస్తులకు గడువు పొడిగింపు

నడిగూడెం, జనవరి 21, ప్రభాతవార్త:

రాష్ట్రంలోని సంక్షేమ గురుకులాల్లో 202627 విద్యా సంవత్సరానికి గాను ఐదవ తరగతిలో ప్రవేశానికి విద్యార్థులు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవడానికి గడువును ఈనెల 25 వరకు పొడిగించినట్లు సాంఘిక సంక్షేమ గురుకుల విద్యాలయాల సంస్థ సూర్యాపేట జిల్లా డి సి ఓ సిహెచ్ .పద్మ తెలిపారు. ఈనెల 21 వరకు దరఖాస్తులు చేసుకోవాలని ముందుగా నిర్ణయించినట్లు తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు దరఖాస్తు చేసుకునే గడువును ఈనెల 25 వరకు పొడిగించినట్లు తెలిపారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గత నెల 11న దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైనట్లు తెలిపారు. బీసీ, ఎస్సీ, ఎస్టి, సాధారణ గురుకులాల్లో ఐదవ తరగతిలో ప్రవేశానికి ఆరవ తరగతి నుంచి తొమ్మిదవ తరగతి వరకు మిగిలిపోయిన సీట్లకు ప్రవేశానికి గాను దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఫిబ్రవరి 22న ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1:00 వరకు ప్రవేశ పరీక్ష జరుగుతుందని తెలిపారు.

## డి ఎ బకాయిలు చెల్లించాలి



మునగాల, జనవరి 21, ప్రభాతవార్త :

ప్రతి నెల ప్రభుత్వము అందజేసే ఏడూ వందల కోట్ల బకాయిలలో సిపిఎస్ ఉద్యోగుల డిఏ బకాయిలు చెల్లించాలని టి పి టి యు మండల అధ్యక్షుడు వక్కంతుల భరత్ బాబు, మండల ప్రధాన కార్యదర్శి ఏ. హరికృష్ణ అన్నారు. మునగాల మండల కేంద్రంలో బుధవారము టి పి టి యు డైరీ, క్యాలెండర్లను మండల విద్యాశాఖ అధికారి పి. వెంకటేశ్వర్లు, నేలమరి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం. రవికుమార్ లు ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడారు. ఉద్యోగ ఉపాధ్యాయుల హెల్త్ కార్డుల విధివిధానాలను వెంటనే ప్రకటించి అమలు చేయాలని కోరారు. ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారంలో టి పి టి యు ముందు వరుసలో ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## సీఎం కప్ క్రీడలు ప్రారంభం

మునగాల, జనవరి 21, ప్రభాతవార్త :



మునగాల మండలం బరాకత్ గూడెం లో బుధవారం సీఎం కప్ లో భాగంగా వాలీబాల్ పోటీలను మండల అభివృద్ధి అధికారి రమేష్ దీన దయాల్, మండల విద్యాశాఖ అధికారి పి. వెంకటేశ్వర్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడలు క్రీడాకారుల్లో ఐకమత్యాన్ని, శారీరక దారుఢ్యాన్ని పెంపొందిస్తాయన్నారు. అదేవిధంగా ఆకు పాముల జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాలలో కబడ్డీ క్రీడలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జి వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాధ్యాయులు ఆజం బాబా, నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.




## నేడు మండలంలో మందకృష్ణ మాదిగ పర్యటన

చిలుకూరు, జనవరి 21, ,ప్రభాతవార్త :

నేడు చిలుకూరు మండలంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ పర్యటించనున్నట్లు ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మల్లె పంగు సూరిబాబు బుధవారం ఒక ప్రకటనలో విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలుకూరు మండలంలోని బేతవోలు, ఆచార్యుల గూడెం, చిన్నారి గూడెం, జెర్రిపోతుల గూడెం, సీతారామపురం, నారాయణపురం, మరియు 11 గ్రామాలలో మందకృష్ణ మాదిగ విస్తృత పర్యటన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. కర్ల రాజేష్ మరణానికి కారకులైన ఎస్సై సురేష్ రెడ్డి, డిఎస్పి శ్రీధర్ రెడ్డి ఎస్పీ నరసింహులను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తూ ఆయన పర్యటన చేస్తున్నట్లు తెలిపారు. ర్యాలీ సభకు మండలంతో పాటు వివిధ గ్రామాలలో ఉన్న మాదిగ సోదరులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జాతీయ నాయకులు వంగూరి ఆనందరావు ఎంఎస్పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ మాదిగ, నాయకులు సిద్దిల శ్రీను, నేరుగా రామారావు, రమేష్, జ్యోతి, ఉప్పలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషి

నడిగూడెం, జనవరి 21, ప్రభాతవార్త:



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు సద్వినియోగం చేసుకొని గ్రామాన్ని అభివృద్ధి చేయడమే ధ్యేయమని రామాపురం సర్పంచ్ బూతుకూరి వెంకట్ రెడ్డి అన్నారు. రామాపురంలో బుధవారం జరిగిన మొదటి గ్రామ సమావేశంలో పాల్గొని ఆయన మాట్లాడారు. పెండింగ్ లో ఉన్న పనులు పూర్తిచేసి ,స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ,మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి సహకారంతో ,అధిక నిధులు తెప్పించి గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దటమే తన లక్ష్యమని ఆయన అన్నారు. ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి అశోక్ వర్మ, ఏపీవో రవి, ఈసీ సురేష్, టి ఏ సతీష్, ఉప సర్పంచ్ మందులు నాగార్జున, గ్రామపంచాయతీ వార్డ్ మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## సోషల్ స్టడీస్ ఫోరం



నడిగూడెం, జనవరి 21, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర సోషల్ స్టడీస్ ఫోరం ఆధ్వర్యంలో మండల స్థాయి టాలెంట్ ఎగ్జామ్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం నిర్వహించారు. మండల విద్యాధికారి బాజా ఉపేందర్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎం శ్రీనివాస్ సోషల్ స్టడీస్ ఫోరం మండల కన్వీనర్ అహల్య సోషల్ స్టడీ ఉపాధ్యాయులు ప్రమీల నాగరాజు సైదులు బిక్షపతి మల్లయ్య పాల్గొన్నారు. ఇంగ్లీష్ మిడిల్ లో మొదటి బహుమతిని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు నడిగూడెం చెందిన ఎం సంజన ద్వితీయ బహుమతి రెండో బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల సిరిపురం చెందిన మైథిలి తృతీయ బహుమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలికలు నడిగూడెంకు చెందిన భవ్య శ్రీ తెలుగు మీడియంలో జడ్.పి.హెచ్.ఎస్ వల్లపురము కు చెందిన సైదాబీ ద్వితీయ బహుమతి జెడ్పిహెచ్ఎస్ రత్నవరం చెందిన జి రేష్మా సాధించారు. విజేతలను వారు అభినందించారు. మరిన్ని విజయాలను సాధించాలని ఆకాంక్షించారు. సోషల్ స్టడీస్ ఫోరం లను ఉపయోగించుకొని నాలెడ్జిని పెంపొందించుకోవాలని, ప్రతిభను చాటుకోవాలని వారు అన్నారు.

# బుద్ధవనం అద్భుత నిర్మాణం

**.నాణేల శాస్త్రవేత్త రాజారెడ్డి**

**నాగార్జునసాగర్, ప్రభాతవార్త జనవరి, 21**

:అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ లోని బుద్ధవనాన్ని బుధవారం ప్రముఖ నాణాల శాస్త్రవేత్త, న్యూరో సర్జన్ డాక్టర్ దేమే రాజారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా బుద్ధ వనంలోని బుద్ధ పాదాల వద్ద పుష్పాంజలి సమర్పించిన అనంతరం బుద్ధ చరిత వనం, జాతకవనం, ధ్యాన వనం, స్తూప వనం సందర్శించిన అనంతరం మహా స్తూపం లోని సమావేశ మందిరంలో బుద్ధవనం ప్రాజెక్టుకు సంబంధించిన వివరాలను విశేషాలను తెలియజేసే లఘు చిత్రాన్ని వీక్షి ంచారు. వీరికి బుద్ధవనం విశేషాలను బుద్ధవనం ఆర్ట్ అండ్ ప్రమోషన్స్ మేనేజర్ శ్యాంసుందర్రావు వివరించారు. అనంతరం మహా స్తూపం అంతర్భాగంలోని ధ్యాన



మందిరంలో బుద్ధ జ్యోతులను వెలిగించిన అనంతరం బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు బుద్ధవనం కండువాలతో, బ్రోచర్లతో సత్కరించారు. ఈ సందర్భంగా ప్రముఖ నాణాల శాస్త్రవేత్త రాజారెడ్డి మాట్లాడుతూ బుద్ధవనం అద్భుత నిర్మాణం అని, 2000 సంవత్సరాల క్రితం నాటి బౌద్ధ సంప్రదాయాన్ని, శిల్పకళ ను కండ్లకు కట్టినట్లుగా బుద్ధ వనములో చూపించారని ఈ విషయంలో ఈ ప్రాజెక్ట్ నిర్మాణంలో పాల్గొన్న ప్రతి ఒక్కరిని, రాష్ట్ర ప్రభుత్వాన్ని అభినందించారు.




# విద్యార్థుల్లో జాతీయ భావాన్ని పెంపొందించాలి



**త్రిపురారం, జనవరి 21. ప్రభాతవార్త:.**

విద్యార్థి దశలోనే ఉపాధ్యాయులు విద్యార్థులకు దేశభక్తి, జాతీయ భావాన్ని పెంపొందించేలా స్ఫూర్తిదాయకమైన, సందేశాత్మకమైన ప్రక్రియల ద్వారా వారిని తీర్చిదిద్దాలని ఎంపీడీవో కున్ రెడ్డి విజయ కుమారి, తహాశీల్దార్ గాజుల ప్రమీలలు అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రాథమిక పాఠశాలలో రూ 60,000/ల అదే పాఠశాలకు చెందిన ఉపాధ్యాయులుతన సొంత ఖర్చులతో పాఠశాల గోడలపై జాతీయ నాయకుల చిత్రా లతో పాటు పలు సందేశాత్మకమైన వేసిన చిత్రాలను ఎంఈఓ రమావత్ రవి నాయక్ తో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంచే లక్ష్యంతో ఎక్కువమంది మంది విద్యార్థుల నమోదుకు కృషి చేసిన ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. పాఠశాలలో విద్యార్థులకు ఉపయోగపడేలా వారిని ప్రభుత్వ పాఠశాలల వైపు ఆకర్షించేలా ఉపాధ్యాయులు ఇలాంటి కార్యక్రమాలు చేయడం ప్రశంసనీయమన్నారు. అదే స్ఫూర్తితో దాతలు ముందుకు వచ్చి ప్రభుత్వ పాఠశాలల పటిష్టతతో పాటు విద్యార్థులకు ఉపయోగపడేలా పలు కార్యక్రమాలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులు దేశభక్తి సంబందించిన పలు సాంస్కృతి క కార్యక్రమాలను నిర్వహించారు. అనంతరం స్థల దాత పోతనబోయిన శ్రీను పాఠశాలకు అవసరమైన కొంత స్థలాన్ని ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేయడంతో ఆయనను అభినందించారు. అదేవిధంగా ఎంపీడీవో కున్ రెడ్డి విజయకుమారి విద్యార్థులకు క్రీడా దుస్తులు అందించేందుకు సుముఖత వ్యక్తం చేశారు. మధ్యాహ్నం భోజన పథకాన్ని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బైరం లక్ష్మి కృష్ణ, మాజీ ఎంపీపీ అనుముల పాండమ్మ గౌరవ సలహాదారు శ్రీనివాస్ రెడ్డి, నాయకులు అనుముల శ్రీనివాసరెడ్డి, బైరం కృష్ణ, ప్రధానోపాధ్యాయులు హనుమ నాయక్, ఉపాధ్యాయులు రాం నర్సయ్య, శివశంకర్, వెంకట్రాం తదితరులున్నారు.

# ఘనంగా ఉపాధ్యాయ ఎమ్మెల్సీ శ్రీ పాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు




**హాలియా, ప్రభాతవార్త, జనవరి 21 :**

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పింగిలి శ్రీపాల్ రెడ్డి పుట్టినరోజు వేడుకలను హాలియాలోని పి ఆర్ టి యు టి ఎస్ కార్యాలయంలో అనుముల, తిరుమలగిరి (సాగర్), పెద్దవూర, నిడమనూరు మండలాల పి ఆర్ టి యు టి ఎస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేకును కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర పి ఆర్ టి యు టి ఎస్ అసోసియేట్ అధ్యక్షులు మందా సైదులు రావు గౌతమ్, వివిధ మండలాల అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, రాష్ట్ర, జిల్లా బాధ్యులు చెన్ను వెంకటరెడ్డి, మొక్క పరుశ్ రామ్ గౌడ్, ఇరుమాది పాపిరెడ్డి, మంచికంటి మధు, కున్ రెడ్డి సైదిరెడ్డి, నెమలి వెంకటరెడ్డి, మేదరి దేవేందర్, వడ్యా నోవా, కన్మంతరెడ్డి జైపాల్ రెడ్డి, డాక్టర్ భాను నాయక్, రాములు నాయక్, రమావత్ భీమా తదితరులు పాల్గొన్నారు.

# కాకునూరి కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ, ఎమ్మెల్యే

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 21:**

అనుముల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాకునూరి పెద్ద నారాయణ గౌడ్ తల్లి బాలమ్మ ఇటీవల మృతిచెందగా బుధవారం హాలియా లక్ష్మీ నరసింహ గార్డెన్స్ లో నిర్వహించిన పెద్దకర్మ కార్యక్రమానికి నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, నాగార్జునసాగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే కుందూరు జై వీర్రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయకులు ఆమె చిత్రపటానికి పూలు వేసి నివాళులర్పించారు . అనంతరం వారి కుటుంబాన్ని పరామర్శించి సంతాపం వ్యక్తపరిచారు. వారి వెంట పిసిసి సభ్యులు కర్నాటి లింగారెడ్డి, ఎడవల్లి నరేందర్ రెడ్డి,



నాయకులు మే రెడ్డి వెంకట్ రాహుల్, మార్కెట్ చైర్మన్ లు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి, అంకతి సత్యం, కుందూరు వెంకటరెడ్డి, రాజా ప్రసాద్, బుచ్చిరెడ్డి, చింతల చంద్రారెడ్డి, గౌని రాజా రమేష్ యాదవ్, ఆంజనేయులు, మట్టారెడ్డి , సత్యనారాయణరెడ్డి, కొండారెడ్డి, కిరణ్, అశోక్ కుటుంబ సభ్యులు చిన్న నారాయణ, కాకునూరి వెంకటేశం, శేఖర్, రఘు తదితరులు పాల్గొన్నారు.

# బాల్యవివాహాల నిర్మూలనకు ప్రజలను చైతన్య పరచాలి

**ఎంపీ, ఎమ్మెల్సీ**



**హాలియా, ప్రభాతవార్త, జనవరి 21:**

బాల్యవివాహాల నిర్మూలనకు ప్రజలను చైతన్య పరచాలని నల్లగొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ అన్నారు. బుధవారం హాలియాలో అశ్రీత స్వచ్ఛంధ సంస్థ జస్ట్ రైడ్స్ ఫర్ చిల్డ్రన్ ఆధ్వర్యంలో లైన్ డిపార్ట్మెంట్ సహకారంతో ఏర్పాటు చేసిన బాల్యవివాహ విముక్త ప్రచార రథాన్ని ప్రారంభించి అనంతరం పోస్టర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లాలో నేటికీ ఇంకా బాల్య వివాహాలు జరుగుతున్నాయని వాటి నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తల్లిదండ్రులకు అవగాహన కల్పించేందుకు స్వచ్ఛంద సంస్థలు, ప్రభుత్వం కృషి చేస్తున్నాయని , సమాజంలో మరింత చైతన్యం తెచ్చేందుకు ప్రభుత్వ నిర్వహిస్తున్న 100 రోజుల బాల్య వివాహ విముక్తి క్యాంపెయిన్ చేపట్టడం అభినందనీయం అన్నారు. కార్యక్రమంలో లాయర్ శేఖర్, ఇంద్రారెడ్డి, కోఆర్డినేటర్ శోభారాణి, రమేష్, చిన్న రాయుడు, స్థానిక నాయకులు కుందూరు వెంకటరెడ్డి, గౌనీ రాజా రమేష్ యాదవ్, మాలే సత్యనారాయణరెడ్డి, ఎడవల్లి రాంబాబు, సర్దార్ నాయక్, తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ ఎన్నికల్లో కాషాయ జెండా ఎగరడమే లక్ష్యం

**జిల్లా మున్సిపల్ ఎన్నికల ఇన్చార్జి మురళీధర్**

**భువనగిరి రూరల్ జనవరి 21 ప్రభాతవార్త**

:బిజెపి జిల్లా కార్యాలయంలో బుధవారం పట్టణ అధ్యక్షులు రత్నపురం బలరాం అధ్యక్షతన పట్టణ మున్సిపల్ ఎన్నికల సన్నాక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా మున్సిపల్ ఎన్నికల ఇంచార్జ్ మురళీధర్ హాజరై మాట్లాడుతూ పట్టణాల అభివృద్ధి బిజెపి తోనే సాధ్యమని పట్టణంలోని అన్ని వార్డులలో కార్యకర్తలు పోటీ చేసి ప్రతి ఇంటికి, గడపగడపకు కేంద్ర ప్రభుత్వ పథకాలను వివరించాలని తెలిపారు. కార్యకర్తలే బిజెపి బలమని భువనగిరి పురపాలికపై బిజెపి జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరు పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్, జిల్లా అధ్యక్షులు ఊట్కూరు అశోక్ గౌడ్, సీనియర్ నాయకులు నర్ల నర్సింగరావు, సుర్వి



శ్రీనివాస్ గౌడ్, కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్ రెడ్డి, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, వైజయంతి, దుర్గ పతి లక్ష్మీనారాయణ, పాదరాజు ఉమా శంకర్ రావు, మంగు నరసింహారావు, ఆకుతోట రామకృష్ణ, ఇళ్ల సత్యలక్ష్మి ,పట్టణ ప్రధాన కార్యదర్శి రాళ్ళబండి కృష్ణ చారి, పట్టణ ఉపాధ్యక్షులు కొల్లోజు సతీష్, యాట వెంకటేష్, రత్నపురం శ్రీశైలం, కొలిచెలిమా మల్లికార్జున్, కానుకుంట రమేష్, గౌలికార్ కిషన్ జి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

యాదగిరిగుట్ట పట్టణ కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో బుధవారం శ్రీ భక్త మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పద్మశాలి సంఘం పట్టణ అధ్యక్షుడు ఎర్రగుంట్ల వెంకటేష్ పద్మశాలి జెండాను ఆవిష్కరించారు. అనంతరం పద్మశాలి సంఘం నూతన క్యాలెండర్ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ భక్త మార్కండేయ స్వామి పద్మశాలీల మూలపురుషుడు వారి వారసులమైన పద్మశాలీలు ఐక్యతతో ముందుకు నడవాల్సిన అవసరం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి దీకొండ వెంకటేష్, కోశాధికారి మెరుగు మధుసూదన్, ఉపాధ్యక్షులు మండల శ్రీనివాస్, ఎర్రగుంట్ల చంద్రశేఖర్, సహాయ కార్యదర్శిలు ఎక్కల దేవి భాస్కర్, కుసుమరాజు, అఖిలభారత పద్మశాలి అన్న సత్రం ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ ,సహాయ కార్యదర్శి గుజ్జ బలరాం ,ధర్మకర్తరు కైరం కొండ సుధీర్, పుల్గం చక్రపాణి, భోగ పురుషోత్తం, పులగం బిక్షపతి, బుజ్జ నిర్మల, బొమ్మ సూర్యనారాయణ ,మాజీ కోశాధికారి మార్గం సుధాకర్, పద్మశాలి సంఘం మాజీ అధ్యక్షుడు




ఎక్కడ దేవి నరహరి, మాజీ ప్రధాన కార్యదర్శి అంకం రాజు, వాస్తు నిపుణులు రచ్చ సురేష్ ,పద్మశాలి సంఘం కార్యవర్గ సభ్యులు గోర్ల జ్యోతి, గుర్రం వసంత, భీమనపల్లి లక్ష్మీనారాయణ, మెరుగు అనిల్ బాబు ,వల్లకాటి సురేష్, మిర్యాల కృష్ణ ,పద్మశాలి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# 12న దేశవ్యాప్త సమ్మెకు కార్మిక వర్గం సిద్ధం కావాలి

మర్రిగూడ జనవరి 21 ప్రభాతవార్త

కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోడ్స్‌ను వెంటనే రద్దు చేయాలని, కార్మిక-ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు కార్మిక వర్గం, రైతాంగం పెద్ద ఎత్తున సిద్ధం కావాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు చినపాక లక్ష్మీనారాయణ పిలుపునిచ్చారు. బుధవారం మర్రిగూడ గ్రామంలో సీఐటీయూ గ్రామ సమన్వయ కమిటీని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కన్వీనర్‌గా కడారి సునీత, కో-కన్వీనర్‌గా సిల్వేరు మహేష్లను ఎన్నుకొని మరో 17 మందితో కమిటీని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తరువాత కార్మికులు, రైతాంగానికి వ్యతిరేకమైన విధానాలను వేగంగా



అమలు చేస్తోందని తీవ్రంగా విమర్శించారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా కార్మిక వర్గం, రైతాంగం ఐక్య పోరాటాలకు సిద్ధమవుతుందని అన్నారు. అందులో భాగంగానే ఫిబ్రవరి 12న 10 కేంద్ర కార్మిక సంఘాలు, కేంద్ర ప్రభుత్వ ఉద్యోగ ఫెడరేషన్లు, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ సంఘాలు ఈ సమ్మెకు పిలుపునిచ్చాయని తెలిపారు. ఈ సమ్మె నరేంద్ర మోడీ ప్రభుత్వానికి ఒక గట్టి హెచ్చరికగా ఉంటుందని అన్నారు. కార్మిక వర్గం వందేళ్లుగా పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను రద్దు చేసి, వాటిని నాలుగు లేబర్ కోడ్స్‌గా మార్చడం ద్వారా కార్మిక హక్కులను కాలరాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతాంగ-కార్మిక వ్యతిరేక విధానాలను ఐక్య పోరాటాలతోనే ఎదుర్కొని హక్కులు సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఏర్పుల యాదయ్య, ప్రజానాట్య మండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి, సీఐటీయూ మండల కమిటీ సభ్యులు రామవత్ రాజు నాయక్, ఏరుకొండ రాఘవేంద్ర, కర్నాటి విమలాదేవి, పగడాల బాలమని, పల్లె కౌసల్య, ఎస్.కె. హలీమా, ఒంపు ముత్తమ్మ, మర్రి ఇంద్రమ్మ, యాచారం జంగమ్మ, వెంకటంపేట సూరమ్మ, అయితగోని అలివేలు, ఈద నర్సమ్మ తదితరులు పాల్గొన్నారు.

# చండూరులో కరపత్రాల కలకలం

**మున్సిపల్ ఎన్నికల ముందు రచ్చకెక్కిన కాంగ్రెస్ వర్గపోరు...**

**.సొంత పార్టీ నేతలపైనే అనుమానం.**

చండూరు, జనవరి 21, ప్రభాతవార్త:

చండూరు మున్సిపాలిటీలో కాంగ్రెస్‌పార్టీ నాయకుడు, మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, అతని సోదరులపై కొందరు సొంత పార్టీ నాయకులు కరపత్రాలు పంపిణి చేయటం కలకలం రేపుతుంది. రాత్రికి రాత్రే రోడ్లపై వెలసిన ఈ కరపత్రాలు అధికార కాంగ్రెస్ పార్టీలోని అంతర్గత విభేదాలను, ఆధిపత్య పోరును బట్టబయలు చేశాయి. చండూరు మున్సిపాలిటీ పరిధిలో గుర్తుతెలియని వ్యక్తులు ఆకస్మికంగా కరపత్రాలను రాత్రి సమయంలో కారులో వచ్చి చండూరు పట్టణంలో గల ప్రధాన సెంటర్లలో విసిరినట్లు సమాచారం. అధికారపార్టీకి చెందిన మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు కుటుంబాన్ని లక్ష్యంగా చేసుకుని ఈ కరపత్రాలను ముద్రించారు. గిరిబాబు కుటుం బం అరాచకాలకు పాల్పడుతోందంటూ అందులో తీవ్ర ఆరోపణలు చేశారు. తెల్లవారేసరికి ఊరంతా ఈ కరపత్రాలు కనిపించడంతో స్థానికంగా ఇది చర్చనీయాంశంగా మారింది. గిరిబాబు ఇచ్చిన ఫిర్యాదు మేరకు దర్యాప్తు ప్రారంభించిన పోలీస్‌లు వెంటనే రంగంలోకి దిగారు. చండూరు లోని ప్రధాన కూడళ్లలో ఉన్న సీసీటీవీ ఫుటేజీని పరిశీలించగా హైదరాబాద్ నుంచి వచ్చిన ఒక కారులో కొందరు వ్యక్తులు ఈ కరపత్రా లను విసిరినట్లు గుర్తించారు. టెక్నాలజీ ఆధారంగా కారు నెంబర్‌ను ట్రేస్ చేసిన పోలీసులు కారు యజమానిని అదుపులోకి తీసుకుని విచారిస్తు న్నారు. తన కారును చండూరు మండలానికి చెందిన ఇద్దరు నాయకులు తీసుకుపోయినట్లు కారు యజమాని పోలీసులకు చెప్పినట్లు తెలుస్తుంది. పోలీస్‌లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు వేగవంతం చేశారు. ఈ కరపత్రాల




వ్యవహారం వెనుక చండూరు కాంగ్రెస్‌పార్టీలో నడుస్తున్న ఆధిపత్య పోరే కారణమని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. మున్సిపాలిటీలో "నా మాటే నెగ్గాలి.. నాదే పైచేయిగా ఉండాలి" అంటూ నాయకుల మధ్య తీవ్ర పోటీ నెలకొంది. పార్టీ అగ్ర నాయకత్వం (హైకమాండ్)దృష్టిలో పడేందుకు, టికెట్ల విషయంలో, పదవుల విషయంలో ఒకరినొకరు దెబ్బతీసుకునే ప్రయత్నాలు జరుగుతున్నాయని సమాచారం. ముఖ్యంగా సొంత పార్టీ నాయకుడిపైనే ఇలా కరపత్రాలు ముద్రించటం వెనుకపార్టీలోని కార్యకర్తలలో అసహనం వ్యక్తమవుతుంది. తాజా ఘటనతో చండూరులో రాజకీయ వాతావరణం ఒక్కసారిగా వేడెక్కింది. పోలీసులు విచారణ పూర్తి చేస్తేగానీ అసలు సూత్రధారులు ఎవరన్నది బయటపడే

# నూతన టిజిబి భవన ప్రారంభోత్సవం

కొండమల్లేపల్లి, జనవరి 21, ప్రభాతవార్త:

కొండమల్లేపల్లి వినియోగదారులకు మరింత చేరువ కావాలనే లక్ష్యంతో తెలంగాణ గ్రామీణ బ్యాంకు కొండమల్లేపల్లిశాఖ, అసిస్టెంట్ మేనేజర్ ఏఎమ్‌హెచ్ నూతన ప్రాంగణాలను బుధవారం ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన బ్యాంక్ చైర్మన్ కె.ప్రతాపరెడ్డి రిబ్బన్ కట్ చేసి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన ఖాతాదారుల సదస్సులో ప్రతాపరెడ్డి మాట్లాడుతూ బ్యాంక్ సాధించిన ప్రగతిని వివరించారు. తెలంగాణ వ్యాప్తంగా 934 ఖాతాలు, 17 రీజినల్ బిజినెస్ ఆఫీసులతో టిజిబి రాష్ట్రంలోనే శాఖలపరంగా రెండో అతిపెద్ద బ్యాంకుగా అవతరించిందని, ప్రస్తుతం దాదాపు కోటిమంది చేరువలో ఖాతాదారులకు బ్యాంకు విశేష సేవలు అందిస్తోందని తెలిపారు. నూతన భవనం ప్రారంభోత్సవ సందర్భంగా బ్యాంకు తరపున భారీ రుణాలు అందజేశారు. సంఘాలకు ఎస్‌హెచ్‌జి. 5, 22. కోట్ల రూపాయల విలువైన చెక్కులను పంపిణీ చేశారు. రైతులకు ట్రాక్టర్ రుణాలు మంజూరు చేశారు. అనంతరం బ్యాంకు అందిస్తున్న వివిధ రకాల డిపాజిట్ పథకాలు తక్కువవడ్డీకే ఇచ్చే బంగారు రుణాలు, డిజిటల్



బ్యాంక్ సేవల గురించి చైర్మన్ వివరించారు. ఈ కార్యక్రమంలో ఏజీఎం, రీజినల్ మేనేజర్‌విజయ్ భాస్కర్‌గౌడ్, చీఫ్ మేనేజర్ దేవేందర్, సీనియర్ మేనేజర్ ఆపరేషన్ సిహెచ్. వెంకటేష్. ఎంఏహెచ్ మేనేజర్ భాస్కర్, కొండమల్లేపల్లి బ్రాంచ్ మేనేజర్ చంద్రశేఖర్, ఇతర శాఖల మేనేజర్లు, బ్యాంకు సిబ్బంది, ఖాతాదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మాజీ మంత్రి హరీష్ రావును కలిసిన వెంకన్న

చండూరు, జనవరి 21, ప్రభాతవార్త:



మాజీ మంత్రి తన్నీరు హరీష్‌రావును చండూరు మాజీ ఎంపీపీ తోకల వెంకన్న బుధవారం కోకపేటలో గల ఆయన నివాసంలో మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డితో కలిసి కలిశారు. మంత్రిని మాజీ ఎంపీపీ వెంకన్న శాలువాతో సన్మానించారు.

## క్రీడలతో మానసిక ఉల్లాసం పెంపొందుతుంది

తుర్కపల్లి, జనవరి 21 ప్రభాతవార్త

క్రీడలతో మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వం పెంపొందుతుందని ఎంఈఓ మంజుషారాణి అన్నారు బుధవారం తుర్కపల్లి మండలం దత్తాయపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సీఎం క్రీడలను సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు చాడ భాస్కర్ రెడ్డి, దత్తాయ పల్లి గ్రామ సర్పంచ్ జేరుపోతుల కరుణాకర్, గంధ మల్ల సర్పంచ్ బొత్త రాములు ప్రారంభించారు .

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడల్లో గెలుపు ఓటములు సహజమని అన్నారు. సీఎం క్రీడలను యువకులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శి నరసింహ, గ్రామ యువకులు, విద్యార్థులు పాల్గొన్నారు




## సీఎంకప్ క్రీడలను పరిశీలించిన అధికారులు



చింతపల్లి, జనవరి 21, ప్రభాతవార్త:

చింతపల్లి మండలం కుర్మపల్లి జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో నిర్వహిస్తున్న సీఎం కప్ 2025-26 క్లస్టర్ స్థాయి క్రీడా టోర్నమెంట్ నుఎస్ ఏ టి ఎస్ అసిస్టెంట్ కమిషనర్ అనిత, నల్గొండ జిల్లా డివైఎస్ఓ అక్బర్ అలీ బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు జరుగుతున్న కబడ్డీ, వాలీబాల్ తదితర క్రీడలను పరిశీలించారు. క్రీడాకారుల ఉత్సాహం, క్రమశిక్షణ, ఆటతీరుపట్ల ప్రశంసలు వ్యక్తం చేశారు. గ్రామీణ ప్రాంతాలనుండి ఇంత మంచి స్థాయిలో క్రీడలు నిర్వహించడం అభినందనీయమని పేర్కొన్నారు. కాగా జడ్పీహెచ్ఎస్ కుర్మపల్లి పాఠశాల మౌలిక సదుపాయాల ఏర్పాట్లు, క్రీడా మైదానం, క్రీడల నిర్వహణతీరుపట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులతోపాటు క్రీడల నిర్వహణలో కీలక పాత్ర పోషించిన పి డిని ప్రత్యేకంగా విచ్చేసిన అధికారులు అభినందించారు. ఈ క్లస్టర్ టోర్నమెంట్ ద్వారా గ్రామీణ యువతలో క్రీడా ప్రతిభను వెలికితీయడంతో పాటు, ఆరోగ్యకరమైన జీవనశైలికి ఈ క్రీడలు దోహదపడుతాయని అధికారులు పేర్కొన్నారు. సీఎం కప్ లక్ష్యాలకు అనుగుణంగా క్రీడలను విజయవంతంగా నిర్వహిస్తున్న నిర్వాహకులకు వారు శుభాకాంక్షలు తెలిపారు.

## ఆర్థిక సహాయం అందజేసిన జనార్ధన్‌రెడ్డి

చండూరు రూరల్, జనవరి 21, ప్రభాతవార్త:



చండూరు మండలంలో గల గుండ్రపల్లి గ్రామానికి చెందిన నక్క యాదయ్య మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు కాసాల జనార్ధన్ రెడ్డి బుధవారం మృతదేహానికి పూలమాలవేసి నివాళులు అర్పించి. 10వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. ఆయన వెంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతరాజు ఆంజనేయులు, కాంగ్రెస్‌పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు కురుపాటి గణేష్, గ్రామ శాఖ అధ్యక్షులు కాసాల పాండురంగారెడ్డి, వందనపు నరేందర్, తీగల చంద్రశేఖర్, కట్కూరి వెంకట్‌రెడ్డి, కురుపాటి నరేష్, ఏఐఎస్ఎఫ్ చండూరు మండల ప్రధాన కార్యదర్శి కురుపాటి పరమేష్, ఉన్నారు.

## బిజెపిలో చేరిన వార్డు మెంబర్లు......



చండూరురూరల్, జనవరి 21, ప్రభాతవార్త:

బిజెపి మునుగోడు నియోజకవర్గ అసెంబ్లీ ఇంచార్జ్ డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి సమక్షంలో చండూరు మండలంలో గల బోడంగిపర్తి గ్రామానికి చెందిన బిజెపి జిల్లా నాయకులు వరికుప్పల యాదగిరి నాయకత్వంలో వివిధ పార్టీలకు చెందిన వార్డు మెంబర్లు సుమారు 20మందికిపైగా కార్యకర్తలు బుధవారం బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో చండూరు మండల అధ్యక్షులు, చామలపల్లి సర్పంచ్ ముదిగొండ రామాంజనేయులు, జోగిగూడెం ఉపసర్పంచ్ పెండెం ఉపేందర్, గొల్లగూడెం ఉపసర్పంచ్ పల్లెపు స్వామి, మండల నాయకులు నల్పరాజు యాదగిరి, పడసనబోయిన శ్రీను, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు మాదగోని వెంకన్న, బోడంగిపర్తి బూత్ అధ్యక్షులు కట్కూరి రామలింగయ్య, సరికొండ సైదులు, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

# ఆధిపత్య రాజకీయాలకు అడ్డుకట్ట వేయాలి

### గ్రామాలలో శాంతి వాతావరణం నెలకొల్పాలని

### ఎస్ ఐ కి వినతి పత్రం



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 21** నార్కట్పల్లి మండలంలో ఆదిపత్య రాజకీయాలకు అడ్డుకట్ట వేసి శాంతియుత వాతావరణం నెలకొల్పడానికి కృషి చేయాలని నార్కట్పల్లి మండల నూతన ఎస్సై విష్ణుమూర్తి ని కోరారు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొల్ల రాందేవ్. జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్లు ఉన్నందున గ్రామాలలో శాంతి వాతావరణం నెలకొల్పి పోలీస్ పికెట్ల ఏర్పాటు చేయాలని, నార్కట్పల్లికి నూతనంగా వచ్చిన ఎస్ఐకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్సైని సన్మానించారు. సన్మా నించారు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ పల్లగొర్ల మోదీరాందేవ్,ఎడ్ల మహాలింగం, రమేష్ చారి. అనంతరం మాట్లాడుతూ త్వరలో జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్లు జరగనున్నాయి. ఈ ఎలక్షన్లు శాంతియుతంగా, న్యాయంగా జరిగేలా చేయడానికి మీ పోలీస్ శక్తి అవసరం. కాబట్టి, గ్రామా లలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేసి శాంతియుతంగా ప్రజాస్వామ్యంగా ఎలక్షన్లు జరపాలని కోరారు. అలాగే జడ్పిటిసి, ఎంపిటిసి ఎలక్షన్ సంబం ధిత ప్రాంతాలలో పోలీస్ పికెట్లు ఏర్పాటు చేయాలని,ఇవి 24 గంటల పాటు పనిచేసేలా చూడాలని అడిగారు. గ్రామాలలో ప్రజలు భయం లేకుండా, సజావుగా ఎలక్షన్లలో పాల్గొనేలా ప్యాట్రోలింగ్ పెంచి అన్ని చర్యలు తీసు కోవాలని కోరారు. గ్రామాలు, మున్సిపల్ ప్రాంతాలలో కుల, రాజకీయ ఆధిపత్యాలు ఎక్కువగా ఉన్నందున, వాటిని నియంత్రించి ఆధిపత్య రాజకీయాలకు గట్టి అడ్డుకట్ట వేయాలని,ప్రజలు తాము స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేలా అన్ని అవరోధాలను తొలగించి, పూర్తి రక్షణ కల్పించాలని కోరారు.ప్రజాసేవపై ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరు ఎలక్షన్ లో పాల్గొనే విధంగా ధైర్యంని కల్పించాలని,నామినేషన్ వెయ్యకుండా కిడ్నాప్లు చేస్తామని బెదిరింపులకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఎలక్షన్ల సమయంలో ఓట్ల కోసం మందు, డబ్బు పంచే చర్యలకు గట్టి అడ్డుకట్ట వేయాలి. సమాచారం తెలిసిన వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవాలి. ఎస్సీ, ఎస్టీ, బీసీ అగ్రవర్ణ పేదలపై దాడులు జరగకుండ అడ్డుకోవాలని వినతిపత్రం లో జిల్లా ఎస్పీ ని కోరారు.ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం ఉమ్మడి నల్గొండ జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, బీసీ సంఘం నాయకులు రమేష్ చారి, సూరయ్య,మణిల్, పాల్గొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు ఆహ్వానం

### భక్తులకు అన్ని వసతులు కల్పించాలి



**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 21** చెరువుగట్టు శ్రీశ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవాలకు కుటుంబ సమేతంగా హాజరై పూజా కార్యక్రమాలు లో పాల్గొనాలని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం కు ఆహ్వాన పత్రికను అందించారు ఆలయ కార్య నిర్వహణ అధికారి ఎస్ మోహన్ బాబు, ప్రధానార్చకులు పోతులపాటి రామలింగేశ్వర శర్మ, స్థానిక సర్పంచ్ నేతకాని కృష్ణయ్య. ఈనెల 23 నుండి 30 వరకు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి వారి బ్రహ్మోత్సవాలు నిర్వ హిస్తున్నారు. బుధవారం నకిరేకల్ లో స్థానిక శాసనసభ్యులు వేముల వీరేశమును కలిసి శ్రీ రామలింగేశ్వర స్వామి శేష వస్త్రాలు తీర్థప్రసాదాలు బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను వేదాశీస్సులతో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేముల వీరేశం మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలకు రానున్న భక్తులకు అన్ని సదుపాయాలు కల్పనకు ఏర్పాటు చేయాలని వారికి ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని ఆలయ అధికారులను జిల్లా యంత్రాంగాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉప సర్పంచ్ ఆమనగంటి జలంధర్ రెడ్డి,దేవస్థాన మాజీ చైర్మన్ రేగట్టే రాజశేఖర్ రెడ్డి, ఉత్సవ కమిటీ చైర్మన్ వారాల రమేష్, జిల్లా నాయకుడు రేగట్టే నవీన్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్ గడుసు శశిధర్ రెడ్డి,నూకల లింగయ్య, కుకూట్ల చంద్రయ్య, కూకట్ల గణేష్, చీర లింగస్వామి,మల్గ శంకర్, యువజన నాయకులు శ్రీకాంత్, శంకర్, సతీష్, సాయి, శివాజి రాజశేఖర్ రెడ్డి, చెన్న కేశవ్ రెడ్డి, సతీష్ రెడ్డి, సైది రెడ్డి, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆడుదాం - గెలుద్దాం - ఎదుగుదాం, యువశక్తే దేశ భవిష్యత్

### ప్రధాన మంత్రి సంసద్ క్రీడా మహోత్సవం 2025-2026



**నార్కెట్పల్లి ప్రభాతవార్త జనవరి 21** యువశక్తి దేశ భవిష్యత్తు అని, వారిలో క్రీడా స్ఫూర్తిని మానసిక శారీరిక ఆరోగ్యాన్ని పెంపొందించేందుకే ఆడుదాం గెలుద్దాం అంటూ ప్రధానమంత్రి సంపత్ క్రీడ మహోత్సవాన్ని నిర్వహిస్తున్నామని నల్లగొండ జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి అన్నారు.ప్రధాని నరేంద్ర మోదీ ప్రేరణతో డాక్టర్ లక్ష్మణ్ నాయకత్వంలో యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందిస్తూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి బాటలు వేస్తూ భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం ఆధ్వర్యంలో మహాక్రీడోత్సవం ఘనంగా నిర్వహించబడుతోంది. ఈ సంద ర్భంగా బుధవారం నార్కట్పల్లి మండలంలో సంసద్ క్రీడా మహోత్సవం 2025-2026 నకిరేకల్ నియోజకవర్గం పజ్జూరి వెంకట్ రెడ్డి కన్వీనర్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి విచ్చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలకు - యువతకు - భవిష్యత్తుకు ప్రాధాన్యత ఇస్తూ బీజేపీ ఎప్పుడూ యువశక్తికి అండగా నిలుస్తుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో దళిత మోర్చా స్టేట్ సెక్రటరీ నకిరేకంటి మొగులయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు శ్రీదేవి రెడ్డి, మండలం అధ్యక్షుడు మెడబోయిన శ్రీనివాస్, గుండాల నరేష్ , జిల్లా కార్యదర్శి పబ్బు వెంకన్న , మల్లబోయిన రమేష్, బిల్లకంటి శ్రీకాంత్, అక్కనపల్లి సత్తయ్య, నోముల నాగరాజ్,ఆర్గనైజర్లు సందీప్ రెడ్డి, రమేష్, శివ, అంజి, సందీప్, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, క్రికెట్ టీములు, యువత తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్‌ను ఉత్సవాలకు ఆహ్వానించిన సర్పంచ్

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 21** జిల్లాకే తలమానికమైనటువంటి దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న నల్లగొండ జిల్లా నార్కెట్పల్లి మండలం చెరువుగట్టు గ్రామంలోని శ్రీశ్రీ పార్వతి జడల రామలింగేశ్వర స్వామి దేవాలయం వార్షిక బ్రహ్మోత్స వాలు ఈనెల 23 నుండి 30 వరకు జరగనున్నాయి. ఉత్స వాలలో పాల్గొనాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ ను ఉత్సవాలఆహ్వాన పత్రికను చెరువుగట్టు గ్రామ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, ఆలయ కార్య నిర్వహణ అధికారి సల్వాది మోహన్ బాబు, చైర్మన్ వారాల రమేష్ తో కలిసి బుధవారం ఆయనకు అందజేసి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం మాజి చైర్మన్ రేగట్టే రాజశేఖర్ రెడ్డి,రేగట్టే నవీన్ రెడ్డి , గడుసు శశిధర్ రెడ్డి , మల్గ శంకర్ , కూకుట్ల గణేష్ , చీర లింగస్వామి ,3వ వార్డు సభ్యులు కూకుట్ల శ్రీకాంత్ , శంకర్, సాయి, సతీష్, శివాజి ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






# ఫోటో, వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం

### అధ్యక్షులు కార్యదర్శులు ఎండి గౌస్ దేశ గాని వేణు



**నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 21** నకిరేకల్ మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం బుధవారం రోజు జరిగింది జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో నకిరేకల్ మండలం నూతన కార్యవర్గం అధ్యక్షుడు ఎండి గౌస్, ప్రధాన కార్యదర్శి దేశ గాని వేణు, కోశాధికారి కొండేటి శ్రీనివాసు, ఉపాధ్యక్షులు కొండ జానయ్య గౌడ్, సహాయ కార్యదర్శి రాచకొండ వెంకన్న, గౌరవ అధ్యక్షులు చందుపట్ల వేణుమాధవ్, గునుగుంట్ల మనోహర్, కందిగట్ల నరసింహ, కనుకుంట్ల అశోక్ రెడ్డి, వేల్పుల సైదులు, సంద సునీల్ కుమార్, గౌరవ సలహాదారులు బత్తిని వెంకన్న, ఎండి పాషా, చిలుమర్తి నాగరాజు, పోతుల రాజేష్ మరియు కార్యవర్గ సభ్యులు ఫోటోగ్రఫీ మిత్రులు తదితరులు పాల్గొన్నారు

# నూతన గ్రామ సర్పంచ్ దంపతులను సన్మానించిన డాక్టర్ ఆలేటి

### కట్టంగూర్, జనవరి 21, ప్రభాతవార్త,



కట్టంగూర్ నూతన సర్పంచ్ గా ఎన్నికైన ముక్కాముల శ్యామల శేఖర్ దంపతులను బుధవారం ప్రముఖ సంఘ సేవకులు, పవన్ సాయి హాస్పిటల్ అధినేత డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ మర్యాదపూర్వకంగా కలిసి సన్మా నించారు. కాగా శాలిగౌరారం మండలంలోని తుడిమిడి గ్రామానికి చెందిన డాక్టర్ ఆలేటి శ్రీనివాస్ గౌడ్ ఎంతోమంది నిరుపేదలకు ఉచితంగా వైద్య సేవలను అందిస్తూ, ఎన్నో సేవా కార్యక్రమాలను చేస్తున్నారు. ఆయా గ్రామాల్లో ఉచిత వైద్య శిబిరాల నిర్వహించడంతోపాటు, నిరుపేదలకు ఉచిత వైద్య సేవలను అందిస్తూ ఈ ప్రాంత వాసిగా మంచి గుర్తింపును పొందారు. ఈ కార్యక్రమంలో కట్టంగూరు పంచాయతీ కార్యదర్శి వడ్లకొండ అశోక్ గౌడ్, మాజీ సింగిల్ విండో డైరెక్టర్ నిమ్మల సత్యనారాయణ, గ్రామపంచాయతీ సిబ్బంది ఎరుకల సత్తయ్య తదితరులున్నారు.

# ఇంకుడు గుంతల పనులు ప్రారంభం

**వెంకటాపూర్ (రామప్ప) ప్రభాతవార్త :** మండల కేంద్రంలో గ్రామాభివృద్ధి దిశగా చేపట్టిన ఇంకుడు గుంతల పనులను బుధవారం గ్రామ సర్పంచ్ మామిడిశెట్టి సుగుణ ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. వర్షపు నీటిని భూగర్భ జలాల్లోకి మళ్లించడం ద్వారా నీటి నిల్వలు పెరుగుతాయని, భవిష్యత్‌లో తాగునీటి సమస్యలు తగ్గుతాయని తెలిపారు. గ్రామంలో పారిశుధ్యం మెరుగు పరచడంతో పాటు పర్యావరణ పరిరక్షణకు ఇంకుడు గుంతలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు.

# జిల్లా పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం

**నేరాల అదుపునకు ప్రత్యేక దృష్టి సాధించాలి**
**పెండింగ్ కేసుల సంఖ్య తగ్గించేలా చర్యలు తీసుకోవాలి**
**ప్రత్యేక కేసుల్లో ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు**
**జిల్లా. ఎస్పీ .శరత్చంద్ర పవర్**






**నల్గొండ. ప్రభాతవార్త .ప్రతినిధి జనవరి 21** జిల్లాలో నేరాలపై ప్రత్యేక దృష్టి సారించి, వాటిని సమర్థవంతంగా నియంత్రించేందుకు మరింత కఠిన చర్యలు చేపట్టాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ జిల్లా పోలీసు అధికారులను ఆదేశించారు .నల్లగొండ జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీసు అధికారులు, సిబ్బందితో నిర్వహించిన నెలవారీ నేర సమీక్షా సమావేశంలో జిల్లాలో నేర నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు, పెండింగ్‌లో ఉన్న కేసుల స్థితి, కేసుల విచారణలో అధికారుల చొరవ, నేరస్తులకు కోర్టుల ద్వారా శిక్షలు పడేలా చేపడుతున్న ముందస్తు చర్యలపై జిల్లా ఎస్పీ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ప్రజల అవసరాలకు అనుగుణంగా పోలీస్ శాఖ పారదర్శకంగా, బాధ్యతాయుతంగా సేవలందిస్తూ ప్రజల విశ్వాసం పొందేలా పనిచేయాలని సూచించారు. పెరుగుతున్న వ్యవస్థీకృత నేరాలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, వాటి నియంత్రణకు అన్ని రకాల చర్యలు తీసుకుంటూ శాంతి భద్రతల పరిరక్షణలో ఎలాంటి రాజీ ఉండకూడదన్నారు. నిఘా వ్యవస్థలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్న నేపథ్యంలో, కమ్యూనిటీ పోలీసింగ్‌లో భాగంగా సీసీ కెమెరాల ఏర్పాటును మరింత ప్రోత్సహించాలని అధికారులకు సూచించారు. నేరం చేసినవారికి శిక్ష, నేరం చేయని వారికి రక్షణ అన్న లక్ష్యంతో పోలీస్ శాఖ పని చేయాలని, మహిళలు, చిన్నారుల భద్రతకు అత్యధిక ప్రాధాన్యం ఇస్తూ నాణ్యమైన, సత్వర సేవలు అందించాలని అన్నారు. పోక్సో, గ్రేవ్, నాన్‌గ్రేవ్, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో విచారణను వేగవంతం చేసి కోర్టుల్లో చార్జ్‌షీట్లు సకాలంలో దాఖలు చేయాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు అవసరమైన రోడ్డు భద్రత ప్రమాణాలను కచ్చితంగా అమలు చేయాలని, ట్రాఫిక్ సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖలు, ప్రజలతో సమన్వయం చేసుకుంటూ ముందుకు సాగాలని తెలిపారు. జిల్లాలో దొంగతనాల నివారణకు పగలు, రాత్రి పెట్రోలింగ్‌ను అప్రమత్తంగా నిర్వ హించాలని, రౌడీ షీటర్లు, అనుమానితులు, పాత నేరస్థులపై కఠిన నిఘా ఏర్పాటు చేయాలని సూచించారు. సైబర్ నేరాలు, ఆన్‌లైన్ బెట్టింగ్, లోన్ యాప్ మోసాలపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని తెలిపారు. అలాగే అక్రమ గంజాయి, జూదం, పీడీఎస్ బియ్యం అక్రమ రవాణా, అక్రమ ఇసుక రవాణా వంటి అసాంఘిక కార్యకలాపాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే బాధితుల గౌరవం, హక్కులను కాపాడుతూ వృత్తిపరమైన సేవలు అందించడమే లక్ష్యంగా ఏదైనా నేరం జరిగిన వెంటనే బాధితులు ఫోన్ ద్వారా లేదా మౌఖికంగా సమా చారం అందిస్తే, మహిళలు, చిన్నారులు తదితర బాధితులు ఇకపై పోలీస్ స్టేషన్‌కు వెళ్లకుండానే వారి ఇంటి వద్దే ఎఫ్ఐఆర్ నమోదు చేసే విధానాన్ని పోలీస్ శాఖ అమల్లోకి తీసుకొచ్చిందని జిల్లా ఎస్పీ తెలిపారు. మహిళలు, పిల్లలపై జరిగే నేరాలు, శారీరక దాడులు, ఆస్తి వివాదాలు, పోక్సో చట్టం, ఎస్సీ/ఎస్టీ అట్రాసిటీ కేసులు, బాల్య వివాహాల నిషేధ చట్టం, దొంగతనం, ర్యాగింగ్ నిరోధక చట్టం కింద నమోదయ్యే కేసుల్లో ఈ విధానం అమలులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్. బి డిఎస్పీ మల్లారెడ్డి, నల్లగొండ డీఎస్పీ శివరాం రెడ్డి, మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర రాజు, దేవరకొండ డిఎస్పీ శ్రీనివాసరావు, డీసీఆర్‌బీ డీఎస్పీ రవి, సీఐలు, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## దోరేపల్లి, పగిడిమర్రి గ్రామాలలో ఎన్ఎస్ఎస్ శీతాకాల ప్రత్యేక శిబిరం ప్రారంభం

**కనగల్ జనవరి 21, ప్రభాతవార్త:**

కనగల్ మండలం దోరేపల్లి, పగిడిమర్రి గ్రామాలలో బుధవారం నాగార్జున ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి)నల్గొండ ప్రిన్సిపాల్ డాక్టర్ సముద్రాలు ఉపేందర్ అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో దోరేపల్లి గ్రామంలో మరియు ఎన్ఎస్ఎస్ యూనిట్ సిక్స్ ఆధ్వర్యంలో పగిడిమర్రి గ్రామాలలో శీతాకాల ప్రత్యేక శిబిరాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహాత్మా గాంధీ యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ వెంకట రమణారెడ్డి, కనగల్ మండలం ఎంపీడీవో వేద రక్షిత పాల్గొన్నారు. కనగల్ ఎంపీడీవో వేద రక్షిత మాట్లాడుతూ.. విద్యార్థులలో ఉన్న సేవా భావాన్ని వెలికి తీసే అవకాశం తోబాటు మంచి వ్యక్తిత్వం గల పౌరులుగా తయారువుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహాత్మా గాంధీ యూనివర్సిటీ కోఆర్డినేటర్ డాక్టర్ రమణారెడ్డి మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ యూనిట్స్ ఆధ్వర్యంలో వారం రోజులపాటు నిర్వహించే ప్రత్యేక శిబిరాలను గ్రామ ప్రజలకు సాంఘిక దురాచారాలు, మూఢనమ్మకాలు, అక్షరాస్యత, ఆరోగ్యంపై అవగాహన మరియు సాంస్కృతిక కార్యకలాపాల రూపంలో ప్రజలను చైతన్యవంతం చేయాలని కోరారు. పగిడిమర్రి గ్రామ సర్పంచ్ మరియు దోరేపల్లి సర్పంచ్ మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ యూనిట్ శిక్షణ ఆధ్వర్యంలో మా గ్రామంలో వారం రోజులపాటు శ్రమదానంతో పాటు సామాజిక అంశాలపై అవగాహన కలిగిస్తున్నందుకు మా గ్రామానికి విచ్చేసిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ కు అభినందనలు తెలియజేశారు. పగిడిమర్రి గ్రామ సర్పంచ్ నాగవల్లి నాగమణి, లింగాల గూడెం సర్పంచ్ కదిరే సైదులు, కిసాన్ సెల్ జిల్లా ప్రెసిడెంట్ గోలి జగాల్ రెడ్డి, ఎనిమిదో వార్డు మెంబర్ గాజుల మారయ్య, ఒకటవ వార్డు మెంబర్ దాసరి లక్ష్మి, నాల్గవ వార్డు నెంబర్ దాసరి అంజమ్మ, ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్ కన్నెబోయిన నరసింహ, కదిరే నాగరాజు, యన్ యస్ యస్ యూనిట్స్ ప్రోగ్రామ్ ఆఫీసర్స్ నర్సింగ్ కోటయ్య, కంబాల పల్లి శివరాణి, కదిర నాగరాజు, డాక్టర్ అంకుష్, బోధన మరియు బోధనేతర సిబ్బంది, గ్రామ ప్రజలు ప్రజలు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు



## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలన

**పిఏపల్లి సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి**

**పెద్ద అడిశర్ల పల్లి, 21జనవరి,ప్రభాతవార్త:** పీఏపల్లి మండల కేంద్రంలోని ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాల పురోగతిని సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి అక్షితలు పరిశీలించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారులు ఇందిరమ్మ మోడల్ హౌస్ ప్రకారమే ఇళ్ల నిర్మాణాలు జరిగితే లబ్ధి దారులకు ఆర్థికభారం ఉండదని, నిబంధన ప్రకారమే ఇళ్ల నిర్మాణాలు చేసుకోవాలని సూచించారు. మండలం కేంద్రంలో ని సంకటి మంజుల ఇళ్లనిర్మాణ పనులను బుదవారం నాడు పరిశీలించారు. ఇల్లు నిర్మించు కుంటున్న లబ్ధిదారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అక్షిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## గ్రామాల్లో ప్రజలకు నిరంతరం స్వచ్ఛమైన త్రాగునీరు అందించడమే లక్ష్యం

**స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి**



**నల్గొండ. ప్రభాతవార్త .జనవరి 21** బుధవారం కలెక్టరేట్లోని తన చాంబర్లో సంబం ధిత జిల్లా అధికారు లతో సమావేశం నిర్వహించారు. రానున్న వేసవిని దృష్టిలో పెట్టుకొని ఎక్కడా త్రాగునీటి సమస్యలు తలెత్త కుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని చెప్పారు. ప్రత్యేక డ్రైవ్‌లో భాగంగా గ్రామాల వారీగా బోర్లు, హ్యాండ్‌పంపులు, ఓవర్‌హెడ్ ట్యాంకులు, పైప్‌లైన్లు పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని ఆదేశించారు. పనిచేయని మోటార్లు, లీకేజీలు, బ్రేక్‌డౌన్లను వెంటనే గుర్తించి తక్షణమే మరమ్మతులు చేయాలని చెప్పారు. తాగు నీటి ట్యాంకులను శుభ్రపరచి తప్పనిసరిగా క్లోరినేషన్ చేయాలని , అవసరమైన చోట అదనపు బోర్లు, ప్రత్యామ్నాయ నీటి వనరులు సిద్ధం చేసుకోవాలని చెప్పారు. ప్రజల నుంచి వచ్చేతాగునీటి ఫిర్యాదులను వెంటనే పరిష్కరించాలన్నారు. త్రాగునీటి సమస్యలపై నిర్లక్ష్యం వహించే అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చ రించారు. ప్రత్యేక డ్రైవ్ విజయవంతానికి గ్రామ పంచాయతీ ప్రతినిధులు వినియోగించాలని, మహిళా సంఘాలు, ప్రజలు సహకరించాలని కోరారు. తాగునీటిని వృథా చేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. డిపిఓ శంకర్ నాయక్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ ఈ నాగేశ్వరరావు ,ఆర్డబ్ల్యూఎస్ ఈ ఈ శాంత కుమారి ,తదితరులు హాజరయ్యారు.

## విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి...

**మండల స్థాయి సీఎం కప్పు క్రీడలు ప్రారంభించిన తహసీల్దార్ జయశ్రీ, సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి**

**పెద్ద అడిశర్ల పల్లి, 21 జనవరి ప్రభాతవార్త:** మారుమూల గ్రామాల్లో ఉన్నటువంటి విద్యార్థులలోని నైపుణ్యాన్ని, ప్రతిభను తెలుగులోకి తీసుకురావడానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మండల స్థాయి సీఎం కప్ పోటీలలో విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొని సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ జయశ్రీ, సర్పంచ్ వంగాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు, బుధవారం నాడు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండల స్థాయి సీఎం కప్ క్రీడా పోటీలకు వాళ్లు ముఖ్య అతిథులుగా హాజరై ప్రారంభించారు, అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో తహసీల్దార్ జయశ్రీ మాట్లాడుతూ విద్యార్థులు విద్యార్థి దశ నుంచే చదువుతోపాటు క్రీడా పోటీలో రాణించాలని ఆమె అన్నారు, క్రీడలో మానసిక శారీరక దృఢత్వానికి ఎంతో గానో దోహదపడతాయని ఆమె అన్నారు, మండల స్థాయిలో ఏర్పాటు చేసిన సీఎం కప్పు పోటీల్లో విద్యార్థులు గెలుపొంది జిల్లా స్థాయిలో నిర్వహించే పోటీలకు వెళ్లాలని అన్నారు, ఈ కార్యక్రమంలో ఎంపిడివో ఎల్. చంద్రమోళి, మండల విద్యాధికారి ఎ. వెంకటయ్య, ఆర్, ఐ శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శి అక్షిత, ఉపాధ్యాయులు శ్రీనివాసరావు, జినుకల శీను ముదిరాజ్, పి.డి. సిహెచ్, ఎల్లయ్య, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# బాలకార్మికులను పనుల్లో పెట్టుకుంటే కఠిన చర్యలు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:



బాలకార్మికులను పనుల్లో పెట్టుకుంటే సంబంధిత యజమానులు, మేస్త్రీలు, పరిశ్రమల సూపర్‌వైజర్లపై కఠినమైన చర్యలు తీసుకుంటామని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, రెవెన్యూ అదనపు కలెక్టర్ భాస్కర్ రావు హెచ్చరించారు. బుధవారం జిల్లా కేంద్రంలోని మినీ మీటింగ్ హాల్‌లో బాలకార్మిక వ్యవస్థ నిర్మూలన లక్ష్యంగా చేపట్టిన ఆపరేషన్ స్మైల్ సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్‌తో పాటు అడిషనల్ డీసీపీ లక్ష్మీనారాయణ, జిల్లా సంక్షేమ అధికారి నర్సింహారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, 0 నుంచి 18 సంవత్సరాల లోపు పిల్లలను ఎక్కడైనా పనుల్లో పెట్టినా, వెట్టి చాకిరీ చేయించినా చట్టపరమైన చర్యలు తప్పవని స్పష్టం చేశారు. జనవరి నెల నుంచి ఇప్పటివరకు జిల్లాలో 97 మంది బాలకార్మిక పిల్లలను రెస్క్యూ చేసినట్లు తెలిపారు. ఆపరేషన్ ముస్కాన్, ఆపరేషన్ స్మైల్ కార్యక్రమాల్లో అధికారులు సమన్వయంతో పని చేయాలని, వృత్తిపరమైన బాధ్యతతో శ్రద్ధ చూపి పిల్లల జీవితాల్లో వెలుగులు నింపాలని సూచించారు. బాలల సంరక్షణకు సంబంధించి చైల్డ్ హెల్ప్‌లైన్ నంబర్ 1098కు సమాచారం ఇవ్వాలని, ఈ సేవలు 24 గంటలూ అందుబాటులో ఉంటాయని తెలిపారు. జిల్లాలో ఆపరేషన్ స్మైల్‌కు సంబంధించిన మూడు ప్రత్యేక బృందాలు పనిచేస్తున్నాయని, 18 సంవత్సరాల లోపు పిల్లలను పనుల్లో పెట్టుకున్నట్లయితే ఎఫ్ ఐ ఆర్ నమోదు చేసి యజమానిని ఏ1గా, మేస్త్రీని ఏ2గా, సంబంధిత పరిశ్రమల సూపర్‌వైజర్లను ఏ3గా కేసులు నమోదు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. అదేవిధంగా పరిశ్రమల యజమానులకు కౌన్సిలింగ్ నిర్వహించాలని, పరిశ్రమలు అధికంగా ఉన్న ప్రాంతాల్లో అంగన్‌వాడీ కేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిడబ్ల్యుసి జేజే బిస్టాఫ్ కమిటీ సభ్యులు, బి ఆర్ బి అనంతలక్ష్మీ, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మనోహర్, ఏ డి ప్రశాంత్ రెడ్డి, పోలీస్ శాఖ సిబ్బంది, ఎన్‌జీవో ప్రతినిధులు, చైల్డ్ హెల్ప్‌లైన్, సిసిఐసిబ్బంది, జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి

బీబీనగర్, జనవరి 21 ప్రభాతవార్త



:రోడ్డు ప్రమాదాల వల్ల అమూల్యమైన ప్రాణాలు కోల్పోతున్న నేపథ్యంలో ప్రతి వాహనదారుడు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని బీబీనగర్ సీఐ ప్రభాకర్ రెడ్డి సూచించారు. రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా హైదరాబాద్‌వరంగల్ టోల్ ప్లాజా సిబ్బంది, బీబీనగర్ పోలీసుల ఆధ్వర్యంలో వాహనదారులకు బుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. నాలుగు చక్రాల వాహనదారులు సీటు బెల్ట్ వినియోగించాలని సూచించారు. అతివేగంతో వాహనాలు నడపడం, మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం, మొబైల్ ఫోన్ ఉపయోగించడం ప్రమాదాలకు దారితీస్తుందని హెచ్చరించారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించడం వల్లే ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డుపై ప్రమాదానికి గురైన వారిని చూస్తే రోడ్డుపై అలాగే వదిలేయకుండా వెంటనే సమీప దవాఖానకు తరలించి చికిత్స అందేలా చూడాలని, ఆ సమాచారాన్ని వెంటనే పోలీసులకు తెలియజేయాలని సూచించారు. గాయపడిన వారిని 'గోల్డెన్ అవర్'లో అంటే గంటలోపే దవాఖానకు చేర్చితే ప్రాణాలు కాపాడవచ్చని ఆయన తెలిపారు. ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘిస్తే ప్రమాదాలే కాకుండా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి వాహనదారుడు తన కుటుంబం, తన భవిష్యత్‌ను దృష్టిలో పెట్టుకుని భాద్యతాయుతంగా వాహనాలు నడపాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టోల్ ప్లాజా సిబ్బంది, పోలీసు సిబ్బంది, వాహనదారులు పాల్గొన్నారు.

## మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్‌కు ముందే రుణమాఫీ అమలు చేయాలి



ఆత్మకూర్ (ఎం), జనవరి 21 ప్రభాతవార్త:

చేనేత రుణమాఫీ అమలులో ప్రభుత్వం నిర్లక్ష్యాన్ని వీడి, మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు ముందే చేనేత కార్మికుల ఖాతాల్లో రుణమాఫీ నిధులను జమ చేయాలని చేనేత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం ఆత్మకూర్ (ఎం) మండలం రాఘవాపురం గ్రామంలో నిర్వహించిన చేనేత కార్మికుల సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం చేనేత రుణమాఫీ ప్రకటించి దాదాపు రెండేళ్లు గడుస్తున్నా ఇప్పటికీ పూర్తిస్థాయిలో అమలు చేయకపోవడంతో చేనేత కార్మికులు అనేక ఉద్యమాలు చేపట్టాల్సి వచ్చిందన్నారు. కార్మికుల పోరాటాల ఫలితంగా స్పందించిన ప్రభుత్వం రూ.33 కోట్లను విడుదల చేసి, అవి జిల్లా చేనేత కార్యాలయానికి చేరినట్లు అధికారులు ప్రకటించారని తెలిపారు. అయితే స్థానిక సంస్థల ఎన్నికల కోడ్ కారణంగా జాప్యం జరిగినప్పటికీ, ఆ తరువాత కూడా రుణమాఫీ అమలు కాకపోవడం దురదృష్టకరమన్నారు. పూర్తి నిధులు విడుదలైతేనే రుణమాఫీ అమలు అవుతుందని అధికారులు చెప్పడంతో మళ్లీ కార్మికులు ఉద్యమ బాట పట్టి, పోచంపల్లి వంటి కేంద్రాల్లో దీక్షలు చేపట్టారని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం దిగివచ్చి రూ.16 కోట్ల 27 లక్షలు విడుదల చేస్తూ జీఓ జారీ చేసినప్పటికీ, ఇప్పటికీ రుణమాఫీ అమలు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదిలా ఉండగా బ్యాంకు అధికారులు రుణాలు చెల్లించాలంటూ చేనేత కార్మికులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని విమర్శించారు. మున్సిపల్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైతే మళ్లీ రుణమాఫీ జాప్యం జరిగే అవకాశం ఉన్నందున, ఎలాంటి ఆలస్యం చేయకుండా వెంటనే రుణమాఫీకి సంబంధించిన నిధులను చేనేత కార్మికుల ఖాతాల్లో జమ చేయాలని ప్రభుత్వాన్ని గట్టిగా కోరారు. ఈ కార్యక్రమంలో చేనేత సహకార సంఘం కార్యదర్శి ముషం సత్యనారాయణ, చేనేత నాయకులు ముషం శ్రీనివాస్, చింతకింది సోమరాజు, ముషం స్వామి, ముషం వెంకటయ్య, కూరపాటి బిక్షపతి, ఎలగందుల అంబాదాస్, గుండు ఆనంద్, ముషం కవిత తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మకూరు మండల కేంద్రంలో కబడ్డీ డ్రా

ఆత్మకూరు(ఎం ) జనవరి 21 ప్రభాతవార్త :


మండల కేంద్రంలో ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం 2026లో భాగంగా నిర్వహించనున్న కబడ్డీ క్రీడలకు సంబంధించిన డ్రా కార్యక్రమం బుధవారం ఘనంగా జరిగింది. ఈ డ్రాను ఎంఈవో మహాదేవ రెడ్డి పీటీల సమక్షంలో, యువజన సంఘాల ప్రతినిధులు మరియు అఖిలపక్ష నాయకుల సమక్షంలో నిర్వహించారుకూరు గ్రామ సర్పంచ్ బిసు ధనలక్ష్మి చందర్ గౌడ్, ఉపసర్పంచ్ మజ్జిగ నరేష్, వార్డు సభ్యులు, బీజేపీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, బీఆర్ఎస్ మండల అధ్యక్షులు చందర్ గౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, మాజీ సర్పంచ్ జన్నాయికోడి నాగేష్, మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, బీజేపీ నాయకులు బొబ్బలి ఇంద్రారెడ్డి, బండారు సత్యనారాయణ, లోడి వెంకటయ్య గౌడ్, పరకాల రాంబాబు, బబ్బుల్ లింగం, నేతాజీ యువజన మండల అధ్యక్షులు దొంతర బోయిన మురళీకృష్ణ, శివాజీ యువజన మండలి ప్రధాన కార్యదర్శి తొండల అనిల్, సీపీఐ గ్రామ శాఖ అధ్యక్షులు మజ్జిగ నరసయ్య, సీపీఎం గ్రామ శాఖ అధ్యక్షులు రాచమల్ల సత్తయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు పోతగాని మల్లేష్, యువజన నాయకులు గుండె గాని కిరణ్, బండారు సాయి, ఎలేందర్, సుభాష్, లోడి ప్రదీప్, కందడి మధు, భరత్ తదితరులు పాల్గొన్నారు.



# భువనగిరి వార్త

## ఘనంగా మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాలు

రామన్నపేట, జనవరి 21 ప్రభాతవార్త



మండలంలోని సిరిపురం గ్రామంలో ఉన్న శ్రీ మార్కండేయ స్వామి జయంతి ఉత్సవాల సందర్భంగా పలువురు బుధవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవాలయ కమిటీ చైర్మన్ రాపోలు విశ్వనాథం, ఈ సర్పంచ్ అప్పం లక్ష్మీనరసులు మాట్లాడుతూ ఆలయ విశిష్టతను వివరించారు. ఈ కార్యక్రమంలో మిర్యాల భాస్కర్ ,గుండు రాములు, పున్న వెంకటేశం ,మూడు దుడ్ల అనుష రమేష్, అది ఎంపిటిసి బడుగు రమేష్, పద్మశాలి సంఘం అధ్యక్షులు జిల్లా శ్రీనివాసులు, వార్డు సభ్యులు పున్న వెంకటేశం, సంగిశెట్టి మహేష్, శివాలయం చైర్మన్ రాపోలు రమేష్ జిల్లా లక్ష్మీనారాయణ, మృత్యుంజయ తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ బుర్రి బాలచందర్ గౌడ్ కు ఘన సన్మానం



బీబీనగర్, జనవరి 21 ప్రభాతవార్త

:మండలంలోని పడమటిసోమారం గ్రామానికి చెందిన కేంబ్రిడ్జ్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ డైరెక్టర్ డాక్టర్ బుర్రి బాలచందర్ గౌడ్ కు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని వైయస్సార్ కడప జిల్లాలో అరుదైన గౌరవం దక్కింది. జమ్మలమడుగు మండలం ఆదర్శ గ్రామమైన యస్ ఉప్పలపాడు గ్రామంలో కేంబ్రిడ్జ్ ఇన్ఫ్రా ప్రాజెక్ట్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విఎం కమ్యూనిటీ హాల్ ఏర్పాటులో తనదైన పాత్ర పోషించి నిర్ణీత గడువు లోపు పూర్తి చేసి అధికారుల మనుసు గెలుచుకున్నరు. హాల్ ప్రారంభోత్సవం లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఐఏఎస్ అధికారి కె. విజయానంద్ బుర్రి బాలచందర్ గౌడ్ చేసిన పనితీరును గుర్తించి ఆయనను శాలువతో ఘనంగా సన్మానించి జ్ఞాపికలను అందజేసి అభినందించారు. ఈ సందర్భంగా బుర్రి బాలచందర్ గౌడ్ మాట్లాడుతూ ఈ అవకాశం కల్పించిన శ్రీనివాస్ రెడ్డి తోపాటు ఐఏఎస్ అధికారి విజయానంద్ కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు

## గురుకులాలో ప్రవేశ పరీక్షకు అవగాహన సదస్సు

బీబీనగర్, జనవరి 21 ప్రభాతవార్త:

2026 27 విద్యా సంవత్సరానికి 5వ తరగతి ఉమ్మడి ప్రవేశ పరీక్షకు ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకోవడానికి బుధవారం బీబీనగర్ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల కళాశాల బృందం సర్పంచ్ పంజాల శ్రీనివాస్ గౌడ్, వార్డ్ సభ్యులతో కలిసి అవగాహన సదస్సులు నివసించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఎస్. రూప మాట్లాడుతూ ఈ అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు భారతి, స్వరూప, శిల్ప, గిరిజ తదితరులు పాల్గొన్నారు.



## సబ్ రిజిస్టర్ కార్యాలయాన్ని వేరేచోటికి మార్చాలని... ఎన్ఎస్పీ ఉద్యోగుల ఆందోళన

మిర్యాలగూడ, జనవరి 21 ప్రభాతవార్త

ఎన్ఎస్పీ క్యాంప్ ఆస్తులను కాపాడాలని, కూలిపోతున్న ఆఫీసులకు కొత్త భవనాలు ఏర్పాటు చేయాలని ఎన్ఎస్పీ అధికారులు, ఉద్యోగస్తులు ఎన్ఎస్పీ అతిథి గృహం నుంచి ఎన్ఎస్పీ డీఈ కార్యాలయం వరకు ర్యాలి నిర్వహించి ప్రదర్శన కార్యక్రమం చేపట్టి క్వార్టర్ వద్ద బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎస్పీ కార్యాలయం శిధిలావస్థకు చేరుకోవడంతో మార్పిడి కోసం 14102025న సబ్ డివిజన్ కార్యాలయం కోసం అనుమతి ఇవ్వడంతో డీఈ కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఇదే కార్యాలయాన్ని సబ్ కార్యాలయానికి కేటాయిస్తూ ఉత్తర్వులు ఇవ్వడంతో డీఈ కార్యాలయంలో ఉన్న సామాగ్రిని బయటవేసి వారి కార్యాలయానికి సంబంధించిన ఫర్నిచర్ ఏర్పాటు చేయడం శోషనీయమన్నారు తక్షణమే రిజిస్టర్ ఆఫీసును వేరే చోటుకు మార్చి డీఈ కార్యాలయం కొనసాగేలా ఉన్నతాధికారులు చొరవ తీసుకోవాలని కోరారు. ఎన్ఎస్పీ ఎస్ఈ సందర్శన....రెండు శాఖల మధ్య నెలకొన్న వివాదాన్ని తెలుసుకొని బుధవారం ఎన్ఎస్పీ ఎస్ఈ మల్లికార్జున్ రావు కార్యాలయానికి



చేరుకొని ఎవరు పర్మీషన్ ఇచ్చారని అడగడం జరిగింది. దీంతో కలెక్టర్ ఆదేశాలు ఉన్నట్లు సబ్ రిజిస్ట్రార్ చెప్పడంతో ప్రస్తుతం నడుస్తున్న ఆఫీసులో మీకెలా పర్మీషన్ ఇచ్చారని నిలదీశారు. కనీసం ఉన్నతాధికారులనైనా సంప్రదించాలని, దౌర్జన్యంగా వచ్చి మా కార్యాలయ సిబ్బందిని, సామాగ్రిని బయట వేయడం సరికాదని అన్నారు. ఎన్ఎస్పీ ఆస్తులపై పూర్తి హక్కు డిపార్ట్మెంట్కు ఉంటుందని, ఏదైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని పరిశీలించి కేటాయించడం జరుగుతుందన్నారు. ఇట్టి విషయంపై ఈఎన్సీ ఫిర్యాదు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఆనంతరం వారి ఆదేశానుసారం తగు చర్యలు తీసుకుంటామన్నారు.




## గర్భకోశ వ్యాధుల నివారణకు చికిత్స శిభిరం

మాడుగులపల్లి, జనవరి 21 ప్రభాత వార్త




పశువులలో గర్భకోశ వ్యాధుల నివారణకు ఉచిత చికిత్స శిభిరాన్ని మండలం లోని,కొత్త గూడెం గ్రామంలో బుధవారం ఏర్పాటు చేసినట్లు మండల పశు వైద్యాధికారి వినయ్ కుమార్ తెలిపారు.ఈ ఉచిత శిభిరానికి ముఖ్య అతిధిగా సర్పంచ్ గడ్డం పద్మ ప్రభాకర్ రెడ్డి, హాజరై కార్యక్రమాన్ని ప్రారంభించగా,32 గేదెలకు, గర్భ కోశ చికిత్స లు, 40 దూడలకు నట్టల నివారణకు మందులను అందచేసినట్లు అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఉప సర్పంచ్ సింగం పరమేష్,పాడి రైతులు శివ లింగం,రాజు,హరీష్ రెడ్డి,వెంకన్న,లింగ స్వామి సిబ్బంది శ్రీలత,తదితరులున్నారు.

## మిర్యాలగూడ తహసీల్దార్ గా శ్రీనివాసులు బాధ్యతల స్వీకరణ



మిర్యాలగూడ, జనవరి 21, ప్రభాత వార్త:

మిర్యాలగూడ తహసీల్దార్ గా పి. శ్రీనివాసులు బుధవారం బాధ్యతలు స్వీకరించారు. గుర్రంపోడు మండల తహసీల్దార్ గా పని చేస్తున్న శ్రీనివాసులును మిర్యాలగూడకు బదిలీ చేస్తూ జిల్లా కలెక్టర్ ఉత్తర్వులు జారీ చేశారు. బాధ్యతలు స్వీకరించిన తహసీల్దార్ ఉద్యోగ సిబ్బంది సహకారంతో సత్వర పౌర సేవలు అందించేందుకు కృషి చేస్తానని అన్నారు. మర్యాదపూర్వకంగా తాసిల్దార్ కు పుష్పగుచ్ఛాన్ని డిప్యూటీ తాసిల్దార్ ప్రవీణ్ కుమార్, ఆర్ ఐ లు రాగూర్ రామకృష్ణ, కృష్ణయ్య, సీనియర్ అసిస్టెంట్ కల్పన, సిబ్బంది అందజేసి స్వాగతం పలికారు.

## సాఫ్ట్‌బాల్ పోటీల పరిశీలకుడిగా పీడీ ఆర్. వీరేశం

బొమ్మలరామారం జనవరి 21 ప్రభాతవార్త

:నిజామాబాద్ జిల్లాలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, కమ్మరపల్లి నందు ఈ నెల 21 నుంచి 23 వరకు జరగనున్న స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-17 బాల బాలికల విభాగ 69వ రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ చాంపియన్‌షిప్ కు, యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం జడ్పీహెచ్ఎస్ జలాల్పూర్ పాఠశాలకు చెందిన ఫిజికల్ డైరెక్టర్ ఆర్. వీరేశం ను బాలుర విభాగ పరిశీలకుడిగా నియమించారు.ఈ మేరకు రాష్ట్ర స్కూల్ గేమ్స్



ఫెడరేషన్ కార్యదర్శి ఉషారాణి నియామక ఉత్తర్వులు జారీ చేశారు. వీరేశం సాఫ్ట్‌బాల్ క్రీడలో 15 సంవత్సరాలకు పైగా అనుభవం కలిగివున్నారు సీనియర్ సాఫ్ట్‌బాల్ క్రీడాకారుడిగా జాతీయ, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొనడమే కాకుండా, జాతీయస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీల్లో పాల్గొని రాష్ట్ర జట్టుకు కోచ్‌గా కూడా సేవలందించారు.వీరేశం నియామకంపై జిల్లా ఎస్‌జీఎఫ్ సెక్రటరీ కందాడి దశరథ రెడ్డి , టీ.జి.పేట యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మల్లేశం , పేటా టీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు కృష్ణమూర్తి అలాగే పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం హర్షం వ్యక్తం చేశారు.

## పుల్లాయిగూడెం మహిళా సంఘం భవనానికి పిజిజిఆర్ స్థలం విరాళం



ఆత్మకూరు (ఎం )జనవరి 21 ప్రభాతవార్త

:పుల్లాయిగూడెం గ్రామ పంచాయతీలో మహిళా సంఘం భవన నిర్మాణానికి ఎదురైన స్థల సమస్యకు పరిష్కారం లభించింది. గ్రామానికి మహిళా సంఘం భవనం మంజూరైనప్పటికీ, తగిన ప్రభుత్వ స్థలం అందుబాటులో లేకపోవడంతో భవన నిర్మాణం నిలిచిపోయింది.ఈ విషయాన్ని గమనించిన ప్రస్తుత సర్పంచ్ నరాల రామలింగయ్య, ఉపసర్పంచ్ తండ రమేష్, వీఓఏ జిడిమల్ల సునీత, మహిళా సంఘం అధ్యక్షురాలు ఆవుల పద్మ, సభ్యులు బండారు సరోజన, బండారు సత్తమ్మ, అంతిరెడ్డి వజ్రమ్మ, బత్తినిపులమ్మ, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్, గ్రామస్తులు బండి ఉప్పలయ్య గౌడ్ తదితరులు కలిసి మన ఊరి మాజీ సర్పంచ్ పెసరు గిరిజా గోపాల్ రెడ్డి ని సంప్రదించి మహిళా సంఘం భవనానికి స్థలం కావాలని కోరారు.గ్రామ అభివృద్ధిపై ఉన్న మక్కువతో గిరిజా గోపాల్ రెడ్డి వెంటనే స్పందించి, తన ఇంటి పక్కనే ఉన్న విలువైన సొంత ఖాళీ స్థలాన్ని మహిళా సంఘం భవన నిర్మాణానికి విరాళంగా ఇవ్వడానికి అంగీకరించారు. తమ తల్లిదండ్రుల జ్ఞాపకార్థం, వారి పేరును ఈ భవనానికి పెట్టాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు.సొంత భూమిని గ్రామ అభివృద్ధి కోసం విరాళంగా ఇచ్చిన పెసరు గిరిజా గోపాల్ రెడ్డికి గ్రామస్తులు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఈ భవనం అందుబాటులోకి వస్తే గ్రామంలోని మహిళల అభ్యున్నతికి, సమావేశాలు, స్వయం సహాయక కార్యక్రమాలకు ఎంతో దోహదపడుతుందని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.నిస్వార్థంగా స్పందించిన మాజీ సర్పంచ్ పెసరు గిరిజా గోపాల్ రెడ్డి కుటుంబ సభ్యులకు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## డిపో మేనేజర్ ని కలిసిన దాసరి తిరుమలేష్

మోత్కూర్ జనవరి 21 ప్రభాతవార్త

యాదగిరిగుట్ట ఆర్టీసీ డిపో మేనేజర్ ను బి ఆర్ఎస్ జిల్లా నాయకులుదాసరి తిరుమలేష్ కలిసి మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలోని రాజన్నగూడెం లో బస్ స్టాప్ లేకపోవడంతో గ్రామ వాసులు విద్యార్థులు వృద్ధులు వికలాంగులు తోపాటు చాలా మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని వెంటనే బస్సులు రాజన్నగూడెంలో ఆగేవిదంగా తగు చర్యలు తీసుకోవాలని కోరినట్లు దాసరి తిరుమలేష్



ప్రభాత వార్తకు తెలిపారు. సానుకూలంగా స్పందించి గుట్ట డిపో మేనేజర్ బస్సు లు ఆపే విదంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందని అనంతరం తొర్రూర్ డిపో మేనేజర్ గారితో కూడా తమ పరిధి బస్సు లు ఆపేవిదంగా చూడాలని కోరినామని సానుకూలంగా స్పందిన మేనేజర్ త్వరలో బస్సు లు ఆపేవిదంగా బస్సు స్టాప్ ఏర్పాటు చేస్తానని హామీ ఇవ్వడం జరిగిందని తెలిపారు.

## రిటైర్డ్ ఐఏఎస్ డాక్టర్ ఏ.శరత్ టీటీడీ జేఈఓగా నియామకం

మిర్యాలగూడ, జనవరి 21ప్రభాతవార్త



తెలంగాణ రాష్ట్రంలోని ఉమ్మడి నల్గొండ జిల్లా దామరచర్ల మండలం కొండ్రపోల్ సమీప ంలో గల పార్లునాయక్ తండకు చెందిన రిటైర్డ్ ఐఎఎస్ డాక్టర్ ఏ. శరత్ ను తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) విద్యా వైద్యం, విభాగాల జాయింట్ ఎగ్జిక్యూటివ్ అధికారి (జేఈఓ) గా నియమిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి విజయనంద్ ఈనెల 20న జీవో జారీ చేశారు. బాధ్యతలు చేపట్టిన నాటి నుంచి ఒక ఏడాది పాటు పదవిలో కొనసాగనున్నారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శిగా పనిచేస్తూ డాక్టర్ శరత్ జూలై నెలలో రిటైర్ అయ్యారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 19 ఆగస్టు 2025 న తెలంగాణ పునరుత్పాదక ఇంధన వనరుల అభివృద్ది కార్పొరేషన్ (తెలంగాణ రెనువబుల్ ఎనర్జీ డెవలప్ మెంట్ కార్పొరేషన్ లిమిటెడ్) చైర్మన్ గా నియమించారు. తెలంగాణ రాష్ట్రం 2005 బ్యాచ్ ఐఏఎస్ అధికారి అయిన డాక్టర్ శరత్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబుకు అత్యంత సన్నిహితంగా మెలిగిన అధికారులలో ఒకరుగా పేరుపొందారు. డాక్టర్ శరత్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం లో (కుప్పం అర్బన్ డెవలప్ మెంట్ అథారిటీ) కాడ ప్రత్యేక అధికారిగా పనిచేశారు. టీటీడీ జేఈఓగా డాక్టర్ ఏ శరత్ నియామకం కావడం పట్ల ఉమ్మడి నల్గొండ జిల్లా గిరిజన అధికారులు ప్రజాప్రతినిధులు, జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు సీతారాం నాయక్, బంజారా ఉద్యోగుల సంఘం రాష్ట్ర కన్వీనర్ మాలోత్ దశరథ్ నాయక్, మాజీ సర్పంచ్ ఆనంద్ నాయక్, న్యాయవాది శ్రీధర్ గౌడ్, కే మాత్ర నాయక్, జైత్రం నాయక్, మహేందర్ నాయక్, డాక్టర్ జితేందర్ నాయక్, నాయకులు శశిధర్ నాయక్ తో పాటు పలువురు హర్షం వ్యక్తం చేసి అభినందనలు తెలియజేశారు.

# ఉత్తమ్ జీ సైదన్నకు వరాలు ఏవి

**పాలకవీడు జనవరి 20, ప్రభాతవార్త**

రెండు తెలుగు రాష్ట్రాల్లోని కులమతాలకు అతీతంగా వెలసిన ప్రసిద్ధి గాంచిన జాన్ పహాడ్ దర్గా ఈ దర్గాకు సుమారు 400, ఏళ్ళ చరిత్ర కలిగి ఉన్న జాన్ పహాడ్ దర్గా ఈ పరిసర ప్రాంత పూర్వీకుల చెప్పిన మాటలలో ఒకప్పుడు ఈ ప్రాంతం అంత పెద్ద దండకారుణ్యం పక్కనే ఉన్న కృష్ణనది ఒడ్డున ఉన్న గుంటూరు జిల్లా రామాపురం గ్రామ వాసి వేముల శేషారెడ్డికి ఈ, ప్రాంతంలో బాబా సమాధులు కలలో కనిపించి ని యొక్క తప్పిపోయిన ఆవుల మంద నీకు దొరుకుతాయి పలాన దగ్గరికి వెళ్లి చూడు అక్కడ నిను ఉంటాను నాకు గుడి కట్టించు అని సైదులు బాబా చెప్పినట్లు చరిత్ర చెప్తుంది అప్పటినుండి ఈ, దర్గా జనారణ్యంలో కలిసి పోయింది ఇక్కడ ప్రతి సంవత్సరం జనవరి సంక్రాంతి పండుగ తరువాత ఉర్సు (గంధం) ఉత్సవాలు జరుగుతాయి ఈ ఉత్సవాలకు సుమారు రెండు లక్షల మంది భక్తులు వస్తారు. ప్రతి సంవత్సరం జనవరి నెలలో జరిగే ఉర్సు ఉత్సవాలకు వక్ఫ్ బోర్డు అధికారులు కొన్ని అరకొర నిధులతో తూతూ మంత్రంగా ఉత్సవాలు జరుపుతారు కనీసం సంవత్సరానికి ఒకసారైనా కోటిరూపాయలు, ఖర్చు పెట్టీ ప్రతి సంవత్సరం ఉర్సు ఉత్సవాలు అంగరంగ వైభవంగా చెయ్యాలని భక్తులు కోరుకుంటున్నారు. ఈ దర్గాకు వచ్చిన భక్తులు ఇక్కడే ఉన్న సఫాయి బావి నీళ్ళతో స్నానమాచరించి సైదులు బాబుకు డప్పు వాయిద్యాలతో మేళతాళాలతో జెండాలు పట్టుకొని



దర్గా చుట్టూ మూడు సార్లు ప్రదక్షిణ చేసి గంధం ధట్టీలు తలనీలాలు, పాలపొంగళ్ళు, పొట్టేళ్లు, మేకపోతులు,,కోళ్ళు, కోసి మొక్కులు తీర్చుకుంటారు. కాని ఇక్కడ ప్రతి రోజు ప్రతి శుక్రవారం అధిక సంఖ్యలో భక్తులువస్తారు ఇక్కడ సరైన వసతులు లేకపోవడంతో భక్తులు అసౌకర్యానీకి గురవుతున్నారు. ఈ దర్గా హుజుర్ నగర్ నియోజకవర్గంలో ఉంది ఇక్కడ నుండి అత్యధిక సార్లు ఎమ్మెల్యే గా యంపి,గా రాష్ట మంత్రిగా ప్రాతినిధ్యం వహించిన ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రి వర్యులు వచ్చిన తర్వాత కొంత మేర అభివృద్ధి జరిగింది. కానీ దర్గా వద్ద పూర్తి సౌకర్యాలతో ఉత్తమ్ కుమార్ రెడ్డి మంత్రి వర్యులు దర్గాను అభివృద్ధి చెయ్యాలని జాన్ పహాడ్ దర్గాను పర్యాటక కేంద్రంగా మార్చాలని ఇటు భక్తులు గ్రామ ప్రజలు ప్రజాప్రతినిధులు కోరుకుంటున్నారు.




# వికలాంగులకు ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపులో ప్రాధాన్యత ఇవ్వాలి

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 21,ప్రభాత వార్త:**



హుజూర్ నగర్ పట్టణ శివారులో రామ స్వామి గట్టు వద్ద నిర్మించి న సింగిల్ బెడ్ రూమ్ ఇందిరమ్మ ఇళ్ల మంజూరు లో భాగం గా వికలాంగులకు ప్రభుత్వం అంది స్తున్న 5 శాతం రిజర్వేషన్లు ప్రకారం ఇందిరమ్మ ఇళ్ల మంజూ రు లో ప్రాధాన్యత ఇవ్వాలని పట్టణ వికలాంగుల హక్కుల పోరాట సమితి ( విహెచ్ పి ఎస్ ) నాయ కులు కోరారు. బుధవారం విహెచ్పిఎస్ ఆధ్వర్యంలో తహసీల్దార్ బండ కవిత కి వినతి పత్రం అందించా రు ఈ సందర్భంగా తహసిల్దార్ బండ కవిత మాట్లాడుతూ అర్హత కలిగిన వికలాంగులకు ఇందిరమ్మ ఇళ్లు అందించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు. చెప్పారు. ఈ కార్య క్రమంలో పట్టణ వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు పోనుగుపాటి లక్ష్మణ్ రావు, బంటు పుల్లయ్య, కాలం శ్రీనివాస రావు,ఇసాక్ పిచ్చయ్య, వీరకు మారి, ప్రశాంతి, భాస్కర్, విజ య్ బాబు.పాల్గొన్నారు.

# రిజర్వేషన్ అనేది బీసీ సామాజిక హక్కు

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 21,ప్రభాత వార్త:**

చట్ట సభలు, స్థానిక సంస్థల ఎన్నికల్లోనూ విద్యా ఉద్యోగ ఉపాధి రంగాల్లో బీసీల రిజర్వే షన్ అనేది మా సామాజిక హక్కు అని బీసీ హక్కుల సాధ న సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు స్పష్టం చేశారు. బుధవారం ఆయన హుజూర్ నగర్ లోని బీసీ హక్కు ల సాధన సమితి కార్యాలయం లో విడుదల చేసిన పత్రిక ప్రకట నలో మాట్లాడుతూ ఎనిమిది దశాబ్దాలుగా బీసీలు అనేక విధాలుగా వివక్షతకు గురవు తున్నారని బీసీల మధ్య ఐకమత్యం లేకపోవడం వల్ల ఏడు శాతం ఉన్న అగ్రవర్ణాల చేతిలో 93 బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీ వర్గాలు బానిసలుగా చేసి పాలన చేసే పరిస్థితి నెల కొందని అన్నారు. దేశంలోని సంపద అంతా ఒక వర్గం చేతి లోనే ఉన్నదని మెజారిటీ ప్రజ లైన బీసీ ఎస్సీ ఎస్టీ మైనారిటీలు ఓట్లు వేసే యంత్రాలుగా



మాత్ర మే మారుతున్నారని వారిని అలాగే చూస్తున్నా రని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర, కేంద్ర మంత్రి వర్గాల్లో లోనూ బీసీలకు 42 నుంచి 50 వరకు రిజర్వేష న్లు కల్పించాల్సి ఉన్నప్పటికీ అలా జరగడం లేదని అలాగే ముఖ్యమైన మంత్రి పదవులను అగ్రవర్ణాల వారే అను భవిస్తున్నా రని అన్నారు. ఈ దేశంలోని భూములు, పరిశ్రమలు, సంపద అంతా వారి గుప్పెట్లోనే ఉన్నా యని ఇప్పటి కైనా బీసీలకు ద్రోహం చేస్తున్న ఒక జాతీయ పార్టీకి వ్యతిరేకంగా మోనం వీడి పిడికిలెత్తి ఉద్యమించాలని ఆయన కోరారు. బీసీ వర్గం లోని అన్ని కులాలు ఏకమై రాజ్యాధి కార సాధన కోసం, న్యాయపర మైన రిజర్వేషన్ల అమలు కోసం పోరాడాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు

# మేళ్ళచెరువు శ్రీస్వయంభుకు 6లక్షల 65వేలు రాబడి

**మేళ్ళచెరువు జనవరి 21 ప్రభాతవార్త:**



స్థానిక శ్రీఇష్టకామేశ్వరీ సమేత శ్రీస్వయంభుశంభులింగేశ్వర స్వామివారి ఆలయ ప్రాంగణములో బుధవారం మహాశివరాత్రి కళ్యాణమహోత్సవ బ్రహ్మోత్సవముల 5రోజుల తిరునాళ్ళ జాతర కార్యక్రమాలలో ఆలయ ప్రాంగణములో కొబ్బరికాయలు, లడ్డూ ప్రసాదములు అమ్మకము చేయుటకు హక్కుపొంది బహిరంగవేలంపాట కార్యక్రమము జరిగింది. ఈ బహిరంగవేలములో కొబ్బరికాయలు అమ్ముకునే హక్కు పొందే పాటను 2లక్షల 85వేలకు నేరేడుచర్లకు చెందిన ఆవుల శ్రీనివాస్ దక్కించుకున్నారు. లడ్డూ, పులిహోర ప్రసాదములు అమ్ముకునే హక్కుపొందేపాటను 3లక్షల 40 వేలుకు జాన్పాహడ్కు చెందిన బాణావత్ వెంకటి దక్కించుకున్నారు. కొబ్బరిచిప్పలు సేకరించుకునే హక్కుపొందే పాటను 40వేలకు జాన్పహడ్కు చెందిన పల్లి నాగేశ్వరరావు దక్కించుకున్నారు. మొత్తంమీద దేవా లయమునకు 6లక్షల 65వేలు రాబడి వచ్చింది. ఈ కార్యక్రమాలలో పెండ్లి లచ్చయ్య, కార్యనిర్వహణాధికారి నాగేళ్ళ శంభిరెడ్డి, చలపతి, కొంకపాక శివవిష్ణువర్చన శర్మ, శివధనుంజయశర్మ, కూర్రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి తో పాటు పలువురు పాల్గొన్నారు.

# ఘనంగా గణపతి హోమములు,అర్చనలు

**మేళ్ళచెరువు జనవరి 21 ప్రభాతవార్త:**



స్థానిక అరకల గణపతిస్వామి ఆలయంలో, శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభు లింగేశ్వరస్వామి ఆల యములో, సువర్ణకాలనీలో వేంచేసి యున్న శ్రీవిఘ్నేశ్వరస్వామి ఆలయములో బుధవారం సందర్భ ముగా గణపతిహోమములు, అష్టోత్తరశత నామార్చనలు, అభిషేక ములు, హారతులు, దైవనామస్మరన భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో నాగెళ్ళ శంభిరెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయ శర్మ, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహానకృష్ణమాచార్యులు, నల్లాన్చక్రవర్తుల వెంకటప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# జాన్ పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలు ప్రారంభం



**పాలకవీడు జనవరి 21, ప్రభాతవార్త** పాలకవీడు మండలంలోని జాన్ పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలు నేటి నుంచి, ప్రారంభం కానున్నాయి. మొదట రోజు గురువారం రాత్రి గుసుల్ షరీఫ్ తో ప్రారంభం అయ్యి రెండవరోజు శుక్రవారం ఉదయం, సందల్ ఖానా ముజావర్ మొహి యుద్దీన్ ఇంటి నుంచి 10,గంటలకు, పవిత్ర గంధం తో జాన్ పహాడ్ బయల్దేరి పురవీధుల్లో తిరిగి మధ్యాహ్నం 2, గంటలకు దర్గాకు చేరుకొని గంధాన్ని బాబా గారి సమాధులపై ఎక్కించటంతో గంధం మహోత్సవం ముగుస్తుంది మూడవరోజు శనివారం సాయంత్రం దీపారాధన చేసి ఫాతెహా ఇచ్చి భక్తులకు తీర్ధప్రసాదాలు పంచటంతో ఉర్సు ఉత్సవాలు ముగుస్తాయి. ఈ దర్గాకు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి కాకుండా ఇతర రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున భక్తులు వస్తుంటారు. ఇక్కడ కనీస సౌకర్యాలు లేక భక్తులు ఇబ్బందులు పడుతున్నాం అని ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం పట్టించుకొని పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించాలని, దర్గాను అభివృద్ధి చేయాలని గ్రామస్థులు ప్రజలు భక్తులు కోరుకుంటున్నారు.

# సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్షలు

**నేరేడుచర్ల జనవరి 21 ప్రభాతవార్త**

నేరేడుచర్ల లోని పీఎంశ్రీ జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో తెలంగాణ సాంఘికశాస్త్ర ఉపాధ్యాయఫోరమ్ ఆధ్వర్యంలో మండల స్థాయి పదవతరగతి విద్యార్థులకు సాంఘికశాస్త్ర ప్రతిభాపరీక్ష నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు బట్టు మధు ప్రశంసా పత్రాలు అందజేశారు ,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పబ్లిక్ పరీక్షలకు సమయం సమీపిస్తున్నందున విద్యార్థులుఎటువంటి ఒత్తిడి, భయాందోళనలకు గురికాకుండా సమయాన్ని సద్విని యోగపరచుకుంటూ పరీక్షలకు సన్నద్ధం కావాలని విద్యార్థులను ప్రోత్సహిస్తూ ప్రతిభపరీక్షలు నిర్వహిస్తున్న ఫోరంసంకల్పం అభినందనీయమన్నారు, ఈ పోటీ పరీక్షల్లో ఇంగ్లీష్ మీడియం విద్యార్థులు సిహెచ్ సౌమ్య దాచారం, కే రేణుక దిర్శించర్ల, టీ గోపీచంద్ నేరేడుచ ర్లతెలుగు మీడియం నుండి బి ఉష మేడారం, కె నేతన్య చింతకుంట్ల, కే శ్రావ్యా నేరేడుచర్ల విద్యార్థులు ప్రతిభ కనపరచగా జిల్లాస్థాయి పోటీకి తెలియజేశారు ఈ కార్యక్రమములో సోషల్ ఫోరమ్ జిల్లా గౌరవ అధ్యక్షులు వై. జానయ్య, జై. శ్రీనివాస్, ఆర్. సత్యనారాయణ, కె. నాగార్జున రెడ్డి, కె. కృష్ణవేణి సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులుపాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# పి ఆర్.టి.యు టిఎస్ డైరీ ఆవిష్కరణ



**నేరేడుచర్ల జనవరి 21 ప్రభాతవార్త** నేరేడుచర్ల లో బుధవారంపి ఆర్ టి యు టి నూతన సంవత్సర డైరీ నీ మండల విద్యాధికారి పి సత్య నారాయణ రెడ్డి రాష్ట్ర ఆడిట్ కమిటీ వైస్ చైర్మన్ చల్లా ప్రభాకర్ రెడ్డిలు ఆవిష్కరించారు రెడ్డిఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు టీఎస్ మండల అధ్యక్షుడు యడవల్లి సత్యనారాయణ రెడ్డిగెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు బట్టు మధు మాలోతు బాలు పరశురాం రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు ఎం శ్రీనివాస్ రెడ్డి కే శ్రీనివాస్ రెడ్డి కే సైదులు మండల ప్రధాన కార్యదర్శి మాతంగి సైదులు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆర్ దీప్లా నాయక్ రాష్ట్ర కార్యదర్శి డి శ్రీనివాస్ జిల్లా అసోసియేట్ అధ్యక్షులు సిహెచ్ వెంకన్న జిల్లా ఉపాధ్యక్షులు కీసర ప్రసాద్ ఆర్ సత్యనారాయణ మండల అసోసియేట్ అధ్యక్షులు ఎం వెంకటరెడ్డి మండల కార్యదర్శి డి నాగయ్య మండల నాయకులు పి రవి జానకి రాములు అంజయ్య తదితరులు పాల్గొన్నారు

# బీసీలంతా ఐక్యం కావాలి: తీన్మార్ మల్లన్న

**తుర్కపల్లి ,జనవరి 21 ప్రభాతవార్త**

బీసీలంతా ఐక్యం కావాలని, బీసీ ,ఎస్సీ , ఎస్టీ ,రాజకీయ, ఆర్థిక సామాజిక వాట దక్కాలంటే తెలంగాణ రాజ్యాధికార పార్టీతోనే సాధ్యమని తెలంగాణ రాజ్యాధికార పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు ,ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న అన్నారు. బుధవారం తుర్కపల్లి మండలం ములకలపల్లి, సంగ్య తండా, రాంపూర్ తండా, బాబుల నాయక్ తండ ,పెద్ద తండా, రుస్తాపురం ,ధర్మారం, రామోజీ నాయక్ తండ ,గొల్లగూడెం, పల్లె పహాడ్ ,మోతి రామ్ తండా గ్రామాల్లో టీఆర్పి పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. 11 గ్రామాల్లో కలిపి 1500 మంది వివిధ పార్టీల నుండి టీఆర్పీ పార్టీలో తీన్మార్ మల్లన్న సమక్షంలో చేరారు .అనంతరం ధర్మారం గ్రామంలోని శ్రీ సాయిరామ కళ్యాణ వేదికలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో బీసీలకు న్యాయం జరగాలంటే టీఆర్పీ పార్టీతోనే సాధ్యమని అన్నారు. తుర్కపల్లి మండలంతో బీసీ శంఖారావాన్ని పూరించినట్లు అనంతరం నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో పార్టీ జెండాను ఆవిష్కరించి అనంతరం రాష్ట్రవ్యాప్తంగా పార్టీని విస్తరింప చేస్తామని అన్నారు. రాబోవు ఎంపీటీసీ, జెడ్పిటిసి, మున్సిపల్ ఎన్నికల్లో



టిఆర్పి పార్టీ తరఫున అభ్యర్థులను నిలబెట్టి గెలిపిస్తామని అన్నారు .ఈ భూమి మనది గువ్వ మనది అందరం కలిసి పంచుకొని తిందామని అన్నారు. తెలంగాణలో రాష్ట్రంలో ఎక్కడ నా కార్యకర్తకు ఏ కష్టం వచ్చినా ఆపద వచ్చిన ఆదుకుంటానని అన్నారు. పిఆర్పి పార్టీ కత్తెర గుర్తు వచ్చిందని ఆ గుర్తుని మర్చిపోవద్దని అన్నారు. తెలంగాణలో ఉన్న బీసీలందరూ ఐక్యం తోటి పోరాడి బీసీ ముఖ్యమంత్రిని చేసుకునే బాధ్యత మనందరిపైనే ఉందని అన్నారు. వెనుకబడిన తరగతుల వాళ్ళమేనని అన్నారు .బీసీలకు అన్యాయం జరుగుతుందని బీసీలందరం ఐక్యంగా ఉంటే బీసీ సీఎం ఎందుకు కాదని ఆ దమ్ము ధైర్యం మన పార్టీ వద్ద ఉందని అన్నారు. తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధికారంలోకి వస్తే 78 ఏళ్ల రెడ్డి, దొరల దోపిడీ పాలనాకు చరమగీతం పాడుతామని అన్నారు. గత 15 ఏళ్లలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు చేసింది ఏమీ లేదని ,ఈ రెండు సంవత్సరాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీల్లో పూర్తిగా విఫలమైందని, మహిళలకు 2500, వృద్ధాప్య పెన్షన్ 4000 ఇస్తామని మాట ఇచ్చి తప్పిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోవు కాలంలో ప్రజలు బుద్ధి చెప్పాలని అన్నారు .త్వరలో పార్టీ లక్ష్యాలను భవిష్యత్తు కార్యాచరణను రాష్ట్రవ్యాప్తంగా వివరిస్తూ కార్యకర్తల్లో నాయకుల్లో ఉత్సాహాన్ని నింపుతానని అన్నారు .ఈ కార్యక్రమంలో టిఆర్పి వర్కింగ్ ప్రెసిడెంట్ సూదగాని హరిశంకర్ గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎలబోయిన ఓదెలు యాదవ్ రాష్ట్ర కార్యదర్శి కొమ్ముల ప్రవీణ్ రాజ్ , ఆలేరు నియోజకవర్గ ఇన్చార్జ్ కొమ్మిరి శెట్టి నరసింహులు రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షుడు బొడ్డుపల్లి చంద్రశేఖర్, జిల్లా నాయకులు ధనావత్ బిక్కు నాయక్, పాంగల కిష్టయ్య, మోత్కుపల్లి రఘు, మహాదేవుని శ్రీనివాస్, కోడూరి కొమరయ్య, గంధం నాగరాజు,గోనె కృష్ణ, గుండెబోయిన కృష్ణమూర్తి , నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు




## ప్రభుత్వ విప్ చిత్రపటానికి పాలాభిషేకం..

**ఆలేరు, జనవరి 21, ప్రభాతవార్త:**



ఆలేరు మునిసిపాలిటీ నుండి బహదూర్ పేటను తొలగించి ప్రత్యేక గ్రామపంచాయతీగా ఏర్పాటు చేస్తామని ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య హామీ ఇవ్వడంతో బహదూర్ పేట గ్రామస్తులు బుధవారం ప్రభుత్వ విప్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు ఈ సందర్భంగా కాంటెస్ట్ కౌన్సిలర్ అంగడి ఆంజనేయులు మాట్లాడుతూ. గత ప్రభుత్వంలో గ్రామాన్ని విలీనం చేశారని కాంగ్రెస్ ప్రజా పాలనలో గ్రామాన్ని తిరిగి ఏర్పాటు చేసి అభివృద్ధి చేసుకుందామని తెలిపారు ఇందిరా మహిళా శక్తి ఆధ్వర్యంలో మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. బహదూర్ పెట గ్రామాన్ని ప్రత్యేక గ్రామపంచాయతీ గా ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని బహదూర్ పేట ప్రజలు ఆనందాన్ని వ్యక్తం చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ శాఖ అధ్యక్షులు వట్టిపల్లి శ్రీనివాస్, మాజి సర్పంచ్ కుళ్ళ నర్సింహులు, సిద్దులు, వట్టిపల్లి సిద్దిమల్లయ్య, రాజు, కుళ్ళ సాయిలు,సత్తయ్య, బుచ్చయ్య, జహంగీర్, ఉతా పవన్, ప్రకాష్, రాజేష్, వినయ్, తదితరులు పాల్గొన్నారు.

# భక్తి శ్రద్ధలతో శ్రీ భక్త మార్కండేయ జయంతి...

**రాజాపేట, జనవరి 21 ప్రభాతవార్త**

శ్రీ భక్త మార్కండేయ జయంతిని రాజాపేట మండల కేంద్రంలోని శ్రీ భక్త మార్కండేయ దేవస్థానంలో బుధవారం ఆలయ కమిటీ, శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం రాజాపేట ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సాయంత్రం గ్రామ ప్రధాన వీధులలో పల్లకి సేవతో భజన సంకీర్తనలు చేసి తమ భక్తిని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఉదయం ఆలయంలో భక్త మార్కండేయుడికి, శివుడికి, ఆంజనేయ స్వామికి ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. అనంతరం పద్మశాలి జెండా ఆవిష్కరణ, మార్కండేయ మహాముని జయంతి కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఈ సందర్భంగా పద్మశాలీలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు



నిర్వహించారు. కార్యక్రమం సందర్భంగా విచ్చేసిన భక్తులకు దాతల సహకారంతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి విరాళాలను అందజేసిన భక్తులకు ఆలయ కమిటీ ద్వారా శాలువాలతో ఘనంగా సత్కారాన్ని నిర్వహించారు. సాయంత్రం శ్రీ మార్కండేయ మహాముని పల్లకి సేవను గ్రామంలోని ప్రధాన వీధుల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తి పాటలు పాడుతూ భజనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి వైరాగ్యం చంద్రశేఖర్, పద్మశాలి సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆడెపు శ్రీశైలం, శ్రీ భక్త మార్కండేయ పద్మశాలి సంఘం రాజాపేట గౌరవ అధ్యక్షుడు ఆడెపు లక్ష్మీనారాయణ, అధ్యక్షులు చిన్నం వెంకటరమణ, ఉపాధ్యక్షులు బిర్రు బాలకిషన్, ఆడెపు రాజు, ప్రధాన కార్యదర్శి గొట్టిపాముల సాయికృష్ణ, సహాయ కార్యదర్శి గర్దాసు శ్రీశైలం, కోశాధికారి చుంచు నారాయణ, కమిటీ సభ్యులు పొట్టబత్తిని వెంకటేశం, నాయకులు ఆడెపు పాండరి, పొట్టబతిని నరేందర్, ఆడెపు గణేష్, శేఖర్, సకినాల లక్ష్మణ్, ఉపేందర్, శ్రీనివాసులు, చిరంజీవిలు, ఆడెపు రమేష్, వెంకన్న, ఉపేందర్, చిన్నం సంతోష్ కుమార్, సకినాల బిర్రు శ్రీనివాసులు, సురేష్ బాబు, సామల సురేష్, పొట్టబత్తిని చంద్రమోళి, గొట్టిపాముల వంశీకృష్ణ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దినోత్సవం



**రాజాపేట, జనవరి 21 ప్రభాతవా**

రాజాపేటలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో పట్టణ ఆర్యవైశ్య మహిళలు మంగళవారం రాత్రి ఆర్యవైశ్యుల కుల దైవం అయిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్స్నవ సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజా కార్యక్రమాలు మంత్రోచ్ఛారణలు చేయగా మహిళలు భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. శ్రీ అమ్మవారికి పూలమాల అలంకరణ, దీపారాధన, మంగళహారతి, శ్రీ లలితా సహస్ర పారాయణం, ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది. శ్రీ వాసవి అమ్మవారిని కొలుస్తూ ప్రత్యేక భక్తి గీతాలను ఆలపించారు.

# లక్ష్య సాధన కోసం ప్రతిభ పాటవ పరీక్షలు దోహదం : ఎంఈఓ

**రాజాపేట, జనవరి 21 ప్రభాతవార్త**

మండల స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభాపాటవ పోటీలు తెలంగాణ సాంఘిక శాస్త్రం ఫోరం ఆధ్వర్యంలో రాజాపేట మండల కేంద్రంలో మండల స్థాయి ప్రతిభాపాటవ పోటీలు బుధవారం నిర్వహించారు. ఈ పోటీలను ఉద్దేశించి మండల విద్యాశాఖ అధికారి చందా రమేష్ మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో ముందుకు వెళ్లేందుకు ఇటువంటి ప్రతిభాపాటవ పరీక్షలలో అందరు విద్యార్థులు పాల్గొనాలని దీని కోసం విద్యార్థిని విద్యార్థులను ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి అన్నారు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తడక రాజు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి సామాజిక శాస్త్రాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు, ఈ శాస్త్రం పోటీ పరీక్షలకు సిద్ధం కావడానికి చాలా అవసరం అన్నారు ,ఈ ప్రతిభాపాటవ పోటీలలో ఆంగ్ల మాధ్యమం నుండి ఎస్ .ఉమాదేవి ఎస్ఎస్ఎన్ఎమ్ జెడ్పిహెచ్ఎస్ రఘునాథపురం, ప్రథమ స్థానం బి.సాయి తేజ ఎస్.ఎస్.ఎన్.ఎమ్. జెడ్ పి హెచ్ ఎస్ రఘునాథపురం ద్వితీయ స్థానం, కే రిషిత జడ్పిహెచ్ఎస్ బాయ్స్ రాజపేట తృతీయ స్థానం, తెలుగు మాధ్యమం నుండి ఎస్ .అజయ్ జడ్పిహెచ్ఎస్ రాజాపేట ప్రథమ స్థానం, బి శ్రీకాంత్ జెడ్పిహెచ్ఎస్ రాజపేట ద్వితీయ స్థానం ,కార్తీక్ జడ్పిహెచ్ఎస్ రాజపేట తృతీయ స్థానంలో నిలిచారు ,వీరికి మండల విద్యాధికారి చందా రమేష్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తడక రాజు, విశ్రాంత ప్రధానోపాధ్యాయులు బూర్గు మహేందర్రెడ్డి లు బహుమతులు ప్రధానం చేసి అభినందించారు. ఈ కార్యక్రమంలో మండల సోషల్ ఫోరం ఇంచార్జ్ కె.సత్యనారాయణ , సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు జి .శ్రీనివాస్, జి రవళి ,ఎం నారాయణ ,సుశీల జయశీల, లెనిన్ తదితరులు పాల్గొన్నారు.

## టాలెంట్ టెస్టులో విద్యార్థులు ప్రతిభ

**తుర్కపల్లి ,జనవరి 21 ప్రభాతవార్త**

టాలెంట్ టెస్ట్ లో విద్యార్థులు చక్కని ప్రతిభ కనపరిచారని, సమాజ నిర్మాణంలో సాంఘిక శాస్త్రానికి బోధించే ఉపాధ్యాయులకు ముఖ్యపాత్ర ఉందని ఎంఈఓ మంజూషా రాణి అన్నారు. బుధవారం సోషల్ ఫోరం జిల్లా ఆధ్వర్యంలో మండల స్థాయి సాంఘిక శాస్త్ర టాలెంట్ టెస్టును తుర్కపల్లి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించారు.ఈ సందర్భంగా విజేతలు తెలుగు మీడియం మొదటి బహుమతి అక్షర జెడ్పిహెచ్ఎస్ వీరారెడ్డిపల్లి ,ద్వితీయ బహుమతి కార్తీక్ జెడ్పిహెచ్ఎస్ మాదాపూర్, తృతీయ బహుమతి లిఖిత్ కుమార్ జెడ్పిహెచ్ఎస్ వీరారెడ్డిపల్లి ,ఇంగ్లీష్ మీడియం మొదటి బహుమతి శశాంక్ జెడ్పిహెచ్ఎస్ దత్తాయపల్లి, ద్వితీయ బహుమతి అరుణ్ జెడ్ పి హెచ్ ఎస్ మాదాపురం ,తృతీయ బహుమతి మనిశ్వర్ జెడ్పిహెచ్ఎస్ దత్తాయి పల్లి లకు బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా స్థానిక ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాస్ మాట్లాడుతూ సాంఘిక శాస్త్ర అభ్యాసన భవిష్యత్తులో పోటీ పరీక్షలకు ఎంతో చక్కగా ఉపయోగపడుతుందని అన్నారు. ఈ టాలెంట్ టెస్ట్ ను మండలంలోని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు సుజాత, ప్రమీల, మధుకర్ ,అశోక్, విజయ్ కుమార్ ,దశరథ ,కవిత లు నిర్వహించారు. అనంతరం ఎంఈఓ ను సోషల్ ఫోరం తరపున సన్మానించారు

## చిన్న మేడారం వద్ద రోడ్డు పనులు ప్రారంభం

**రాజాపేట, జనవరి 21 ప్రభాతవార్త:**

రాజాపేట మండలం చిన్న మేడారం గద్దెల వద్ద ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య నిధులతో సిసి రోడ్డు మరమ్మత్తు పనులు బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మొదటగా సమ్మక్క సారలమ్మ గద్దెల వద్ద ప్రత్యేక పూజలను చేశారు. ఈ కార్యక్రమంలో రాజపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్, ఆలేరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ సిల్వేరు బాలరాజు గౌడ్, మీడియా ఇన్చార్జి ఇంజ నరేష్, కుర్రారం



ఉపసర్పంచి రావి కొండల్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఈ సందర్భంగా చిన్న మేడారం భక్తులు బీర్ల ఐలయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

## డిమార్ట్ ఉద్యోగులకు రోడ్డు భద్రత పట్ల అవగాహన

**సూర్యాపేట, జనవరి 21, ప్రభాతవార్త:**

అరైవ్ అలైవ్ రోడ్డు భద్రత మహా ఉద్యమం అవగాహన కార్యక్రమంలో భాగంగా పట్టణ పోలీసులు సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో డి మార్ట్ ఉద్యోగులకు, ఆటో డ్రైవర్లకు, ట్యాక్సి వాహనదారులకు రోడ్డు భద్రత, నియమనిబంధనల పట్ల అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పట్టణ ఇన్స్పెక్టర్ వెంకటయ్య మాట్లాడుతూ విధుల నిర్వహణ కోసం వచ్చే సిబ్బంది జాగ్రత్తగా గమ్యానికి చేరుకోవాలని రోడ్డు దాటే క్రమంలో నియమ నిబంధనలు పాటించాలని కోరారు. పిల్లలకు ఎట్టి పరిస్థితుల వాహనాలు ఇవ్వకూడదని సూచించారు. ప్రయాణ సమయంలో ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని కోరారు. కుటుంబ పెద్ద రోడ్డు ప్రమాదంలో మరణిస్తే ఆ కుటుంబం వీధిపాలవుతుందని అండ కోల్పోతుందని గుర్తు చేశారు. రోడ్డు



నియమ నిబంధనలు పాటిస్తామని వేగంగా వాహనాలు నడపమని హెల్మెట్ ధరిస్తామని పౌరుల బాధ్యతగా ఉంటామని ఉద్యోగులచే రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్ఐలు సాయిరాం, శివతేజ, మహేందర్, మహిళా ఎస్సై నీలిమ సిబ్బంది పాల్గొన్నారు

## దేశవ్యాప్తంగా క్రీడా సంస్కృతిని పెంపొందించడమే లక్ష్యం



**తుంగతుర్తి. జనవరి 21.ప్రభాతవార్త:**

క్రీడా సంస్కృతిని పెంపొందించడం లక్ష్యంగా ప్రధానమంత్రి సంసద్ క్రీడా మహోత్సవం నరేంద్ర మోడీ ప్రేరణతో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గ పరిధిలో ఓబిసి జాతీయ మోర్చా అధ్యక్షులు , రాజ్యసభ సభ్యులు డాక్టర్ లక్ష్మణ్ నాయకత్వంలో యువతలో క్రీడా స్ఫూర్తిని పెంపొందిస్తూ, ఆరోగ్యకరమైన సమాజ నిర్మాణానికి అడుగులు వేయడానికి క్రీడా మహోత్సవాలను నిర్వహిస్తున్నట్లు బిజెపి జిల్లా అధ్యక్షురాలు చర్ల శ్రీలత రెడ్డి తెలిపారు. బుధవారం మండల పరిధిలోని వెంపటి గ్రామంలో సంసద్ క్రీడా మహోత్సవంలో భాగంగా కబడ్డీ క్రీడలను తుంగతుర్తి నియోజకవర్గ ఇన్చార్జి కడియం రామచంద్రయ్య అధ్యక్షతన ఏర్పాటుచేసిన కార్యక్రమానికి జిల్లా అధ్యక్షురాలు చల్ల శీలత రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని క్రీడలు ప్రారంభించి మాట్లాడుతూ నేటి యువతలో కనిపిస్తున్న ఉత్సాహం క్రమశిక్షణ రేపటి వికసిత భారత్ కు అసలైన బలమని అన్నారు. కేవలం మైదానంలో పథకాలు గెలవడమే కాకుండా క్రీడల ద్వారా లభించే ఆత్మవిశ్వాసాన్ని జీవితంలోనూ విజయాలు సాధించేందుకు ఉపయోగించుకోవాలని యువతకు పిలుపునిచ్చారు. ఈ క్రీడా సంబరాలు గ్రామీణ స్థాయి క్రీడాకారులను వెలుగులోకి తీసుకురావడంలో కీలకపాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు. సంసద్ ఖేల్ మహోత్సవం అనేది కేవలం పోటీల వేదిక మాత్రమే కాదని, ఇది యువతలో టీం వర్క్, నాయకత్వ లక్షణాలను పెంపొందించే గొప్ప ఉద్యమని పేర్కొన్నారు. రానున్న రోజుల్లో ఒలంపిక్స్ కు ఆతిథ్యమిచ్చే దిశగా భారత్ అడుగులు వేస్తున్న తరుణంలో ఇలాంటి గ్రామీణ స్థాయి క్రీడా వేదికల ద్వారా వెలుగులోకి వచ్చే ప్రతిభావంతులే రేపటి భారత ఒలంపిక్ ఛాంపియన్లు అని వారు ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు, క్రీడల ఆర్గనైజర్ కంచర్ల నరసింహారెడ్డి, ఉప సర్పంచ్ దాసరి మంజుల ,రామచంద్రు, గుండగాని మల్లయ్య, వార్డు సభ్యులు పొన్నం యశోద రాములు, రైతు కిసాన్ జిల్లా అధ్యక్షులు గుండగాని అంజయ్య, అబ్బగాని ఎల్లయ్య, గుండ్ల సత్యనారాయణ, మాజీ సర్పంచులు తునికి సాయిలు, కొండగడుపుల నాగయ్య, బిజెపి పార్టీ యువజన నాయకులు చిర్ర దిలీప్, గుండగాని జంపయ్య, వడ్లకొండ భరత్, కొండగడుపుల ఎల్లయ్య, రామణ బోయిన కొమరయ్య, బిజెపి నాయకులు, కార్యకర్తలు, క్రీడాకారులు క్రీడాభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఉమ్మడి జిల్లా క్రికెట్ ఫైనల్‌లో సూర్యాపేట విజేత, అర్వపల్లి రన్నర్ అప్

**జాజిరెడ్డిగూడెం, జనవరి 21 (ప్రభాత వార్త):**

అర్వపల్లి గ్రామంలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్ ఫైనల్ మ్యాచ్‌లో సూర్యాపేట జట్టు అర్వపల్లి జట్టుపై ఘన విజయం సాధించి విజేతగా నిలవగా, అర్వపల్లి జట్టు రన్నర్ అప్‌గా, సీతారాంపురం జట్టు తృతీయ స్థానంలో నిలిచింది. . ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ క్రీడాకారులు మంచి నైపుణ్యం, టీమ్ వర్క్‌తో క్రమశిక్షణతో ఆటను ప్రదర్శించారని అభినందిస్తూ, ప్రతి సంవత్సరం ఇలాంటి టోర్నమెంట్లు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ మామిడి శ్రీను, వార్డు సభ్యులు నోముల కార్తీక్, మామిడి



మల్లేష్, మేడి సంపత్, లింగంపల్లి సైదులు, అంకిరెడ్డి ప్రవీణ్, మాతంగి సైదులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భైరబోయిన మహారాజ్, అలువాల వెంకట్ స్వామి, శ్రేష్ఠ షాపింగ్ మాల్ ఓనర్ పూల సైదులు, రాగి మహేష్, క్రికెట్ మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## 24న చలో కోదాడ కు వేలాది గా తరలిరండి

**మోతె, జనవరి 21 ప్రభాత వార్త..**

ఈనెల 24న కోదాడ నియోజకవర్గ కేంద్రంలో కర్ల రాజేష్ మృతి కి నిరసన గా బి ఆర్ ఎస్ పార్టి నిర్వహించనున్న బహిరంగ సభకు భారీ ఎత్తున నాయకులు, ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు తరలిరావాలని బీఆర్ఎస్ మోతె మండల అధ్యక్షుడు శీలం సైదులు యాదవ్ పిలుపునిచ్చారు. మండల పరిధిలోని మామిళ్లగూడెం గ్రామం ఏర్పాటుచేసిన ముఖ్య నాయకుల సమావేశం లో పాల్గొని మాట్లాడారు కర్ల రాజేష్ లాకప్ డెత్‌కు కారణమైన పోలీసులపై, ఇతర శాఖల అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జనవరి 24న ఉదయం 10 గంటలకు కోదాడలో నిర్వహించే నిరసన సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో జిల్లా పార్టీ నాయకులు ఏలూరు వెంకటేశ్వరరావు,



మండల నాయకులు మిక్కిలిని సతీష్, జిల్లపల్లి ముత్తయ్య, పల్స్ మల్సూర్, నవిలే రామకోటయ్య, శ్రీనివాస్‌రెడ్డి, మైనంపాటి ప్రభాకర్‌రెడ్డి, దేవారం సత్యనారాయణరెడ్డి, మాజీ ఎంపీటీసీ ఉపేందర్, సర్పంచులు మూడు నాగేష్, యాతాకుల విజయలక్ష్మి మ నాగయ్య, అక్కినపల్లి శ్రీరాములు, ఇంద్రాల సుప్రజ శ్రీను, మాజీ సర్పంచులు బానోతు వెంకన్న, గాంధీ, భూక్య నాగేశ్వరరావు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## జాతీయ రోడ్డు భద్రతపై అవగాహన

**మోతె, జనవరి 22 ప్రభాతవార్త.**

.జాతీయ రోడ్డు భద్రత వారోత్సవాల సందర్భంగా మోతె మండలంలోని సింగరేణి పల్లి టోల్ ప్లాజా వద్ద ఎన్‌హెచ్ఏఐసిజియం ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్ఏఐ సీజీఎం, హైదరాబాద్ రీజినల్ ఆర్వో మాట్లాడుతూ వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. టోల్ ప్లాజా నుంచి 50 బైకులతో నిర్వహించిన బైక్ ర్యాలీ ని రీజనల్ ఆర్వో జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఏఐ పీడీ రామాంజనేయ రెడ్డి, టెక్ మేనేజర్ నవకాంత్, రీజినల్ ఇంజనీర్ రమణమూర్తి, ప్రాజెక్టు మేనేజర్ బాలసుబ్రమణ్యం, రోడ్డు మేనేజర్ కొండలరావు, ఆదానీ సిబ్బంది, హైవే పెట్రోల్ సిబ్బంది పాల్గొన్నారు.







## చనిపోయిన ఉపాధ్యాయురాలు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**తుంగతుర్తి. జనవరి 21. ప్రభాతవార్త:**

రోడ్డు ప్రమాదంలో మరణించిన కేజీబీవీ ఎస్ ఓ మామిడాల కల్పన కుటుంబాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని 10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని తుంగతుర్తి సర్పంచ్ మల్లెపాక సాయిబాబు అన్నారు . బుధవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రభుత్వ ఉపాధ్యాయులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఉపాధ్యాయులందరికి ఒకే విధమైన సౌకర్యాలు కల్పించాలని అన్నారు.

## నర్సరీ పనులను పరిశీలించిన సర్పంచ్



**.నూతనకల్.. జనవరి 21 ప్రభాతవార్త.**

.మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామపంచాయతీ పరిధిలో నూతన నర్సరీలో జరుగుతున్న పనులను సర్పంచ్ పాండవుల లింగయ్య బుధవారం పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శృతి, ఉపాధి హామీ టి ఏ శ్యామల, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఎట్టకేలకు మండల కేంద్రంలో సిసిరోడ్డు పనులు ప్రారంభం

**తుంగతుర్తి . జనవరి 21. ప్రభాతవార్త.**



కేంద్రంలోని ప్రధాన రహదారి మరమ్మత్తు పనులు ఎట్టా కేలకు బుధవారం మొదలయ్యాయి. గత నాలుగు ,ఐదు నెలలుగా రోడ్డు మరమ్మత్తు పనులు చేపట్టి సన్నకంకర పోసి బిల్లులు రాలేదని వదిలేశారు. ఇటీవల రోడ్డుపై బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేయడంతో అధికారులు కాంట్రాక్టర్ స్పందించి రోడ్డు పనులు మొదలుపెట్టారు.

## ఉమ్మడి జిల్లా క్రికెట్ టోర్నీలో ఆల్‌రౌండ్ ప్రదర్శనతో మెరిసిన పులిచర్ల

**జాజిరెడ్డిగూడెం జనవరి 21 (ప్రభాత వార్త):**



అర్వపల్లిలో నిర్వహించిన ఉమ్మడి నల్గొండ జిల్లా స్థాయి క్రికెట్ టోర్నమెంట్‌లో అర్వపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ యూత్ నాయకుడు పులిచర్ల ప్రభు యాదవ్ అటు బ్యాటింగ్, ఇటు బౌలింగ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి టోర్నీ ఉత్తమ ఆల్‌రౌండర్ అవార్డును దక్కించుకున్నారు. నిప్పులు చెరిగే బంతులతో ప్రత్యర్థి జట్లను కట్టడి చేస్తూ బౌలింగ్‌లో అత్యల్ప పరుగులు మాత్రమే ఇచ్చి మొత్తం 15 వికెట్లు పడగొట్టగా, బ్యాటింగ్‌లో 56 కీలక పరుగులు చేసి జట్టు విజయాల్లో ముఖ్యపాత్ర పోషించారు. ప్రభు యాదవ్ ఆల్‌రౌండ్ ప్రదర్శనతో ప్రేక్షకులను ఆకట్టుకోగా, ఈ విజయానికి నిర్వాహకులు, గ్రామ ప్రజలు, జట్టు సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

## ఏ ఆర్ కంటి హాస్పటల్ ను సద్వినియోగం చేసుకోవాలి

**సూర్యాపేట టౌన్, జనవరి 21, ప్రభాతవార్త:**

ఏ ఆర్ కంటి హాస్పటల్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏపిసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. పట్టణంలోని నిర్మల హాస్పిటల్ రోడ్ లో అలీ సాహెబ్ పాషా ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏఆర్ కంటి హాస్పటల్ ను బుధవారం వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఫసీయుద్దీన్, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, వైద్యురాలు పి, వనజ, తదితరులు పాల్గొన్నారు. ఏ ఆర్ కంటి హాస్పటల్ ను సద్వినియోగం చేసుకోవాలి సూర్యాపేట టౌన్, జనవరి 21, ప్రభాతవార్త:ఏ ఆర్ కంటి హాస్పటల్ ను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఏపిసిసి సభ్యులు రాంరెడ్డి సర్వోత్తం రెడ్డి,



వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. పట్టణంలోని నిర్మల హాస్పిటల్ రోడ్ లో అలీ సాహెబ్ పాషా ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన ఏఆర్ కంటి హాస్పటల్ ను బుధవారం వారు ప్రారంభించి మాట్లాడారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలను అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధరావత్ వీరన్న నాయక్, వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి ఫసీయుద్దీన్, దండు మైసమ్మ దేవస్థానం చైర్మన్ తంగెళ్ల కరుణాకర్ రెడ్డి, వైద్యురాలు పి, వనజ, తదితరులు పాల్గొన్నారు.

# చౌటుప్పల్ వార్త



## బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

**మోతె, జనవరి 22 ప్రభాతవార్త.**



.బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత అని, 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహాలు చేయాలని సర్పంచ్ వాసం శెట్టి అరుణ కిషన్ రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. వయస్సు రాకముందే పెళ్లిళ్లు చేస్తే ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ స్వచ్ఛంద కార్యకర్తలు గుద్దేటి వెంకన్న, పల్లెల లక్ష్మణ్, ఎస్. కృష్ణవేణి, ఉప సర్పంచ్ లింగారెడ్డి, అంగన్వాడీ టీచర్ ఉమ, ఆశ కార్యకర్త సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి

**మద్దిరాల /జనవరి 21: ప్రభాత వార్త :**

గుర్తుతెలియని వాహనం ఢీకొని యువకుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో బుధవారం రాత్రిచోటుచేసుకుందిమండల కేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయంలోరికార్డు అసిస్టెంట్ గా పని చేస్తున్న మచ్చురి రాజేష్ కుంటపల్లి నుండి మద్దిరాల వైపుకు వస్తుండగా గ్రామ శివారులో అతనికి గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో, తలకు బలమైన గాయాలు అయ్యి అక్కడికక్కడే మృతి చెందాడు. తల్లి విజయలక్ష్మి ఫిర్యాదు మేరకు మండల కేంద్రానికి చెందిన అంతటి కుమారస్వామి ట్రాక్టర్ పై అనుమానం రావడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వీరన్న తెలిపారు అనంతరం పోస్టుమార్టం చేసి మృతదేహంనుబంధువులకు అప్పగించారు

## అనుమతులు లేని అక్షర యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

**కోదాడ, జనవరి 21, ప్రభాతవార్త:**



ఏడవ తరగతి వరకు వరకు సూర్యాపేట జిల్లా విద్యాశాఖ నుండి రెన్యువల్ రికగ్నిషన్ తీసుకుని, 8 వ మరియు 9 వ తరగతులు నడుపుతున్న స్థానిక అక్షర విద్యాసంస్థల యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని ఓయూ జేఏసీ నాయకులు డాక్టర్ సోమగాని నరేందర్ గౌడ్, కోదాడ ఎంఈఓ సలీం షరీఫ్ కు బుధవారం వినతి పత్రం అందజేశాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పట్టణంలోని హుజూర్ నగర్ రోడ్డులో గల అక్షర యుపిఎస్ స్కూలుకు, కటకొమ్ము గూడెం రోడ్ లో గల అక్షర కాన్సెప్ట్ యుపిఎస్ స్కూల్కు రెండింటికి కూడా ప్రీ ప్రైమరీ టు సెవెంత్ క్లాస్ వరకు మాత్రమే అనుమతి ఉందని కానీ, కటకొమ్ము గూడెం రోడ్డులో గల అక్షర స్కూల్ లో ఎనిమిదవ, తొమ్మిదవ తరగతులకు విద్యాశాఖ ఆర్జెడి నుండి ఎటువంటి అనుమతి, గుర్తింపు తీసుకోకుండా తరగతులు నిర్వహిస్తున్నారనీ ,అందువల్ల విద్యార్థుల భవిష్యత్తుకు ఇబ్బందులు ఏర్పడతాయని తక్షణమే ఆ స్కూల్ ని తనిఖీ చేసి తగిన చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా ఇట్టి విషయమై సూర్యాపేట జిల్లా డీఈఓ , విద్యాశాఖ ఆర్జెడి హైదరాబాద్ , తెలంగాణ రాష్ట్ర పాఠశాల విద్యా సంచాలకులు డ్రీ. ని.నవీన్ నికోలస్ ని, విద్యాశాఖ సెక్రటరీ యోగితారాన త్వరలో కలిసి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు.

## అక్రమ మద్యం పట్టివేత వలిగొండ

**జనవరి 21 ప్రభాతవార్త :**

మండలంలోని రెడ్లరేపాక గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచి విక్రయిస్తున్న మద్యాన్ని విశ్వాసనీయ సమాచార మేరకు స్థానిక ఎస్సై యుగంధర్ గౌడ్ తన సిబ్బందితో కలిసి దాడులు నిర్వహించి వంతంగి వెంకటేశం కిరాణా షాపులో సుమారు62,473 రూపాయల విలువ గల మద్యన్ని పట్టుకొని స్వాధీనం చేసుకొని, యజమానిని అదుపులోకి తీసుకొని క్రైమ్ నెంబర్ 17/2026 క్రింద ఎక్సైజ్ చట్టం లోని సెక్షన్34(4) ప్రకారం సుమోటో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బుధవారం తెలిపారు.

## బోర్ల వివరాలు పంటల సేద్యం సర్వే పేరుతో రైతులకు మోసం.

### .. ఒకే రోజు పదిమందికి పైగా బురిడీ కొట్టించిన మోసగాడు..

**... రాజాపేట జనవరి 21 ప్రభాతవా**

తహసిల్దార్ కార్యాలయం నుండి పంట పొలాల సేద్యం లెక్కలు బోర్ల వివరాలను సర్వే చేసేందుకు వచ్చినామని నమ్మబలికించిన మోసగాడు ఒకే రోజు పదిమందికి పైగా రైతులను బురిడీ కొట్టించిన సంఘటన రాజపేట మండల కేంద్రంలో బుధవారం నెలకొంది. బాధిత రైతు గుంటి రాజయ్య విలేకరులకు తాను మోసపోయిన విషయాన్ని వివరించారు. తన వ్యవసాయ బావి వద్ద పొలం పనులు చూసుకుంటున్న సమయంలో ద్విచక్ర వాహనంపై గతంలో ఎన్నడూ చూడని ఓ వ్యక్తి వచ్చి బోర్లు, భూమి సేద్యం వివరాల గూర్చి అడిగి నమోదు చేసుకున్నాడని చెప్పారు. ఫోన్ నెంబర్ కావాలని ఓటీపీ వస్తుందని తెలిపి గుంటి రాజయ్య ఫోన్ నెంబర్ సేకరించినట్లు చెప్పాడు. ఇదంతా ఎందుకు చేస్తున్నావని సదరు రైతు రాజయ్య అడగగడంతో సేద్యం చేసిన వారికే రైతుబంధు డబ్బులు వస్తాయని అందుకోసమే సర్వే చేస్తున్నట్లు సదరు మోసగాడు తెలిపాడని అన్నాడు. బైక్ పై వచ్చిన వ్యక్తి అక్కడి నుండి వెళ్లిపోయిన వెంటనే రైతు రాజయ్య ఫోన్ బ్లాక్ అయినట్లు చెప్పాడు. రాజయ్య బ్యాంకు ఖాతాలో ఎక్కువడబ్బు లేదని 2000 రూపాయలు మాత్రమే ఉన్నట్లు చెప్పాడు. ఈ విషయం దావనల మండలం మొత్తం వ్యాప్తి చెందడంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. అపరిచిత వ్యక్తులకు ఫోన్ నంబర్లు ఇవ్వకూడదని ఎలాంటి వ్యక్తిగత సమాచారం చెప్పవద్దని పలువురు కోరుతున్నారు.

## పెట్రోల్‌కు బదులు నీళ్లు.

### . ఆలేరు ఇండియన్ పెట్రోల్ బంకుపై ఆరోపణలు

**ఆలేరు, జనవరి 21,ప్రభాతవార్త:**



ఆలేరు పట్టణంలోని ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ పెట్రోల్ బంకులో పెట్రోల్‌లో నీళ్లు కలిసిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఓ గ్రామానికి చెందిన బాలా చారి అనే వ్యక్తి ఈ నెల 14న తన ద్విచక్ర వాహనానికి సదరు పెట్రోల్ బంకులో పెట్రోల్ నింపించుకున్నాడు. ఆ రోజు వాహనాన్ని ఇంటి వద్దే ఉంచిన ఆయన, నిన్న పని నిమిత్తం ఆలేరు పట్టణానికి వెళ్లేందుకు వాహనాన్ని స్టార్ట్ చేయగా వాహనం స్టార్ట్ కాకపోవడంతో అనుమానం వ్యక్తమైంది. వెంటనే ఆలేరు పట్టణంలోని బైక్ మెకానిక్‌ను సంప్రదించగా, వాహనంలోని పెట్రోల్‌లో నీళ్లు కలిసినట్లు నిర్ధారించినట్టు సమాచారం. దీంతో బాలా చారి వాహనంలోని పెట్రోల్‌ను బయటకు తీసి వాటర్ బాటిల్‌లో పెట్టుకొని పెట్రోల్ బంకు వద్దకు వెళ్లి ప్రశ్నించగా, అక్కడి సిబ్బంది నిర్లక్ష్యంగా స్పందించారని ఆయన ఆరోపించారు. ఈ ఘటనపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే సంబంధిత అధికారులు స్పందించి సదరు పెట్రోల్ బంకు యాజమాన్యంపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. అలాగే భవిష్యత్తులో ఇలాంటి కల్తీ ఘటనలు జరగకుండా తరచూ తనిఖీలు చేపట్టి వినియోగదారుల హక్కులను కాపాడాలని కోరుతున్నారు

## రథసప్తమి వేడుకలకు జిల్లా ఎస్పీకి ఆహ్వానం

**జాజిరెడ్డిగూడెం, జనవరి 21 (ప్రభాత వార్త):**



తిమ్మాపురం గ్రామంలో ఉన్న ప్రసిద్ధ శ్రీ సూర్యనారాయణ స్వామి క్షేత్రంలో ఈ నెల 25న నిర్వహించనున్న రథసప్తమి వేడుకలకు నిర్వాహకులు జిల్లా ఎస్పీ నరసింహాన్ని బుధవారం మర్యాదపూర్వకంగా ఆహ్వానించారు. రథసప్తమి సందర్భంగా జరగనున్న ప్రత్యేక పూజలు, ఉత్సవ కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరుతూ ఆలయ కమిటీ సభ్యులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ సందర్భంగా రథసప్తమి వేడుకలను భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గణపురం నరేష్, బాలమురళి కృష్ణ, జైపాల్ రెడ్డి, వినయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాణించిన చిలుకూరు జెడ్పిహెచ్ఎస్ విద్యార్థులు

**చిలుకూరు, జనవరి 21, ,ప్రభాతవార్త :**

మండల కేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ స్కూల్లో మండల వ్యాప్తంగా సాంఘిక శాస్త్ర మండల స్థాయి ప్రతిభ పరీక్షలు బుధవారం నిర్వహించారు. ఈ ప్రతిభ పరీక్షల్లో ఇంగ్లీష్ మీడియం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిలుకూరు చెందిన విద్యార్థులు భానోత్ ఐశ్వర్య ప్రథమ స్థానం. బాల బోయిన శ్రీరామ్ ద్వితీయ స్థానం సాధించారు, అదేవిధంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆచార్యుల గూడెం విద్యార్థి మూసి నవ్యశ్రీ తృతీయ స్థానం సాధించారు. తెలుగు మీడియం నుండి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చిలుకూరు విద్యార్థి ఎం వెంకట గోపి ప్రథమ స్థానం, కె వర్షిత ద్వితీయ స్థానం, ఎం నందిని తృతీయ స్థానం సాధించారు. ఈ కార్యక్రమంలో జెడ్. పి. హెచ్. ఎస్ చిల్కూర్ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు అలుగుబిల్లి కరుణాకర్ రెడ్డి, జెడ్. పి. హెచ్. ఎస్ జెరిపోదులగూడెం గెజిటెడ్ హెడ్మాస్టర్ పోతుల సైదయ్య బహుమతుల ప్రధానం చేశారు. ఉపాధ్యాయులు సత్యం, వీరస్వామి, రవి వెంకటేశ్వర్లు, వెంకన్న, కృష్ణ అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## అయోధ్య బాల రాముని విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవ వేడుకలు

**రాజాపేట, జనవరి 21 ప్రభాతవార్త**

అయోధ్య బాల రాముని విగ్రహ ప్రతిష్ట వార్షికోత్సవ వేడుకలను మంగళవారం ప్రారంభించారు. రాజపేట శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ఆలయ అభివృద్ధి సేవా కమిటీ ట్రస్ట్ సభ్యులు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ పూజా కార్యక్రమాలను జరుపగా ఇమ్మడి శ్రీనివాసులు రమాదేవి పుణ్య దంపతులు పూజల్లో పాల్గొన్నారు. . గురువారం మూలమూర్తులకు అష్టోత్తర శతఘటాభిషేకం, విష్ణు సహస్రనామార్చన, దేవతా హవనములు, తీర్థ ప్రసాద వితరణ కార్యక్రమాలు ఉంటాయని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆలయ అధ్యక్షులకు సన్మానం

**గరిడేపల్లి, జనవరి 21, ప్రభాతవార్త :**



మండల పరిధిలోని కీతవారిగూడెం శ్రీ పార్వతీ రామలింగేశ్వర దేవాలయ అధ్యక్షులుగా ఎన్నికైన ఆలయ ప్రధాన అర్చకులు రాయప్రోలు శ్రీరామయ్య శర్మని బుధవారం ఘనంగా సన్మానించారు. రాయినిగూడెం అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఈ సన్మానాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలయ అర్చకులుగా పనిచేస్తూనే దేవాలయ అభివృద్ధి కోసం శ్రీ రామయ్య శర్మ నిరంతరం కృషి చేస్తున్నట్లు తెలిపారు. అన్ని వర్గాల ప్రజల సహకారాలను తీసుకుంటూ దినదిన అభివృద్ధి చెందేందుకు ఆయన పాటుపడుతున్నట్లు తెలిపారు. దేవాలయ అభివృద్ధి కోసం పాటుపడుతున్న అర్చకుడైన శ్రీ రామయ్య శర్మను ఆలయ కమిటీ అధ్యక్షులుగా ఎన్నుకోవడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఆయన ఆధ్వర్యంలో దేవాలయం మరింత అభివృద్ధి చెంది భక్తులకు మరింత చేరువ అవుతుందని వారు ఆశాభావం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో రాయినిగూడెం గ్రామానికి చెందిన కుక్కడపు వినయ్ గౌడ్, గుండు నరేష్, ఎల్లయ్య, నాగేంద్రబాబు, అరవింద్, నరసింహా రావు, గోపీచంద్, అంజయ్య, సతీష్,సుందరయ్య, నరసింహారావు, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

# టాలెంట్ పరీక్షల్లో విద్యార్థుల ప్రతిభ

**గరిడేపల్లి, జనవరి 21, ప్రభాతవార్త :**

మండల కేంద్రమైన గరిడేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులకు మండల స్థాయి



టాలెంట్ సోషల్ టెస్టును బుధవారం నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్టుల్లో ఇంగ్లీష్ మీడియం విభాగాల్లో పొనుగోడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి సాత్విక సిరి ప్రథమ స్థానంలో, గడ్డిపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి వైష్ణవి ద్వితీయ స్థానంలో నిలిచారని, తెలుగు మీడియం విభాగంలో మండలంలోని వెలిదండ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థి విజయ్ ప్రథమ స్థానంలో, అదే పాఠశాలకు చెందిన మరో విద్యార్థి లావణ్య ద్వితీయ స్థానం సాధించారు. ప్రతిభ చాటిన విజేతలకు ప్రోత్సాహక బహుమతులు నిర్వాహకులు అందించారు. ఫిబ్రవరి మొదటి వారంలో జిల్లా స్థాయిలో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తారని వారు తెలిపారు. కార్యక్రమంలో నిమ్మల శ్రీనివాస్, నాగరాజు, సివి రావు, బచ్చలకూరి నాగయ్య, సునీత, జ్యోతి, రవి, సతీష్, కమల తదితరులు పాల్గొన్నారు.

# డిగ్రీ విద్యలో నాణ్యత పెంపునకు కృషి చేయాలి

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 21** డిగ్రీ విద్యలో నాణ్యత పెంపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. బుధవారం మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయ పరిధిలోని డిగ్రీ కళాశాలల ప్రిన్సిపాల్ ల సమావేశాన్ని ఆడిట్ సెల్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఉప కులపతి ఆచార్య కాజా అల్తాఫ్ హుస్సేన్ మాట్లాడుతూ నాణ్యమైన విద్యను అందించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. విద్యార్థుల 75 హాజరు శాతం విధిగా పాటిస్తూ ప్రతి కళాశాల బయోమెట్రిక్ విధానాన్ని అమలు పరచాలని అన్నారు. ఉన్నత విద్యా మండలి సూచనల మేర నైపుణ్యాభివృద్ధికి ప్రతి విద్యాసంస్థ చర్యలు తీసుకోవాలని అందుకు హాజరు, బోధన పై దృష్టి సారించాలన్నారు. ప్రపంచవ్యాప్తంగా నైపుణ్య-ఫలిత కేంద్రిత విద్యా నమూనా పై సర్వత్ర చర్చ జరుగుతున్న సందర్భంగా ఈ ప్రాంత విద్యార్థులను పోటీ ప్రపంచంలో నిలిపేందుకు బాధ్యతగా సంస్కరణలు అవసరమని అన్నారు. ఈ కార్యక్రమములో రిజిస్ట్రార్ ఆచార్య అలువాల రవి, ఆడిట్ సెల్ డైరెక్టర్ వై ప్రశాంతి, అసిస్టెంట్ డైరెక్టర్ డా ఎం జయంతి, సమీన్ కాజ్మీ , సరిత , వివిధ కళాశాలల ప్రిన్సిపాల్ లు పాల్గొన్నారు.

# అయ్యప్ప స్వామి ఆలయ పునర్నిర్మాణ పనులు ప్రారంభం

**మఠంపల్లి. జనవరి21 ప్రభాతవార్త.**



మఠంపల్లి మండల కేంద్రంలో గత 23 సంవత్సరాలుగా కొన్ని అనివార్య కారణాల తో నిలిచిపోయిన అయ్యప్ప స్వామి దేవాలయం పునర్నిర్మాణ పనులు బుధవారం ప్రారంభమయ్యాయి దేవాలయ స్థలం విషయంలో కొన్ని సమస్యలు ఉండడంతో ఇన్ని రోజులు దేవాలయ నిర్మాణ పనులు నిలిచి పోయాయి గత కొన్ని రోజులుగా గ్రామస్తులు స్థలదాతలతో మాట్లాడి సమస్యను కొలిక్కి తీసుకురావడంతో సమస్య పరిష్కారమైంది స్థలదాతలు ఏడు కుంటలు భూమిని దేవాలయానికి దానంగా ఇచ్చి మరికొంత భూమిని నామమాత్రపు రేటుతో ఇవ్వడంతో గ్రామస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు సమస్య పరిష్కారం కావడంతో బుధవారం ఆలయంలో కంపచెట్ల తొలగింపు భూమి చదును చేయడం పనులు ప్రారంభించారు ఈ సందర్భంగా పలువురు గ్రామస్తులు మాట్లాడుతూ రెండున్నర దశాబ్దాలుగా ఆలయం పనులు నిలిచిపోయి అయ్యప్ప మాల వేసుకున్న భక్తులు ఇతర దేవాలయాల్లో ఇరుముడి కట్టుకోవడం మాల వేసుకున్న భక్తులకు సరైన సౌకర్యాలు లేక అనేక ఇబ్బందులు పడ్డారు ఈ సమయంలో గ్రామస్తులు కొందరు సమస్యను పరిష్కారం చేయాలని స్థలదాత మోదుగు వెంకట్ రెడ్డికి చెప్పడంతో వారు వెంటనే సానుకూలంగా స్పందించడంతో ఆలయ నిర్మాణ పనులు ప్రారంభించడంతో మండల వ్యాప్తంగా అయ్యప్ప భక్తులు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు .

# సాంఘిక శాస్త్రంలో వెలిదండ విద్యార్థుల ప్రతిభ

**గరిడేపల్లి, జనవరి 21, ప్రభాతవార్త :**



సాంఘిక శాస్త్ర పరిజ్ఞానం నేటి తరం విద్యార్థులకు ఎంతో అవసరమని వెలిదండ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాట్రేవుల కనకయ్య, గ్రామ సర్పంచ్ చనగాని సాంబయ్య అన్నారు. గరిడేపల్లి మండల కేంద్రంలో జరిగిన మండల స్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభ పరీక్షల్లో వెలిదండ పాఠశాలకు చెందిన విద్యార్థులు ప్రథమ స్థానం సాధించిన సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే సాంఘిక శాస్త్ర పరిజ్ఞానంపై పట్టు సాధించిన విద్యార్థులు భవిష్యత్తులో మంచి పౌరులుగా తయారవుతారని ఆయన అన్నారు. సామాజిక శాస్త్రాల జ్ఞానం ప్రస్తుత పరిస్థితుల్లో దేశ అభివృద్ధికి అత్యంత అవసరమని ఆయన తెలిపారు. మండల స్థాయిలో జరిగిన ప్రతిభా పరీక్షల్లో వెలిదండ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు వంగాల విజయ్, మిరియాల లావణ్య తమ ప్రతిభను చాటి ప్రథమ స్థానంలో నిలిచారని తెలిపారు. ప్రతి పని చాటిన విద్యార్థులను వారు అభినందించారు. ప్రథమ స్థానం పొందిన విద్యార్థులకు పాఠశాలలోని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు సి వి రావు చక్కని బోధన అందించి కృషి చేశారని తెలిపారు. ఈ సందర్భంగా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ సివి రామన్ వారు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు బుచ్చారావు, ఆంజనేయులు, వెంకట్ రెడ్డి, రెహమాన్, సువర్ణ, రామారావు, కెవి సత్యనారాయణ, పోటు రామారావు, రాజ్యం తదితరులు పాల్గొన్నారు.

# హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్ కే. శ్రీనివాస్ రెడ్డి బదిలీ

## కొత్త మున్సిపల్ కమిషనర్‌గా శ్రీనివాస్

**హుజూర్ నగర్ టౌన్, జనవరి 21, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో మున్సిపల్ ఎన్నికల సందర్భంగా జరిగిన బదిలీల్లో భాగంగా రాష్ట్ర మున్సిపల్ ఉన్నతాధికారులు హుజూర్ నగర్ మున్సిపల్ కమిషనర్ కే శ్రీనివాసరెడ్డి ఆలేరు మున్సిపాలిటీ కి బదిలీ చేసారు ఆయన స్థానంలో ఆలేరు లో పనిచేస్తున్న బి. శ్రీనివాసు ను హుజూర్ నగర్ మున్సిపాలిటీకి బదిలీ చేశారు.

# నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్‌గా సిహెచ్ నాగరాజు

**నేరేడుచర్ల జనవరి 21 ప్రభాతవార్త**



నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ గా సిహెచ్ నాగరాజు నియమితులైనారు మున్సిపల్ ఎన్నికల లో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపల్ కమిషనర్ల బదిలీలలో అమరచింత మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న సిహెచ్ నాగరాజు నేరేడుచర్లకు బదిలీ చేస్తూ సిడిఎంఎ డైరెక్టర్ శ్రీదేవి ఉత్తర్వులు జారీ చేశారు నేరేడుచర్ల మున్సిపల్ కమిషనర్ గా పనిచేస్తున్న యడవల్లి అశోక్ రెడ్డి హుజూర్ నగర్ కు వెళ్లారు

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై పోలీస్ స్టేషన్‌లో బిఆర్ఎస్ ఫిర్యాదు

**నేరేడుచర్ల జనవరి 21 ప్రభాతవార్త**




రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలేరు సభలో విధ్వంసకర ప్రసంగాలు చేసినందున చట్టరీత్యా చర్య తీసుకోవాలని బుధవారం నేరడుచర్ల పోలీస్ స్టేషన్ లో బి ఆర్ఎస్ హుజూర్ నగర్ నియోజకవర్గ సమన్వయకర్త ఒంటెద్దు నరసింహారెడ్డి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు, ఈనెల 18న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలేరు సభలో బి ఆర్ఎస్ పార్టీ జండా దిమ్మలు కూల్చండి అని పిలుపునిచ్చారని పార్టీ దిమ్మలు కూల్చడం అనడం పూర్తిగా చట్ట విరుద్ధమైనదని బిఆర్ఎస్ పార్టీ కేంద్ర ఎన్నికల సంఘం వద్ద చట్టబద్ధంగా రిజిస్ట్రేషన్ అయిన గుర్తింపు గల రాజకీయ పార్టీ అని ముఖ్యమంత్రి మాటలు హింసను ప్రేరేపించే విధంగా శాంతి భద్రతలకు భంగం కలిగించే విధంగా ఉన్నందున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నేరేడుచర్ల ఎస్ఐ రవీందర్ కు ఫిర్యాదు చేశారు ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు అరిబండి సురేష్ బాబు, పట్టణ ప్రధాన కార్యదర్శి చిత్తలూరు పెద్ద సైదులు, డిసిసిబి డైరెక్టర్ దొండపాటి అప్పిరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ చందమల్ల జయబాబు, బి ఆర్ఎస్ పార్టీ నాయకులు పోకబత్తిన రాజేష్, వసుకుల సుదర్శన్, ఇనుపల పిచ్చిరెడ్డి, నందిపాటి గురవయ్య, వింజమూరు శీను, తాళ్లూరి సాయి తదితరులు పాల్గొన్నారు

# గర్భిణీలకు అండగా 102


**నేరేడుచర్ల జనవరి 21 ప్రభాత వార్త**




గర్భిణీలకు బాలింతలకు 102 వాహనం సకాలంలో విశేష సేవలందిస్తూ సిబ్బంది మన్ననలు పొందుతున్నారునేరేడుచర్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో డెలివరీ అయిన బాలెంతను 102 ద్వారా కోమటికుంటకు చెందిన సంధ్య అనే బాలింతను తమ ఇంటికి దగ్గర తీసుకు వెళ్లి తమ సేవలను అందించారు 102 సేవలు చాలా బాగున్నాయని బాలింత కుటుంబ సభ్యులు తెలిపారు, గర్భిణీలు ,బాలింతలు102 సేవలను వినియోగించు కోవాలని ప్రోగ్రామ్ మేనేజర్ సలీం మేనేజర్ ఇమామ్ పాషా పైలెట్ విజయ్ లు కోరారు

# ప్రోత్సాహక పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త : జిల్లాలో దివ్యాంగుల ఆర్థిక భద్రత, సామాజిక స్థిరత్వాన్ని పెంపొందించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం మహిళా శిశు, వికలాంగుల, వయోవృద్ధుల శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగుల వివాహ ప్రోత్సాహక పథకాన్ని అమలు చేస్తోంది. ఈ పథకాన్ని అర్హులైన దివ్యాంగులు తప్పనిసరిగావినియోగించుకోవాలని జిల్లా యంత్రాంగం పిలుపునిచ్చింది. ఈ పథకం ద్వారా దివ్యాంగుల జీవితంలో ఆర్థిక ఒత్తిడి తగ్గించి, వివాహానంతర స్థిర జీవనానికి ప్రభుత్వం బాసటగా నిలుస్తోంది. పథకం నిబంధనల ప్రకారం, దివ్యాంగుడు లేదా దివ్యాంగురాలు సాధారణ వ్యక్తిని వివాహం చేసుకుంటే ప్రభుత్వం రూ.1,00,000/ ప్రోత్సాహకాన్ని అందజేస్తుంది. దివ్యాంగుడు మరో దివ్యాంగుడిని వివాహం చేసుకుంటేప్రభుత్వంరూ.2,00,000/ వరకు ఆర్థిక సహాయాన్ని అందిస్తుంది. ఈ ప్రోత్సాహక మొత్తాన్ని నేరుగా లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలో జమ చేయడం జరుగుతుందని అధికారులు స్పష్టం చేశారు. అర్హత పొందేందుకు దివ్యాంగత శాతం ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలకు అనుగుణంగా ఉండాలి. వివాహం చట్టబద్ధంగా నమోదు అయి ఉండాలి. వివాహం జరిగిన ఒక సంవత్సరం లోపు తప్పనిసరిగా టి .ఎస్ ఈ పాస్ అధికారిక వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అవసరమైన ధ్రువీకరణ పత్రాల పరిశీలన అనంతరం జిల్లా కలెక్టర్ ఆమోదంతో ప్రోత్సాహక మొత్తాన్ని విడుదల చేస్తామని తెలిపారు. గత కొన్నేళ్లలో ఈ పథకం ద్వారా జిల్లాలో పలువురు దివ్యాంగులు లబ్ధి పొందారని, అయితే సరైన సమాచారం లేక కొంతమంది అర్హులు దరఖాస్తు చేసుకోలేకపోతున్నారని అధికారులు గుర్తించారు. అందుకే గ్రామ, మండల స్థాయిలో అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తూ, అర్హులైన ప్రతి దివ్యాంగుడికి ఈ పథకం చేరేలా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ పథకం దివ్యాంగుల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుందని, సామాజికంగా గౌరవప్రదమైన జీవితం అందించడంలో ఇది కీలకంగా నిలుస్తుందని జిల్లా సంక్షేమ శాఖ అధికారి కే .నరసింహారావు తెలిపారు.



# గురువారం గ్రీవెన్స్ , ఉద్యోగవాణి కార్యక్రమం రద్దు




యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :ప్రతి గురువారం జిల్లా కలెక్టరేట్‌లో నిర్వహించే ప్రత్యేక గ్రీవెన్స్, ఉద్యోగవాణి కార్యక్రమం నేడు అనివార్య పరిపాలనా కారణాల దృష్ట్యా రద్దు చేయబడినట్లు జిల్లా కలెక్టర్ ఎం .హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. సాధారణంగా ప్రజలు తమ భూ సమస్యలు, సంక్షేమ పథకాల అర్జీలు, వ్యక్తిగత ఫిర్యాదులు, అలాగే ఉద్యోగులు తమ సేవా సంబంధిత సమస్యలను ఈ కార్యక్రమం ద్వారా జిల్లా అధికారుల దృష్టికి తీసుకువస్తుంటారు. అయితే నేడు ఈ కార్యక్రమం జరగనందున ప్రజలు , ఉద్యోగులు తమ దరఖాస్తులు సమర్పించేందుకు జిల్లా కలెక్టరేట్‌కు రావద్దని కలెక్టర్ స్పష్టంచేశారు. గ్రీవెన్స్ కార్యక్రమం రద్దు అయినప్పటికీ, తదుపరి గురువారం నుంచి యథావిధిగా కార్యక్రమం కొనసాగుతుందని, ప్రజలు తమ సమస్యలను తదుపరి తేదీన అందజేయవచ్చని అధికారులు పేర్కొన్నారు. అవసరమైతే, అత్యవసర సమస్యల కోసం సంబంధిత శాఖాధికారులను కార్యాలయ సమయాల్లో సంప్రదించవచ్చని సూచించారు.

# అన్ని రంగాల్లో జిల్లాను అగ్రగామిగా నిలుపడం అభినందనీయం

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు**




యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త : జిల్లా తెలంగాణ గెజిటెడ్, నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధికారుల నూతన డైరీ2026 , క్యాలెండర్ ను బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) ఏ.భాస్కర్ రావు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ, యాదాద్రి భువనగిరి జిల్లా ఉద్యోగులు క్రమశిక్షణతో, సమన్వయంతో పనిచేస్తూ రాష్ట్రంలో జిల్లాను అన్ని రంగాలలో ప్రథమ స్థానంలో నిలిపినందుకు అభినందనలు తెలిపారు. జిల్లాలోని ఉద్యోగులు జేఏసీ చైర్మన్ మందడి ఉపేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఒకే తాటిపై నిలిచి ముందుకు సాగడం ఎంతో ప్రశంసనీయమని పేర్కొన్నారు. జిల్లాలోని ఉద్యోగులందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఉద్యోగ సంఘ నాయకులు మందడి ఉపేందర్ రెడ్డి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఆర్డీవో శ్రీ కృష్ణా రెడ్డి, చౌటుప్పల్ ఆర్డీవో శ్రీ వి. శేఖర్ రెడ్డి, తెలంగాణ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) చైర్మన్, యాదాద్రి భువనగిరి, తెలంగాణ గెజిటెడ్ అధికారుల సంఘం రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ మందడి ఉపేందర్ రెడ్డి, డీఆర్డీఓ నాగిరెడ్డి, టీజీఓ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు జగన్మోహన్ ప్రసాద్, కార్యదర్శి శ్రీనివాస్, తెలంగాణ నాన్ గెజిటెడ్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ధరణికోట భగత్, కార్యదర్శి మహమ్మద్ కదీర్, కోశాధికారి కె. శ్రీకాంత్, ఉపాధ్యక్షులు పెండెం శ్రీనివాస్, ట్రెసా అధ్యక్షులు యం. కృష్ణ, కార్యదర్శి ఆర్. శ్రీకాంత్, పంచాయతీ కార్యదర్శుల సంఘం అధ్యక్షులు శశికాంత్ గౌడ్, అలాగే రమాదేవి, శైలజ, చైతన్య, శోభ, యశోధా, ఆనంద్, కటకం సిద్దేశ్వర్, ఆసిఫ్, మోహన్ కుమార్, శ్రావణ్ కుమార్, చంద్రారెడ్డి తదితరులు, జిల్లా అధికారులు, టీజీఓ, టీఎన్‌జీఓ సభ్యులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత

**మోతె, జనవరి 22 ప్రభాత వార్త.**



.బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత అని, 18 సంవత్సరాలు నిండిన తర్వాతే వివాహాలు చేయాలని సర్పంచ్ వాసం శెట్టి అరుణ కిషన్ రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని తుమ్మలపల్లి గ్రామంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో వారు పాల్గొని మాట్లాడారు. వయస్సు రాకముందే పెళ్లిళ్లు చేస్తే ఆరోగ్య సమస్యలు ఎదురవుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ స్వచ్ఛంద కార్యకర్తలు గుద్దేటి వెంకన్న, పల్లెల లక్ష్మణ్, ఎస్. కృష్ణవేణి, ఉప సర్పంచ్ లింగారెడ్డి, అంగన్వాడీ టీచర్ ఉమ, ఆశ కార్యకర్త సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# చదువే ప్రతి మనిషికి నిజమైనసంపద

**ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది బొల్లెపల్లి కుమార్**

భువనగిరి రూరల్ జనవరి 21 ప్రభాతవార్త:



చదువే ప్రతి మనిషికి నిజమైన సంపదని, చదువు వల్ల పొందిన జ్ఞానం, వివేకము, వినయము, సంస్కారము సమాజంలో గౌరవంగా జీవించడానికి ఉపయోగపడుతుందని ప్రభుత్వ ప్రత్యేక న్యాయవాది డా" బొల్లెపల్లి కుమార్, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి కొండమడుగు నరసింహ అన్నారు. బుధవారం భువనగిరి మండలం అనాజీపురం గ్రామంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు ఎదులూరి కళ్యాణి వెంకటేష్ ఆధ్వర్యంలో నోటుబుక్కు ను ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చదువును ఇష్టంగా నేర్చుకోవాలని, చదువు అనేది నేడు సమాజంలో పేదలకు అందని సరుకుగా మారుతున్నదని ఇలాంటి పరిస్థితులలో ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యతోపాటు శిక్షణ పొందిన ఉపాధ్యాయులు ఉంటారని, సమాజంలో ఉన్న అనేక సామాజిక విజ్ఞానాన్ని ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయుల ద్వారా సాధ్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాయపురం సురేష్ , ఉప సర్పంచ్ వెలిశాల మురళి, పంచాయతీ కార్యదర్శి బట్టు స్వాతి, వార్డ్ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగవర్ధన్ రెడ్డి, సుధా, సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి అబ్దుల్లాపురం వెంకటేశం, మాజీ పాల సంఘము చైర్మన్ ఎదునూరి మల్లేశం, మాజీ నీటి సంఘము చైర్మన్ గూనుగుంట్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆధునిక సౌకర్యాలతో స్పర్శ పిల్లల హాస్పిటల్ ప్రారంభం



సూర్యాపేట టౌన్, జనవరి 21, ప్రభాతవార్త: జిల్లా కేంద్రంలో నిర్మల హాస్పిటల్ రోడ్ లో ఆధునిక సౌకర్యాలతో ఏర్పాటు చేసిన స్పర్శ పిల్లల హాస్పిటల్ ను బుధవారం ప్రముఖ వైద్యులు డాక్టర్ పూర రామ్మూర్తి యాదవ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సూర్యాపేట మెడికల్ హబ్ గా మారుతుందని అన్నారు. సూర్యాపేట లో గత పది సంవత్సరాల కాలంలో దాదాపుగా 200 ప్రైవేట్ హాస్పటల్ ప్రారంభమయ్యాయని, సూర్యాపేటలో కార్డియాలజీ న్యూరాలజీ, గ్యాస్ట్రో ఎంట్రాలజీ, యూరాలజీ, నెఫ్రాలజీ వంటి వైద్య సేవలు లభిస్తున్నాయని, మోకాళ్ళ చిప్పలు మార్చే వైద్యం సూర్యాపేట వైద్యులు చేస్తున్నారని, రాబోయే రోజుల్లో సూర్యాపేటలో బైపాస్ సర్జరీ కూడా లభిస్తుందని అన్నారు. .సూర్యాపేటలో స్థానికుడైన తిరునగరు భరత్ ఎంబిబిఎస్ ఎండి పూర్తి చేసి స్థానిక ప్రజలకు తక్కువ ధరలో వైద్యం అందించడం కోసం స్పర్శ పిల్లల హాస్పిటల్ ను అన్ని సౌకర్యాలతో ఏర్పాటు చేయడం అభినందనీయమని ఆయన అన్నారు. చిన్న పిల్లల వైద్యం కోసం చాలామంది హైదరాబాదు కు వెళ్లి లక్షల రూపాయలు ఖర్చు చేస్తున్నారని, స్పర్శ హాస్పిటల్ లో తక్కువ ధరలో నాణ్యతగల వైద్యాన్ని పేదలకు అందించి ప్రముఖ హాస్పిటల్ గా పేరు సంపాదించుకోవాలని ఆయన ఆకాంక్షను వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ చైర్మన్ డాక్టర్ ఆనంద్ దాంగ్లె, నిర్వాహకులు డాక్టర్ తిరునగరు భరత్, తిరునగరు శ్రీనివాస్, నాగలక్ష్మి పాల్గొన్నారు

# విద్యార్థి సమస్యలపై హరీష్ రావును కలిసిన భద్రబోయిన సైదులు

**జాజిరెడ్డిగూడెం జనవరి 21 (ప్రభాత వార్త)**



:తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన బీసీ జేఏసీ జిల్లా అధ్యక్షుడు భద్రబోయిన సైదులు మంగళవారం హైదరాబాద్‌లో మాజీ ఆర్థిక మంత్రి శ్రీ టీ. హరీష్ రావును ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి విద్యార్థులు ఎదుర్కొంటున్న పలు కీలక సమస్యలపై చర్చించారు. ఈ సందర్భంగా తుంగతుర్తి నియోజకవర్గానికి చెందిన రాష్ట్ర విద్యార్థి నాయకులతో కలిసి పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్‌ల అంశాన్ని రాబోయే అసెంబ్లీ సమావేశాల్లో ప్రస్తావించి ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చి వెంటనే పరిష్కారం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన సమస్యలను అసెంబ్లీలో గట్టిగా లేవనెత్తుతామని హరీష్ రావు హామీ ఇచ్చినట్లు తెలిపారు.

## రజక సంఘం ఆధ్వర్యంలో బీఆర్ఎస్ జిల్లా నాయకుడు వీరప్రసాద్ యాదవ్ జన్మదిన వేడుకలు

జాజిరెడ్డిగూడెం, జనవరి 21 (ప్రభాత వార్త):



అర్వపల్లి మండల కేంద్రంలో బీఆర్ఎస్ జిల్లా నాయకులు, మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్ జన్మదిన వేడుకలను రజక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. రజక సంఘ నాయకులు తాడూరి యాదగిరి నేతృత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని వీరప్రసాద్ యాదవ్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు కేక్ కట్ చేసి అభినందనలు తెలియజేస్తూ, ప్రజాసేవలో మరింత ముందుకు సాగాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల నాయకులు పులిచర్ల ప్రభు యాదవ్, కడారి నరేష్, ఎల్లంల శ్రీకాంత్, భైరబోయిన సురేష్, గ్రామ శాఖ అధ్యక్షులు కట్టెల మల్లేష్ ముదిరాజ్, అరిగే నాగరాజు, లింగస్వామి, ఆకారపు శ్రీను, ఆడెపు సురేష్ తదితర ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాజీపేట ఆర్ఓబి పనుల పరిశీలించిన ఎమ్మెల్యే,నాయిని



కాజిపేట్ జనవరి 21(ప్రభాతవార్త)

కాజీపేట ఫాతిమా నగర్ నిర్మాణంలో ఉన్న రైల్వే ఓవర్ బ్రిడ్జి (ఆర్ఓబి) పనులను బుధవారం రోజున సంబంధిత రోడ్లు భవనాల (ఆర్ !! బి) శాఖ అధికారులతో కలిసి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు,నాయిని.రాజేందర్ రెడ్డి పరిశీలించారు. బ్రిడ్జి నిర్మాణంలో జరుగుతున్న పనుల పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకుని, పనులను వేగవంతం చేయాలని స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మేడారం సమ్మక్క–సారలమ్మ జాతరను దృష్టిలో పెట్టుకొని ప్రజా రవాణాకు ఈ ఆర్ఓబిను అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో నిధులను సత్వరమే మంజూరు.చేసి పనులు ప్రారంభించామని,తెలిపారు.అయితే అన్ని ప్రయత్నాలు చేసినప్పటికీ కొన్ని అనివార్య కారణాల వల్ల పనుల్లో కొంత జాప్యం చోటు చేసుకున్నట్లు చెప్పారు.ప్రధానంగా ఈ బ్రిడ్జి రైల్వే శాఖ పరిధిలో ఉండటం,నిర్మాణానికి అవసరమైన భారీ పరికరాలు ఇతర రాష్ట్రాల నుంచి తీసుకురావాల్సి రావడం వల్ల ఆలస్యం జరిగిందని వివరించారు. అయినప్పటికీ రైల్వే అధికారులతో నిరంతరం సంప్రదింపులు,కొనసాగిస్తూ,సమస్యలను పరిష్కరిస్తూ పనులను ముందుకు తీసుకెళ్తున్నామని తెలిపారు.రానున్న అతి కొద్ది కాలంలోనే కాజీపేట ఆర్ఓబి నిర్మాణ పనులను పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడమే లక్ష ్యంగా పనిచేస్తున్నామని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. మేడారం జాతరకు ఉమ్మడి వరంగల్ జిల్లాతో పాటు వివిధ జిల్లాల నుంచి భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చే నేపథ్యంలో, వారికి ఎలాంటి ట్రాఫిక్ అంతరాయాలు లేకుండా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.నగర నలువైపులా ఉన్న బ్రిడ్జిల పనులను వేగంగా పూర్తి చేయడానికి ఎమ్మెల్యేలందరం సమిష్టిగా కృషి చేస్తున్నామని, ప్రజల సౌకర్యమే తమ ప్రధాన లక్ష ్యమని పేర్కొన్నారు. ఉమ్మడి వరంగల్ జిల్లాలో ట్రాఫిక్ సమస్యలు లేకుండాసమర్థవంతమైన ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు.ఇప్పటికే రోడ్లు భవనాల శాఖ అధికారులతో కలిసి ఎన్.ఐ.టి నుంచి హంటర్ రోడ్డు వరకు రోడ్డు వెడల్పు ప్రక్రియనుప్రారంభించామని, ఈ పనులు పూర్తైతే నగరంలో రాకపోకలు మరింత సులభతరం అవుతాయని ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు,పార్టీ నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలి.

తుర్కపల్లి, జనవరి 21 ప్రభాతవార్త



రహదారి వినియోగదారులందరూ ట్రాఫిక్ నిబంధనలు కచ్చితంగా పాటించాలని ఎస్సై తక్యుద్దీన్ అన్నారు. బుధవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలో అరైవ్ అలైవ్ కార్యక్రమంలో భాగంగా ఆరవ రోజు పత్రికా మీడియా, సోషల్ మీడియా, ఫ్లాట్ ఫార్ములా ద్వారా ఒక ప్రత్యేక అవగాహన ప్రచారం నిర్వహించారు. రహదారి భద్రత సందేశాలు, ప్రమాద నివారణ చిట్కాలు ,సలహా కాంటెంట్ గరిష్ట సంఖ్యలో పౌరులకు చేరేలా సురక్షితమైన డ్రైవింగ్ పద్ధతుల ప్రాముఖ్యత గురించి ప్రజలకు అవగాహన కల్పించడానికి విస్తృతంగా ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. రహదారి వినియోగదారులందరూ ట్రాఫిక్ నిబంధనలను కచ్చితంగా పాటించాలని, అతివేగాన్ని నివారించాలని, మద్యం తాగి వాహనాన్ని నడపకుండా ఉండాలని, హెల్మెట్ , సీటు బెల్టు ధరించాలని, తమకు ఇతరులకు సురక్షితమైన ప్రయాణాన్ని నిర్ధారించుకోవాలని తెలిపారు .రహదారి భద్రత నియమాలను పాటించి తెలంగాణను ప్రమాద రైతు రాష్ట్రంగా మార్చడానికి ప్రతిజ్ఞ చేద్దామని సూచించారు. అరైవ్ అలైవ్ భద్రతే ప్రధమం, జీవితమే సర్వస్వం అనే నినాదంతో ముందుకెళ్దాం అని అన్నారు

గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ వ్యక్తి మృతి రాజాపేట జనవరి 21 ప్రభాతవార్త రాజాపేట మండలం పుట్టగూడెం గ్రామానికి చెందిన మాలోతు నాను (55) సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం రాత్రి మృతి చెందాడు. మృతుని భార్య కమిలి బుధవారం రాజపేట పోలీస్ స్టేషన్లో చేసిన ఫిర్యాదు ప్రకారం వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఈనెల 15వ తేదీన పుట్టగూడెం గ్రామంలో నాను బాత్రూంలో ప్రమాదవశాత్తు జారిపడి తీవ్ర గాయాలు కాగా గజ్వేల్ ఆసుపత్రిలో చేర్చగా మరింత మెరుగైన వ్పైద్య కోసం సికింద్రాబాద్ గాంధీ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ నాను మంగళవారం రాత్రి మృతి చెందాడు. ఏఎస్ఐ మైసయ్య కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు. పోస్టుమార్టం అనంతరం శవాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించారు.

## ఊనికిచర్ల వద్ద పూర్తి సౌకర్యాలతో యూని సిటీ మాడెల్ లేఔట్ అబివృద్ధి

కాజిపేట్ జనవరి 21(ప్రభాతవార్త)



హనమకొండ జిల్లా పరిధిలో వివిధ మండలాల నుండి భూయజమానులు 130 ఎకరాలలో కాకతీయ పట్టణాభివృద్ధి సంస్థచే లాండ్ పూలింగ్ ద్వారా అభివృద్ధి పరుచుటకు గాను ముందుకు వచ్చారు. అందులో ఆత్మకూరుకు సంబందించిన భూ యజమానులు తమ స్వంత భూములను 21 !! ఎకరాలు అభివృద్ధి కొరకు ఇచ్చి కుడా వారితో డెవలప్మెంట్ అగ్రిమెంట్ రిజిస్ట్రేషన్ చేశారు.ఇట్టి సందర్భముగా కుడా ఛైర్మన్,ఇనుగాల.వెంకట్రామ్ రెడ్డి, వైస్ ఛైర్మన్,చాహత్ బాజపాయి అట్టి భూ యాజమానులను అభినందించి త్వరలోనే వారి,భాగస్వామ్యంతో డెవలప్మెంట్ పనులు పూర్తి చేయగలమని తెలిపినారు.రియల్ ఎస్టేట్ మార్కెట్ పరిస్తితుల దృష్ట్యా, కూడా వారిని ఆసక్తిగల భూ యజమానులు సంప్రదించినచో వరంగల్ హనమకొండ జిల్లాలో ప్రణాళికా బద్ధమైన లేఔట్ భూముల అబివృద్ధిజరుగుతుందని అందులో అన్ని సౌకర్యములతో మాడెల్ లేఔట్ జరపబడుతుందని తెలిపినారు. అదే విదంగా,వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ సమీపంలో ఊనికిచర్ల వద్ద పూర్తి సౌకర్యాలతో రోడ్డు లు వేసి 145 ఏకరములలో కుడా వారిచే లావుని పట్టాదారుల భాగస్వామ్యంతో యూని సిటీ మాడెల్ లేఔట్ ని అబివృద్ధి పరుస్తున్నాము.అన్నారు

## క్రీడలతో మానసిక ఉల్లాసం, శారీరక దృఢత్వం పెంపొందుతాయి



ఆలేరు, జనవరి 21 ప్రభాతవార్త :

క్రీడలతో మానసిక ఉల్లాసం శారీరక దృఢత్వాన్ని పెంపొందిస్తాయని ఆలేరు ఎస్‌హెచ్ఓ యాలాద్రి తెలిపారు. శారజీపేట గ్రామ సర్పంచ్, ఆలేరు మండల పోరం అధ్యక్షులు కంతి మధుతో కలిసి బుధవారం శారజీపేట గ్రామంలో నిర్వహించిన గ్రామస్థాయి క్రికెట్ టోర్నమెంట్‌ను ఆయన ప్రారంభించారు. చిలుకు ఫౌండేషన్ సామాజిక సేవా సమితి, ఆధ్వర్యంలో, చిలుకు యాదగిరి జ్ఞాపకార్థం ఈ టోర్నమెంట్ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడలపై దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. గ్రామీణ స్థాయిలో క్రీడలను ప్రోత్సహిస్తూ యువతను సరైన మార్గంలో నడిపిస్తున్న చిలుకు ఫౌండేషన్ సేవలు, ఆలోచనలు అభినందనీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం లో చిలుకు ఫౌండేషన్ ఛైర్మన్ చిలుకు నిరోషా స్వామి, ఉప సర్పంచ్ శ్రీధర్, ఎస్ ఐ వినయ్, రచ్చ రాంనర్సయ్య, డైరెక్టర్ చిలుకు కిష్టయ్య, కాంతి మహేందర్, నాగరాజు, అడ్వకేట్ ఐల కొమురయ్య,బి ఆర్ ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు బండ మహేందర్,కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నాగరాజు, కేమిడి ఉప్పలయ్య, పాత్రికేయులు ఎండీ కుర్షిద్, మంత్రి సన్నీ, తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు మున్సిపల్ కమిషనర్ బదిలీ

ఆలేరు, జనవరి 21 ప్రభాత వార్త :

ఆలేరు మున్సిపల్ కమిషనర్ గా బి శ్రీనివాస్ సేవలందించి మునిసిపల్ కమిషనర్ల బదిలీలో భాగంగా హుజూర్నగర్ మున్సిపాలిటీకి బదిలీపై వెళ్లారు ఈ సందర్భంగా ఆలేరు మున్సిపాలిటీలో ఆయనకు ఘనంగా వీడ్కోలు సభను నిర్వహించారు ఈ సందర్భంగా కమిషనర్ ను శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపికను అందజేశారు ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ కమిషనర్ ఆలేరు మున్సిపాలితో పనిచేసిన కాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు పాలన క్రమశిక్షణ ప్రజాసేవ పట్ల ఆయన నిబద్ధతను ప్రశంసించారు ఈ కార్యక్రమాన్ని మేనేజర్ జగన్మోహన్ ఆధ్వర్యంలో నిర్వహించారు ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ వార్డు ఆఫీసర్లు జూనియర్ అకౌంటెంట్ మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు

## ఆన్లైన్ బెట్టింగ్ కు మరో యువకుడి బలి

చౌటుప్పల్, జనవరి 21 ప్రభాతవార్త

ఆన్లైన్ బెట్టింగ్లకుమరో యువకుడు బలయ్యాడు. ఆన్లైన్ బెట్టింగ్ మోసాలపై పోలీసులు చైతన్యవంతం చేస్తున్నాకొందరు యువకులు ఆన్లైన్ బెట్టింగ్ల వైపు వెళ్లి డబ్బులు పోగొట్టుకుని ప్రాణాలు తీసుకుంటున్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ తంగడపల్లిలో బాలగోని శ్రీనివాసు పెద్ద కుమారుడు బాలగోని పవన్ కుమార్ (27) ఆన్లైన్ బెట్టింగ్లోడబ్బులు పొగొట్టుకుని మంగళవారం ఆత్మహత్య చేసుకున్నాడు. పశువుల దాణా షాపు నిర్వహిస్తున్న బాలగోని పవన్‌కుమార్ గతంలో ఆన్ లైన్ బెట్టింగ్లో డబ్బులు పెట్టేవాడు. వీటి కోసం అప్పులు చేసేవాడు. అలాగేఅప్పులు కూడా పెరిగిపోయాయి. అయితే అప్పులు చేసినట్లు తెలిస్తే తిడతామని భావించి మానసిక ఆందోళనకు గురై ఇంట్లో ఎవరూలేని సమయంలో దూలానికి బెడ్ షీట్తో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. మృతునితండ్రి శ్రీనివాసు ఫిర్యాదు చౌటుప్పల్ సీఐ జి.మన్మథకుమార్ పర్యవేక్షణలో ఎస్సై కె.యాదగిరి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ధర్మసాగర్‌లో సీఎం కప్ గ్రామస్థాయి క్రీడలు ప్రారంభం

ధర్మసాగర్ జనవరి 21 (ప్రభాతవార్త )

:హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలో సీఎం కప్ రెండవ ఎడిషన్ గ్రామస్థాయి క్రీడలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన ఈ క్రీడా కార్యక్రమానికి ధర్మసాగర్ గ్రామ సర్పంచ్ మాచర్ల జ్యోతి ముఖ్యఅతిథిగా హాజరై క్రీడలను ప్రారంభోత్సవం చేశారు.ఈ సందర్భంగా సర్పంచ్ మాచర్ల జ్యోతి మాట్లాడుతూ గ్రామీణ యువతలో దాగి ఉన్న క్రీడా ప్రతిభను వెలికి తీయడమే సీఎం కప్ లక్ష ్యమని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఐక్యత పెరుగుతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి అఫ్జల్, ధర్మసాగర్ పంచాయితీ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఆసనాల శ్రీనివాస్, జడ్పీహెచ్ఎస్ బాలివిజయవంతం చేశారు.

# నర్సంపేటను అభివృద్ధి చేయడమే లక్ష్యం

**-కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం**

**-ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి**



నర్సంపేట, జనవరి 21, ప్రభాతవార్త

నర్సంపేటను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడమే లక్ష్యమని కేవలం కాంగ్రెస్ పార్టీతోనే నర్సంపేట అభివృద్ధి సాధ్యమని నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి అన్నారు. బుధవారం నర్సంపేట పరిధిలోని పలు వార్డుల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీకి చెందిన 24వ వార్డు మరియు 27వ వార్డులకు సంబంధించిన 74 లక్షల అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం, 24వ వార్డు 48 లక్షలతో అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణం, సైడ్ కాలువల నిర్మాణ పనులు, 23వ వార్డు మరియు 30వ వార్డులో 76 లక్షల అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులు, 28వ వార్డులో 22 లక్షల అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులు, 22వ వార్డు, 28వ వార్డు, 29వ వార్డుల్లో 96 లక్షల అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులు, 28వ వార్డులో 22 లక్షలతో సిసి రోడ్ల నిర్మాణ పనులు, 27వ వార్డు, 28వ 29వ, 30వ వార్డుల్లో 2 కోట్ల 19 లక్షల అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులు, అదే విధంగా 29వ వార్డులో 31 లక్షల అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులు, 22వ వార్డులో 65 లక్షల అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులు, 21వ వార్డు టీఆర్ఎస్ కాలనీలో 30 లక్షల సిసి రోడ్ల నిర్మాణ పనులు, అదే విధంగా 21వ వార్డులో 30 లక్షల సీసీ రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణ పనులు, వడ్డెర కాలనీ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి 30 లక్షల నిర్మాణ పనులు, 27వ వార్డు ఎస్బిఐ బ్యాంకు వద్ద 35 లక్షల అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులు, 17వ వార్డులో 59 లక్షల అంతర్గత సిసి రోడ్ల నిర్మాణ పనులు, 26వ వార్డులో 20 లక్షల సిసి రోడ్ల సైడ్ కాలువల నిర్మాణ పనులు, 10వ వార్డు వరంగల్ రోడ్డు లారీ ఆఫీస్ వద్ద 70 లక్షల అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణంతో పాటు మాదన్నపేట రోడ్డులోని స్మశాన వాటికలో 1కోటి 74 లక్షతో సిసి రోడ్ల నిర్మాణ పనులను, వరంగల్ రోడ్డులోని స్మశాన వాటికలో 2 కోట్ల 50లక్షతో సిసి రోడ్ల నిర్మాణ పనులు, నేడు దాదాపు 14 కోట్ల రూపాయలతో సీసీ రోడ్లు, సైడ్ కాలువల నిర్మాణం పనులకు శంకుస్థాపనలు చేసుకున్నట్లు, అదేవిధంగా శంకుస్థాపనలు చేసుకొని పూర్తయిన రోడ్లను ప్రారంభించడం జరిగిందని అన్నారు, నర్సంపేటను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుపోవడమే తన లక్ష్యమని, నర్సంపేటను అభివృద్ధి చేయాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# హామీలను విస్మరించిన కాంగ్రెస్ ప్రభుత్వం



నర్సంపేట, జనవరి 21, ప్రభాతవార్త

అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ నర్సంపేట మున్సిపాలిటీ బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ సెంటర్ లో ప్రజా నిరసన ర్యాలీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నేత నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ మాయ మాటలు చెప్పి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు అయిందన్నారు. ఆనాడు ఇచ్చినా 6 గ్యారెంటీలని 420 హామీలతో ప్రజలను మోసం చేసి గెలిచిన ఎమ్మెల్యే, ముఖ్యమంత్రి నెరవేర్చకుండా తప్పించుకు తిరుగుతున్నారన్నారు. మున్సిపాలిటీ ఎన్నికలు వస్తున్నా నేపథ్యంలో ప్రజలు నిలదీస్తారనే భయంతో పునాదిరాళ్ల పేరు మీద వందల చోట్ల గుర్తింపు లేనటువంటి పనులు శిలాఫలకాల వేస్తున్నారు. అవన్నీ కూడా నయా మోసం, నయాదగా రెండేళ్ల కిందట కాంగ్రెస్ పార్టీ మార్పు అని చెప్పి నినాదం ఇచ్చి ప్రజలను మోసం చేసిందన్నారు. మున్సిపల్ ఎన్నికల్లో కూడా అదే మోసానికి కాంగ్రెస్ పార్టీ ఒడిగడుతుందన్నారు. ఈ నిధులన్నీ నేను శాసనసభ్యుడిగ కెసిఆర్ నాయకత్వంలో నర్సంపేట అభివృద్ధి కోసం ప్రతి ఇంచు సిసి రోడ్డు గ్యాపు లేకుండా నిధులు తీసుకురావడం జరిగిందన్నారు. ఆనాడు మిషన్ భగీరథ పైప్లైన్ మంచినీటి సరఫరా కోసం పైపులను తవ్వకాలు, ఇంటర్నెట్ కొరకు పైపు, నేచురల్ గ్యాస్ మూడు పైపులైన్లు వేసి పనులు ప్రారంభించలనుకు న్నామన్నారు. ఇంతలో ఎన్నికల కోడ్ అమలులోకి వచ్చిందన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ఓడిపోయిన తర్వాత ఆ పనులను కొనసాగించకుండా ఎమ్మెల్యే దొంతి మాధ రెడ్డి నిధులను ఆపి పక్కకు పెట్టాడన్నారు. నేను తీసుకువచ్చిన నిధులను కొత్త కాగితం పెట్టి ఆయనే తీసుకొచ్చిన అని శంకుస్థాపన చేస్తున్నారన్నారు. రెండేళ్ల నుంచి అభివృద్ధి కుంటుపడిందన్నారు. నేను శాసనసభ్యులుగా ఉన్నప్పుడు మున్సిపల్ శాఖ మంత్రి కేటీఆర్ని ఒప్పించి పాకాల ఆడిటోరియం ఏసీ ఫంక్షన్ హాల్, ఏడు కోట్ల రూపాయలతో తీసుకువచ్చి పని పూర్తి చేసి నర్సంపేట ప్రజలకు పెళ్లిళ్లకు అన్ని రకాల ఫంక్షన్లకు అన్ని రకాలుగా ఉపయోగపడే అవకాశాన్ని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ప్రజలకు రాకుండా అడ్డుకుంటున్నారన్నారు. దాన్ని పూర్తికానివ్వడం లేదన్నారు. ఎన్నిసార్లు నిరసన వ్యక్తం చేసిన నోరు విప్పి మాట్లాడడం లేదు ఇంటిగ్రేటెడ్ వెజ్ నాన్ వెజ్ మార్కెట్ కూడా ఎక్కడికక్కడ ఆగిపోయిందన్నారు. నర్సంపేట లో కొనసాగుతున్న అభివృద్ధి పనులను ఆపింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమే అన్నారు. కుల సంఘాల సంబంధించి ఆనాడు నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ దుష్ప్రచారం చేసి ఆ జీవో చెల్లదన్నారు. ప్రజలు ఆలోచిస్తున్నారు కాంగ్రెస్ పార్టీకి మున్సిపల్ ఎన్నికల్లో చిత్తుచిత్తుగా ఓడించి సరైన బుద్ధి చెబుతారన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, నియోజకవర్గ కోఆర్డినేటర్, పట్టణ పార్టీ అధ్యక్షులు, మండల పార్టీ అధ్యక్షులు, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్, మాజీ ఎంపీపీ, పట్టణ ప్రధాన కార్యదర్శి, బిఆర్టియు జిల్లా అధ్యక్షులు, మాజీ కౌన్సిలర్లు, క్లస్టర్ బాధ్యులు, మహిళా అధ్యక్షురాలు, మహిళా కమిటీ బాధ్యులు, అనుబంధ సంఘాల నాయకులు యూత్ నాయకులు, అన్ని వార్డుల అధ్యక్షులు, వార్డు ఇన్చార్జి లు, పట్టణ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 23న ఇసుక వేలం

తల్లాడ, జనవరి 21, ప్రభాతవార్త

ఇటీవల అక్రమంగా తరలిస్తున్న మూడు టిప్పర్ల ఇసుకను తల్లాడ పోలీసులు స్వాధీనం చేసుకుని డ్రైవర్లపై కేసులు నమోదు చేసి, మధిర జుడిషియల్ మెజిస్ట్రేట్ కోర్టు ముందు హాజరు పరచగా వారి ఆదేశాల మేరకు తహశీల్దార్ 157 టన్నుల ఇసుకను ఈ నెల 23వ తేదీన తహశీల్దార్ కార్యాలయంలో వేలం వేయడం జరుగుతుందని తహశీల్దార్ టి. కరుణాకర్‌రెడ్డి తెలిపారు. వేలంలో పాల్గొనే వారు రూ. 50 వేలు డిపాజిట్ చెల్లించాలని, తుది నిర్ణయం తమదేనని తెలిపారు.

## అయ్యప్ప సన్నిధిలో అన్నదానం



అనంతగిరి జనవరి 21 ప్రభాత వార్త:

మండల కేంద్రంలోని హనుమంతుని కొండపై వెలసిన శ్రీ హరిహర పుత్ర అయ్యప్ప స్వామి సన్నిధిలో అన్నదాన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. సంక్రాంతి పండుగ నుండి ప్రారంభమైన నిత్యన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమం రెండో వారం విజయవంతంగా కొనసాగుతుందని ఆలయ ట్రస్ట్ చైర్మన్ కొండపల్లి వాసు తెలిపారు. బుధవారం అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల అడ్మినిస్ట్రేషన్ ఆఫీసర్ ప్రసాద్ అన్నదాన ధాతగా నిలవడం అభినందనీయమని ఆయన అన్నారు. నిత్యాన్నదానానికి సహకరిస్తున్న దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. అయ్యప్ప స్వామి ఆశీస్సులతో ఆలయ ట్రస్ట ద్వారా సేవా కార్యక్రమాలు చేయడం పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో అ.భా. అ.దీ.ప్ర సమితి జిల్లా అధ్యక్షులు అర్వపల్లి సత్యనారాయణ, జగిని ప్రసాద్, అనురాగ్ ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ కుమార్ భూపతిరావు, ఆలయ ట్రస్ట్ సభ్యులు పందిరి వీరయ్య ముత్తినేని కోటేశ్వరరావు, ఐయితబోయిన వెంకటేశ్వర్లు, కక్కిరేణి రామారావు, రమేష్, అర్వపల్లి నాగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుపతమ్మ తల్లి స్వాములకు అన్నదానం



అనంతగిరి ఫిబ్రవరి 21 ప్రభాత వార్త:

మండల పరిధిలోని వాయిల సింగవరం గ్రామంలో శ్రీ లక్ష్మీ తిరుపతమ్మ తల్లి దీక్ష చేపట్టిన 30 మంది స్వాములకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా శ్రీలక్ష్మి తిరుపతమ్మ తల్లి అన్నదాన కార్యక్రమం కొనసాగుతుంది. ఈ సందర్భంగా గురుస్వామి పులుసు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దీక్ష చేపట్టిన స్వాములు నిత్య అన్నదాన ప్రసాదాన్ని స్వీకరించి అమ్మవారు ఆశీస్సులతో పాత్రులు కావాలని కోరారు. అన్నదానానికి సహకరించే దాతలు ముందుకు రావాలని కోరారు. మాల దారణ స్వాములకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేయడం అదృష్టంగా భావించాలన్నారు. అన్నదాతలుగా వ్యవహరిస్తున్న వారిపై శ్రీలక్ష్మి తిరుపతమ్మ తల్లి వారి ఆశీస్సులు ఎప్పటికి ఉంటాయని తెలిపారు. ఈకార్యక్రమంలో దీక్ష చేపట్టిన స్వాములు పాల్గొన్నారు...

## ఎమ్మెల్యే దొంతి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరిన బీఆర్ఎస్ నేతలు



నర్సంపేట, జనవరి 21, ప్రభాతవార్త

నర్సంపేట సర్వాపురం 6వ వార్డుకు చెందిన బీఆర్ఎస్ పార్టీ నేతలు పోతిరెడ్డి నరసింహారెడ్డి, పాకనాటి బుచ్చిరెడ్డి, దుబ్బాక భాస్కర్ రెడ్డి, పాలకుర్తి జనార్దన్, చంబాల రాజు, పలువురు బీఆర్ఎస్ పార్టీకి చెందిన నేతలు నేడు స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సంపేట నియోజకవర్గ శాసనసభ్యులు పెద్దలు దొంతి మాధవరెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్, ఓబీసీ జిల్లా అధ్యక్షులు ఒర్సు తిరుపతి, వార్డు అధ్యక్షులు పున్నం నరసింహారెడ్డి, వార్డు వర్కింగ్ ప్రెసిడెంట్ కొప్పు అశోక్, వార్డు ప్రధాన కార్యదర్శి ఈదుల శ్రీను, పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ధోని కీర్తన, వార్డు ప్రచార కార్యదర్శి ధోని చేరాలు, వార్డు యూత్ అధ్యక్షులు ఎల్ల మధు, ఎర్రబెల్లి మల్లయ్య, కూచన రాజు, బుద్దే లక్ష్మీనారాయణ, పాల్గొన్నారు.